






19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

బుధవారం 31-12-2025 పేజీలు : 23





# పోలీస్ క్రైం స్టోరీ 2025






- ఈ ఏడాది 12 శాతం తగ్గిన క్రైమ్ రేటు
- నేరాలు నియంత్రణకు కఠిన చర్యలు
- వ్యూహాత్మక నిర్ణయాలతో నేరస్తులకు చెక్
- పెండింగ్ కేసుల పరిష్కారంలో పురోగతి
- అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం
- మహిళల భద్రతకు ప్రాధాన్యత
- నేరస్తులు, రౌడీ షీటర్ల పై నిఘా






2వ పేజీలో

## వైకుంఠ ఏకాదశి దర్శనం

### విశాఖలో ఆధ్యాత్మిక శోభ

6 లో



## పోక్సో కేసులో

### కోర్టు సంచలన తీర్పు..!

- నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష
- 20,000 వేలు జరిమానా (వార్త 2వ పేజీలో)

## అప్పన్న ప్రసాదంపై కొనసాగుతున్న రగడ

సూర్య ఎఫెక్ట్








- పులిహోరలో నత్త ఉండటం పై భక్తుల ఆగ్రహం
- విచారణకు ఆదేశించామన్న ఎమ్మెల్యే గంటా

3వ పేజీలో

## భీమిలి సంస్కృతి కి తూట్లు






⇨ రిసార్ట్స్ వేదికగా అసాంఘిక కార్యకలాపాలు ⇨ రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైన భీమిలి రిసార్ట్స్ లో వ్యవహారం (వార్త 6వ పేజీలో)

# పోలీసు క్రైం స్టోరీ...2025

- ఫలితాలు ఇస్తున్న నిర్ణయాత్మక చర్యలు
- ఊపిరి పీల్చుకున్న సిబ్బంది సంక్షేమం
- అవినీతి  అధికారుల పై భరతం



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది క్రైమ్ రేట్ 12 శాతం తగ్గిందని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2025లో విశాఖలో జరిగిన క్రైమ్ వివరాలను తెలియజేశారు. ఈ ఏడాది నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం వల్ల సత్ఫలితాలు వచ్చాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్న విశాఖ నగరంలో ప్రశాంత వాతావరణ నెలకొల్పేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తూ అన్ని పోలీస్ స్టేషన్లకు నిర్దేశిత ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. పోలీస్ అధికారులు అందరూ కూడా సమర్థవంతంగా పనిచేసే నేరాల నియంత్రణకు కృషి చేస్తారని కొనియాడారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మాత్రం చాలా తక్కువ క్రైమ్ రేటు వచ్చింది అన్నారు.ఇలా రావడానికి విశాఖ పోలీసు శాఖ చాలా కష్టపడిందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోలీసులు అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. ఎటువంటి కేసైనా త్వరగా చేదించడంలో విశాఖ పోలీసులు మరింత ప్రతిభ చూపారని కొనియాడారు. అటు దోపిడీ కేసులు కానీ దొంగతనం కేసులు కానీ కొట్లాటలు, దౌర్జన్యాలు, హత్య కేసుల విషయాలలో పోలీసులు త్వరగా రెస్పాండ్ అయి అటువంటి కేసులను త్వరగా పరిష్కరించడంలో సక్సెస్ అయ్యారని చెప్పారు. ఇక చాలా వరకు పెండింగ్ కేసులను పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే పలు కేసులలో చాలావరకు పెద్ద మొత్తంలో రికవరీ చేయడం జరిగిందన్నారు.ఇది పోలీసుల ప్రతిభకు నిదర్శనమని చెప్పారు. ఈ ఏడాది విశాఖలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి, ప్రపంచ స్థాయి సదస్సులు, సమావేశాలను పోలీసు శాఖ పరంగా విజయవంతం చేయడంలో చాలా కీలక పాత్ర పోషించడం జరిగిందని తెలిపారు. అలాగే మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు, భారీగా నిర్వహించిన మేరీ మాత మాత పండగ, పద్మనాభ స్వామి కోటి దీపోత్సవం పండగలకు భారీ బందు బస్సు ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. ఇక పూర్తిస్థాయిలో డ్రగ్స్ మాఫియాకు చెక్ పెట్టే విధంగా పలు చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. గంజాయి అక్రమ రవాణా దారులను అలాగే గంజాయి విక్రయదారులను, గంజాయి చూపించి వారిపై పూర్తిస్థాయిలో నిఘా పెట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నగర శివారు ప్రాంతాలలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతూ అనుమానితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నించడం జరిగిందన్నారు. నగర పరిధి పెరగడంతో అలాగే ఇక్కడ అభివృద్ధి మరింత పెరుగుతూ ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి చాలామంది ఉపాధి కోసం అలాగే చదువుకోవడం కోసం నగరానికి వలస వస్తున్నారని చెప్పారు. ఈ కారణంగా విశాఖలో జనాభా సంఖ్య పెరుగుతూ వస్తుందన్నారు. అదే క్రమంలో వాహనాల సంఖ్య కూడా అందుకు తగినట్లుగా పెరిగిందన్నారు. ఈ కారణంగా నగరంలో ట్రాఫిక్ రద్దీ మరింత ఎక్కువైందన్నారు. విశాఖలోని ప్రధాన జంక్షన్లలో ఎప్పటికప్పుడు ట్రాఫిక్ రద్దీ నెలకొంటూ ఉంటుందని చెప్పారు.విశాఖ ట్రాఫిక్ పోలీసులు కూడా సత్వరమే స్పందించి ఆ ట్రాఫిక్ ని క్లియర్ చేయడంలో చొరవ చూపించడం జరిగింది అన్నారు. మొత్తంగా చూసుకుంటే 2025లో చాలావరకు నేరాలను నియంత్రించడం జరిగిందన్నారు.ఈ విషయంలో ప్రజలకు కూడా తమకు సహకరించారని చెప్పారు. కొందరికి చాలా విషయాలలో అవగాహన లేకపోవడంతో సైబర్



నేరస్తుల వలలో పడి ఇబ్బందులు పడ్డారని చెప్పారు. చాలావరకు ఈ కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. ఈ కేసులను కూడా ఛేదించి నిందితులను కటకటాల వెనక్కి పంపించడం జరిగిందన్నారు. నగరంలో ఈ నేరం జరిగిన విశాఖ పోలీసులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.ఈ విషయంలో ఎవరిని వదిలేది లేదని స్పష్టం చేశారు. ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా పోలీసులు పని చేశారని తెలియజేశారు. కొన్ని కేసులను రోజులు వ్యవధిలో అలాగే గంటల వ్యవధిలో చేదించిన దాఖలాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది విశాఖ పోలీసులు బాగా పనిచేశారని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కొనసాగిస్తూ ప్రజలకు చేరువ కావడం జరిగిందన్నారు.విశాఖలో ఈ ఏడాది క్రైమ్ 12 శాతం తగ్గిందన్నారు. బి ఎన్ ఎస్ ఎస్ కేసులు మాత్రమే కొద్దిగా నమోదు అవుతున్నాయన్నారు.లా అండ్ ఆర్డర్ కేసులు కూడ బాగా తగ్గాయని చెప్పారు. అన్ని విభాగాల్లో క్రైమ్ కేసులు తగ్గినట్లు వెల్లడించారు.గత మూడేళ్లుగా మహిళలపై  దాడులు, క్రైమ్  22 శాతం తగ్గాయని పేర్కొన్నారు.చిన్నారుల పై కేసులు కూడా తగ్గాయని అన్నారు. 2023లో రూ. 9కోట్ల  రికవరీ జరిగిందన్నారు.2024 లో రూ .7కోట్ల రికవరీ అయిందన్నారు. సెల్ ఫోన్ రికవరీ 1728 ఉందన్నారు.2024 లో సెల్ ఫోన్ లు రికవరీ 3777 ఉందన్నారు. 2024లో రోడ్డు ప్రమాధాలు 1182 జరిగాయని చెప్పారు.ఈ ఏడాది రూ.5కోట్ల 21 లక్షల రూపాయలు విలువైన గంజాయి పట్టుకున్నామని అన్నారు. ఆరు మందిని హత్య చేసిన కేసులో ఈ ఏడాది ఒక ఉరిశిక్ష పడిందన్నారు. షీట్ ఓపెన్ చేసి కేసులు నమోదు చేయడం వలన క్రైమ్ తగ్గిందన్నారు.రెండు అవుట్ పోస్ట్ లు నగరం లో ఓపెన్ చేశామని చెప్పారు.ఇందులో ఒకటి సింహాచలం కాగా మరొకటి దువ్వాడలో ఉందన్నారు. గంజాయి ముఠాను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించినట్లు వెల్లడించారు. దేశం లోనే రికార్డ్ స్థాయిలో 13 వేల సిసి టి వి లు ఓపెన్ చేసామన్నారు. 190 మందికి డ్రోన్ ల ఉపయోగం లో శిక్షణ ఇచ్చామన్నారు. బెగ్గింగ్ ఫ్రీ సిటీ లో భాగంగా 200 అదుపులోకి  తీసుకుని రిహాబ్ టేషన్ కి పంపించామని పేర్కొన్నారు. ఇలా సుమారుగా అన్ని కేసులలో చాలా వరకు పురోగతి సాధించడం జరిగింది అన్నారు. చాలామంది అవగాహన లేకపోవడంతో సైబర్ నేరస్థుల వలలో పడటం జరుగుతూ వస్తుంది అన్నారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అపరిచితి వ్యక్తులను చూస్తే ఫోన్ కాల్స్ ను లిఫ్ట్ చేయకుండా ఉండాలన్నారు. అలాగే అనుమానత లింకులను కూడా ఓపెన్ చేయొద్దు అన్నారు.ఎక్కువగా వేరే రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు, వేరే జిల్లాలకు చెందిన వ్యక్తులు ఈ సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. తన వాట్సాప్ నంబర్ కు చాలా మంది ప్రజలు నేరుగా తమ ఫిర్యాదులను తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు 24 గంటలు తాను అందుబాటులో ఉంటున్నట్లు వివరించారు. ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన ఆ సమస్యను పరిష్కరించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారన్నారు.ఎవరికి ఏ విధంగా అన్యాయం జరిగిన వారికి న్యాయం చేసేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని చెప్పారు.

## నూతన సంవత్సర వేడుకల నిర్వహణకు అనుమతులు తీసుకోవాలి...

నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించుకున్న వాళ్లు కచ్చితంగా పోలీసులు నుంచి అనుమతి తీసుకోవాలని సిపిఐ డాక్టర్ శంఖబ్రత తెలిపారు.పోలీసులు అనుమతి లేకుండా భారీగా ఏర్పాట్లు చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే ఆ వేడుకల్లో ఏదైనా సంఘటన జరిగితే ఖచ్చితంగా పోలీసు కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు.నిర్దేశించిన సమయం వరకు మాత్రమే నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించుకోవాలని చెప్పారు. అలాగే సరిపడా పార్కింగ్ స్థలాలను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిబంధనలు మీరి వేడుక సందర్భంగా ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే అతిగా మద్యం సేవించి ఎవరు కూడా ఈ సందర్భంగా వాహనాలు నడపరాదని తెలిపారు. మద్యం సేవించి రోడ్లపై గుంపులు గుంపులుగా వెళ్తూ అతి చేస్తూ ప్రవర్తిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.



# పోక్సో కేసులో కోర్టు సంచలన తీర్పు..!



## • కేసులో పురోగతి సాధించిన అధికారుల పై సీపీ అభినందనలు

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష అలాగే రూ.20,000 జరిమానా విధిస్తూ బాధితురాలికి జరిమానా నష్ట పరిహారంగా ఇవ్వాలని పేర్కొనడం జరిగింది.మంగళవారం ఈ కేసులో విశాఖపట్నం స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి విచారణ ముగిసిన తర్వాత ఈ తీర్పును వెలువరించారు.2025 సంవత్సరంలో ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో చేపల వేటకు వెళ్లే అలవాటున్న నిందితుడుకోల నరసమ్మ అలియాస్ నర్సింగ్ (35 ) సెల్‌ఫోన్‌లో అశ్లీల చిత్రాలు చూసేవాడు. ఈ క్రమంలో తన పిల్లలతో ఆడుకోవడానికి వచ్చిన 8 ఏళ్ల మైనర్ బాలికపై అశ్లీల చిత్రాల ప్రభావంతో తన లైంగిక వాంఛను తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. బాలికను తన ఇంట్లోకి తీసుకెళ్లి, తలుపులు వేసి ఆమెపై తీవ్రస్థాయి లైంగిక దాడికి పాల్పడ్డాడు. నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఉత్తర్వుల మేరకు ప్రయారిటీ ట్రయిల్ గా సదరు కేసును తీసుకొని ఛార్జిషీట్ వేసిన 7 నెలలోనే ముద్దాయికి శిక్ష పడేలా చేయడం జరిగింది.

## భక్తుల సేవలో 'యూనియన్ బ్యాంకు'!

**– వాటర్ బాటిళ్లు, పోకెట్ క్యాలెండర్ పంపిణీ**



**ఆరిలోవ, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని రుషికొండలో వేంచేసిన శ్రీమహాలక్ష్మి, గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో యూనియన్ బ్యాంకు సిబ్బంది సేవలందించారు. మంగళవారం భక్తులకు బిస్లరీ వాటర్ బాటిళ్లతో పాటు పోకెట్ క్యాలెండర్లను బ్యాంకు జీఎం డాక్టర్ హెచ్‌టీ వాసప్ప ఆధ్వర్యంలో పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఇలా సేవ చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. కార్యక్రమాన్ని బ్యాంకు విశాఖ రీజియన్, జోనల్ కార్యాలయాలు సంయుక్తంగా నిర్వహించాయని సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు డీజీఎం ఎ.శారదామూర్తి, అధికారులు టి.శివకుమార్, పి.ఆదిత్య కిరణ్, జి.లోకేష్, విశ్రాంత ఉద్యోగులు ఎస్‌వీఎస్ మూర్తి, టి.కామేశ్వరరావు, ఆర్‌వీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆసుపత్రిలో టోమోథెరపీ ప్రారంభం

**– ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ శ్రీ భరత్**



**ఆరిలోవ, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో మొదట టోమో థెరపి రాడిక్సాక్ట్ ఎక్విప్మెంట్ మహాత్మా గాంధీ క్యాన్సర్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో మంగళవారం విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ భరత్ మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో విపరీతంగా సమాజంలో క్యాన్సర్ వ్యాధి పెరుగుతుందని, దీనికి కారణం జీవనశైలి మార్పులు ముఖ్యంగా మనం బయట తీసుకునే ఆహారం, కాలుష్యం కారణంగా క్యాన్సర్ వ్యాది మరింత వ్యాప్తి చెందుతుందని తెలిపారు. మధ్యతరగతి కుటుంబాలకు క్యాన్సర్ వ్యాధి వచ్చినప్పుడు ఆరోగ్యశ్రీలో చికిత్స పొందిన మరలా క్యాన్సర్ పెరిగినప్పుడు ఆర్థిక ఇబ్బందులకు లోనై ఆ కుటుంబం రోడ్డుపై వచ్చే పరిస్థితి చూస్తున్నామని, ఈ విషయంపై బసవతారక హాస్పిటల్స్ అదేవిధంగా మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్స్ కలిసి పరిష్కారానికై ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ మురళీకృష్ణ వూన్న మాట్లాడుతూ.. టోమోథెరపీ రాడిక్సాక్ట్ ద్వారా అడ్వాన్సుడ్ ప్రికాషన్ అడాప్టివ్ రేడియో థెరపీ అందించవచ్చునని తెలిపారు. దీని ద్వారా క్యాన్సర్ గడ్డను కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని చుట్టూ ఉన్న ఆరోగ్యకర అవయవాలకు తక్కువ నష్టం కలిగే విధంగా రేడియేషన్ చికిత్స అందించవచ్చునని పేర్కొన్నారు. 20 సంవత్సరాలుగా క్యాన్సర్ చికిత్సలో విశిష్ట సేవలు అందిస్తూ ఇప్పటివరకు రెండు లక్షల పైగా రోగులకు మెరుగైన సేవలు మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ సమగ్ర క్యాన్సర్ చికిత్సను అందిస్తుందని తెలిపారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మేయర్



**విశాఖపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాసరావు మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల వెంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా తిరుమల లో దర్శించుకున్నారు.

# అప్పన్న ప్రసాదం పై కొనసాగుతున్న రగడ..

- **భక్తులు తీసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్**
- **ఇది ప్రభుత్వ నిర్లక్ష్యమని ఆరోపిస్తున్న ప్రతిపక్షాలు**
- **బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**
- **బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వైసీపీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ డిమాండ్**

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

సింహాచలంలో స్వామి వారి ప్రసాదం పై రగడ కొనసాగుతుంది.పులిహోరలో నత్త వచ్చిందని భక్తులు వీడియో తీసి సోషల్ మీడియా పెట్టడంతో బాగా వైరల్ అయింది.ఇప్పుడు ఆ వీడియో చూసిన చాలా మంది నెటిజెన్లు ఆలయ అధికారులపై మండిపడుతున్నారు.భక్తుల విశ్వాసాన్ని పరిధిలోకి తీసుకోకుండా వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎటువంటి జాగ్రత్త చర్యలు తీసుకోకుండా ప్రసాదం తయారు చేసిన సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ వస్తుంది. బయట ఇంత జరుగుతున్నా ఆలయ సిబ్బంది ఈ ఘటనపై స్పందించకపోవడం విశేషం. భక్తులైతే ఆలయ అధికారులు తీరుపై మండిపడుతున్నారు.ఆంధ్రప్రదేశ్లో తిరుపతి తర్వాత అంతా పేరు ప్రఖ్యాతలు ఉన్న సింహాచల దేవస్థానంలో ఇటువంటి దారుణం జరగడం ఎప్పుడు జరగలేదని పలువురు అంటున్నారు. కానీ ప్రసాదం తయారు చేసే సిబ్బంది నిర్లక్ష్యం వలన ప్రసాదంలో నత్త రావడం జరిగిందని ఆరోపిస్తున్నారు.ఇది ప్రభుత్వ పాలన విధానాన్ని స్పష్టం చేస్తుందని చెబుతున్నారు.ఇదివరకు కాశిబుగ్గ దేవాలయంలో ప్రమాదం అలాగే సింహాచలంలో జరిగిన ప్రమాదంలో కొంతమంది భక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా సింహాచలం ప్రసాదంలో నత్త రావడం చర్చనీయాంశంగా మారింది. ఒక యూట్యూబ్ సింహాచలం దర్శనానికి వచ్చి ప్రసాదం తీసుకున్నప్పుడు పులిహోరలో నత్త ఉండటం చూసి ప్రసాదం కౌంటర్ దగ్గరికి వెళ్లి ప్రశ్నించినప్పుడు అక్కడ సిబ్బంది దీనిని సీరియస్గా తీసుకోకుండా, ఆ నత్త ఉన్న ప్రసాదాన్ని తిరిగి తీసుకుని మళ్లీ వేరే ప్రసాదం ఇచ్చినట్లు యూట్యూబర్ తను రికార్డ్ చేసిన వీడియోలో తెలియజేయడం జరిగింది. ఆ తర్వాత ఆలయ సిబ్బంది ఇచ్చిన వివరణతో అప్లోడ్ చేసిన ఆ వీడియోను అతడు డిలీట్ చేయడం జరిగింది.కానీ అప్పటికే చాలామంది ఆ వీడియోను డౌన్లోడ్ చేసుకొని సోషల్ మీడియాలో పెట్టడం జరిగింది. ఇప్పుడు ఈ వీడియో రాష్ట్రవ్యాప్తంగా వైరల్ గా మారింది. దీనిపై ప్రతిపక్ష పార్టీలు కూడా మండి పడుతున్నాయి.ఇది ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని ఆరోపిస్తున్నాయి.మరోపక్క భక్తులు, హిందూ సంఘాల ప్రతినిధులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సింహాచల ఆలయ సిబ్బంది దీనిపై సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**: సమగ్ర విచారణ జరిపి తప్పయితే వీడియో అప్లోడ్ చేసిన వ్యక్తిపై కేసులు నమోదు చేస్తాం..**

**– ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

ఈ విషయంపై భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందిస్తూ ఇప్పటికే ఆలయ ఈవో తో తాను మాట్లాడినట్లు చెప్పారు.ఈ ఘటనపై పై సమగ్ర విచారణ జరపాలని చెప్పినట్లు వెల్లడించారు.అయితే ఒక యూట్యూబర్ తన కుటుంబంతో స్వామివారి దర్శనానికి వచ్చినట్లు తెలిసిందన్నారు.అతడు కావాలని కొద్దిగా అతి చేసినట్లు తెలిసిందన్నారు.విచారణలో అతనిది తప్పని తేలితే అతనిపై పోలీసు కేసులు పెడతామని చెప్పారు. ఈ ఘటన పై వైసీపీ నాయకులు పెద్ద రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు.పూర్తి వివరాలు తెలుసుకోకుండా మాట్లాడటం కరెక్ట్ కాదని చెప్పారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ ఇది రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ ఆరోపించారు. భక్తుల మనోభావాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని విమర్శించారు. ఎప్పుడు లేనిది అప్పన్న స్వామి ప్రసాదంలో నత్త రావడం సిబ్బంది నిర్లక్ష్యమే అని చెప్పారు. ఈ ఘటనపై పెద్ద రాద్ధాంతం జరుగుతున్న ఇప్పటివరకు ఆలయ సిబ్బంది గానీ లేదా అధికారులు కానీ లేదా స్పందించకపోవడం దారుణం అన్నారు. ఇదే ఘటన వైసీపీ ప్రభుత్వంలో జరిగితే పెద్ద రాద్ధాంతం చేసే వారని అన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం



**పద్మనాభం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో కొలువై ఉన్నటువంటి శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని వేకువజాము నుండి భారీ ఎత్తున స్థానిక గ్రామస్తుల, మండలంలోని ఇతర గ్రామాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. కొండ దిగుభాగంలో ఉన్న శ్రీ కుంతి మాధవ స్వామి ఆలయంలో మూలవిరాట్ను పూలమాలలతో ఎంతో సుందరంగా ముస్తాబు చేసి,కుంతీ మాధవస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని భక్తులందరూ ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని పూల పల్లకిలో ఊరేగించడం జరిగినది. మండలంలోని ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ కుంతీ మాధవస్వామి ఆలయంలో స్వామివారి అలంకరణకు ఉపయోగించినటువంటి పూల ఖర్చు మొత్తం పద్మనాభం పిఏసిఎస్ చైర్మన్ మొకర అప్పలనాయుడు (అన్నమయ్య) రూ.30,000 రూపాయలను విరాళంగా ఇచ్చారు. కొండపైకు ఘాట్ రోడ్డు నిర్మించడంతో భక్తులకు కొండపైనున్న స్వామి వారిని దర్శించుకోవడం మరింత సులభతరం అవటంవల్ల వందలాదిమంది భక్తులు కొండపైనున్న శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయానికి పోటెత్తారు. ఈ ఏకాదశి పర్వదినాన భక్తులకు సౌకర్యార్థం దేవాదాయ శాఖ వారు, ఆలయ కమిటీ వారు సౌకర్యాలను ఏర్పాటుచేయడం జరిగినది. వేకువజాము నుండి సాయంకాలం వరకు భక్తులు తాకిడి క్రిందిటి ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువైందని దేవాదాయ శాఖ అధికారులు తెలియజేశారు.

# డంపింగ్ యార్డ్ ను సందర్శించిన కమిషనర్



**విశాఖపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్ బృందం సర్వే నిమిత్తం మరికొద్ది రోజుల్లో వస్తున్నందున కాపులప్పాడ డంపింగ్ యార్డ్ను ఆకర్షణయంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ పరిధిలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ ను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్ లతో కలిసి పరిశీలించారు . ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లో పరిసర ప్రాంతాలను ఆకర్షణీయంగా అభివృద్ధి పరచాలని, అలాగే పచ్చదనంతో పాటు ప్లాంట్ ను పరిశుభ్రంగా ఉంచుతూ అవసరమైన చోట్ల సూచిక బోర్డులను స్వచ్ఛ సర్వేక్షన్ కొరకు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా బయో గ్యాస్, జిందాల్, సీ,డి వేస్ట్, లెగసీ వేస్ట్ ప్లాంటు పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.సి వేస్ట్ ప్లాంట్ ఆపరేషన్ చేసేందుకు ఔత్సాహికులను ఆహ్వానించాలన్నారు.. లెగసీ వేస్ట్ కు సంబంధించి ఇప్పటి వరకు ఎంత బయోమైనింగ్ చేశారని ఇంకా ఎంత బ్యాలెన్స్ ఉందని తదుపరి తీసుకోవలసిన చర్యలపై జిందాల్ అధికారులకు సూచనలు చేశారు. మిగిలిన లెగిసి వేస్ట్ ఎప్పటిలోగా పూర్తవుతుందని ఆరా తీస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో భీమిలి జోనల్ కమిషనర్ ఇప్పి నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్ రత్నాకర్ రెడ్డి,యు ఎన్ డి పి ప్రతినిధి శ్రీనివాస్ రాజమణి, మెకానికల్ విభాగం ఉప కార్యనిర్వాహక ఇంజనీరు పి ఎస్ ఆర్ మూర్తి,ప్లాంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నూతన సంవత్సర వేడుకల పేరిట కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు : ఎస్ఐ బి.గణేష్



**నెల్లిమర్ల, డిసెంబరు 30, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకల పేరిట కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని ఎస్ఐ బి గణేష్ వెల్లడించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడితే జైలుశిక్షతో పాటు జరిమానా విధించడం ఖాయమని చెప్పారు. నూతన సంవత్సర వేడుకల పేరిట కొంతమంది ఆకతాయిలు రోడ్డుపై మద్యం తాగి వేగంగా బైకులు నడపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తాయని చెప్పారు. సైలెన్సర్లతో శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.

### సర్ ద్వారా ఓటర్లను సరిపోల్చే ప్రక్రియను

## త్వరితగతిన పూర్తి చేయాలి



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 30: మేజర్ న్యూస్ :** 2002 లో నమోదైన ఓటర్లను 2025 సంవత్సరంతో సరిపోల్చే విధానాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని బూత్ లెవెల్ అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పెషల్ ఇన్సెంటివ్ రీజన్ (సర్) విధానం ద్వారా ఓటర్ల వివరాలు సరిపోల్చే ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఆయా ఓటర్ల వివరాలు సరిపోల్చాలన్నారు. వాస్తవానికి విజయనగరం నియోజకవర్గం ఈ విధానం అమలులో వెనుకబడి ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. స్పెషల్ ఇన్సెంటివ్ రీజన్ ద్వారా ఎటువంటి అవకతవకులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసే అవకాశం ఉందని అన్నారు. అదే విధంగా ఓటరు కార్డులపై అస్పష్టంగా ఉన్న ఫోటోలను మార్పు చేసే విధానం పట్ల పరిశీలనను ముమ్మరం చేయాలని ఆదేశించారు.

## జనసంద్రంగా మారిన గోవిందుని ఆలయం



**పూసపాటిరేగ, డిసెంబర్ 30, మేజర్ న్యూస్:** మండలంలోని కుమిలి పురాతన ద్వాదశ దేవాలయం అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధి భక్త జనసంద్రంగా మారింది. ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారి ఉత్తర ద్వారా దర్శనం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి ప్రవేశించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మపల్లి కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో కూడిన అభిషేకాలను నిర్వహించారు. స్వామివారిని తులసి మాలలతో అలంకరించి గోవింద నామాలతో పూజలను నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను కూడా అందజేశారు.

### శ్రీశ్రీశ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని

## ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్న భక్తులు





**బొబ్బిలి, డిసెంబర్ 30: మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీశ్రీశ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, స్వామి వారి వీధి, ఉత్తర ద్వార గుండా భక్తులు చేరుకుని ఉదయం 5:30 గంటలకు దర్శించుకుంటున్నారు. అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు భారీ ఎత్తున సౌకర్యాలు కల్పించారు. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. అక్కడికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### ముక్కోటి ఏకాదశిని పురస్కరించుని

# భక్తజన సందోహంతో కిక్కిరిసిన రామతీర్థం

### – వేడుకగా గోపూజ, మెట్లోత్సవం – శ్రీరామస్మరణతో ఆధ్యంతం కొనసాగిన గిరిప్రదక్షిణ

### – హాజరైన ఎమ్మెల్యేలు లోకం నాగమాధవి, అతిది గజపతి, ఈశ్వరరావు







**నెల్లిమర్ల, డిసెంబరు 30, మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం బుధవారం భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది. స్వామివారి దర్శనం కోసం భక్తులు వేకువ జాము నుంచే పోటెత్తారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా సీతారామ చంద్రస్వామి వారు భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చారు. కార్యక్రమానికి నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి, విజయనగరం ఎమ్మెల్యేల పూసపాటి అతిది గజపతి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుటి ఈశ్వరరావు, టిడిపి నాయకులు సువ్వాడ రవి శేఖర్ హాజరయ్యారు.

అనంతరం స్వామివారిని పల్లికిలో వేంచేపు చేసి తిరువీధి మహెూత్సవం జరిపించి నీలాచలం కొండవద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. తరువాత గోపూజ నిర్వహించారు. ప్రతి మెట్టుకు పసుపురాసి బొట్టు పెట్టి మెట్లోత్సవం జరిపించారు. అనంతరం గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిప్రదక్షిణ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే లోకం నాగమాధవితో పాటు ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు పాటు, సాధుపరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసనంద, పాల్గొన్నారు. నీలాచలం పర్వతం చుట్టూ స్వామివారిని ప్రదక్షిణ గావించారు. రోడ్డు సౌకర్యవంతంగా ఉండడంతో గిరిప్రదక్షిణ కార్యక్రమంలో గత ఏడాది కంటే వేలాది భక్తులు హాజరయ్యారు. భక్తులు విజయనగరంతో జిల్లాతో పాటు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల నుంచి తరలి వచ్చారు. కోలాట బృందాలు, చెక్కభజన బృందాలతో ఆధ్యంతం శ్రీరామ స్మరణతో గిరి ప్రదక్షిణ కార్యక్రమం కొనసాగింది. దారిపొడుగునా దేవాదాయశాఖ భక్తులకు వాటర్ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భోగాపురం రూరల్ సర్కిల్ సిఐ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో నెల్లిమర్ల, డెంకాడ, పూసపాటిరేగ ఎస్ఐలు బి రామకృష్ణ, సన్యాసినాయుడు, దుర్గా ప్రసాద్‌తో పాటు 60 మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ ఈఓ వై శ్రీనివాసరావు పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నప్రసాదాన్ని వేలాది మంది భక్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు లోకం ప్రసాద్, కోట్ల రఘు, చనమల్లు వెంకటరమణ, రవ్వా నాని, అప్పికొండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

### – బాడంగి ఎస్ఐ జె.తారకేశ్వరరావు



**బాడంగి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని బాడంగి ఎస్ఐ జె. తారకేశ్వరరావు కోరారు. వేడుకల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు, డీజేలు, బైక్ రేసులు, అల్లర్లు, ఈవ్ టీజింగ్‌లకు తావు ఇవ్వవద్దన్నారు. ప్రజలు కుటుంబ సభ్యులతో ఇంటివద్దే ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని కోరారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**శృంగవరపుకోట (మేజర్ న్యూస్) :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండల కేంద్రంలో గల పుణ్య తిరుమల గిరి క్షేత్రంలో పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామిని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులందరికీ ఆమె ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు దోకుల అచ్చెం నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ జీ.ఎస్.నాయుడు మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్షేత్రంలో ఘనంగా సప్త ద్వార దర్శనం



**విజయనగరం టౌన్ డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనంకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, అంపోలు లక్ష్మీ నరసింహాచార్యులు, సాగర్‌లు వేదమంత్రాల నడుమ శ్రీనివాసునికి ప్రత్యేక పూజలు చేశారు .దేవాలయంలో స్వామివారికి చేసిన అలంకారం అత్యంత సుందరంగా ఉండటంతో భక్తులు తన్మయం చెందారు.ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజా మన్నే,విజయనగరం చాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వ అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ధర్మాన

**నరసన్నపేట, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** ముక్కోటి ఏకాదశి / వైకుంఠ ఏకాదశి సందర్భంగా నరసన్నపేట శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్, నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పాతపట్నం శ్రేయ మిశ్రాకు గిన్నిస్ బుక్ లో స్థానం

**పాతపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** చరిత్ర కొన్ని వేళ్లలోనే రూపుదిద్దుకుంటుంది. హైదరాబాదులోని గచ్చిబౌలి బాలయోగి క్రీడా మైదానంలో జరిగిన 'కూచిపూడి కళా వైభవం' అటువంటి చారిత్రక ఘట్టంగా నిలిచింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, భరత్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 7,000 మంది కూచిపూడి నర్తకీమణులు ఒకే వేదికపై ఒకే లయలో నాట్యం చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. ఈ ఘనతలో పాతపట్నం జర్నలిస్ట్ కాలనీకి చెందిన యువ నర్తకి శ్రేయ మిశ్రా భాగస్వామ్యం కావడం జిల్లా ప్రజలకు గర్వకారణంగా మారింది. కూచిపూడి నృత్యం కేవలం కళారూపమే కాదు అది తెలుగు వారి సాంస్కృతిక ఆత్మ ఆ ఆత్మ వేలాది అడుగులుగా గచ్చిబౌలి మైదానంలో స్పందించిన క్షణం, క్రీడామైదానం ఒక కళావేదికగా మారిపోయింది. ప్రపంచంలోనే అతిపెద్ద సమూహ కూచిపూడి ప్రదర్శనగా ఈ కార్యక్రమం గిన్నిస్ రికార్డుల్లో నమోదు కావడం, తెలుగు సంస్కృతికి లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నారు. ఈ చారిత్రక ప్రదర్శనలో శ్రేయ మిశ్రా ఆవిష్కరించిన కేదార గౌళ తిల్లానా నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శాస్త్రీయ నియమాలకు కట్టుబడి, భావాభినయంతో కూడిన ఆమె ప్రదర్శనను చూసి దేశ నలుమూలల నుంచి



వచ్చిన నాట్యాచార్యులు ప్రశంసలు కురిపించారు. యువ వయసులోనే అంతర్జాతీయ స్థాయి వేదికపై ప్రతిభను చాటడం శ్రేయకు దక్కిన అరుదైన అవకాశం. ఈ కార్యక్రమానికి అమెరికా, ఆస్ట్రేలియా, యూఏఈ, యూకే వంటి దేశాల నుంచి కళాకారుల హాజరు, కూచిపూడి నృత్యం ప్రాంతీయ పరిమితులను దాటి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందని స్పష్టంగా చూపింది. కూచిపూడి నృత్యం ఇప్పుడు ప్రపంచ వేదికలపై కొనియాడే దశకు చేరుకుందని తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనారెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు కె.వి. రమణ, లలిత తదితరులు పాల్గొని కళాకారులను ప్రోత్సహించారు. ప్రభుత్వ మద్దతు లభిస్తే భారతీయ శాస్త్రీయ కళలు ప్రపంచస్థాయిలో మరింత వెలుగొందుతాయనే విషయాన్ని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది. ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డు కేవలం సంఖ్యల విజయం కాదు. ఇది యువతకు ఇచ్చిన సందేశం కళపై నమ్మకం ఉంటే, ప్రపంచమే వేదిక అవుతుంది. పాతపట్నం శ్రేయ మిశ్రా వంటి యువ ప్రతిభలు ఈ చారిత్రక ఘట్టంలో భాగస్వామ్యమవడం, తెలుగు కళా సంప్రదాయానికి భవిష్యత్తు వెలుగులా మారుతోంది. గచ్చిబౌలిలో ఆ రోజు నాట్యం చేసింది కేవలం శరీరం కాదు – తెలుగు సంస్కృతి.

# న్యూఇయర్ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### : ఎస్పీ మహేశ్వర్ రెడ్డి

**శ్రీకాకుళం, డిసెంబరు 30, మేజర్‌న్యూస్:** జిల్లాలో డిసెంబరు 31 రాత్రి, నూతన సంవత్సరం వేడుకలు శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఉద్దేశంతో జిల్లా ఎస్పీ కే.వి. మహేశ్వర రెడ్డి, కీలక సూచనలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో ఏ విధమైన న్యూ ఇయర్ ఈవెంట్లు, వేడుకలు, పార్టీలు నిర్వహించాలన్నా ముందస్తుగా పోలీస్ శాఖ నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలని స్పష్టం చేశారు. ఈవెంట్ల నిర్వహణలో పాల్గొనే జనసంఖ్య, సాంస్కృతిక కార్యక్రమాల వివరాలు ముందుగానే పోలీస్ శాఖకు తెలియజేయాలన్నారు. ఒక వేళ వేడుకలు,పార్టీలో మద్యం సరఫరాకు సంబంధిత బార్ అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. ఈవెంట్ల నిర్వహణకు సంబంధించి ఎక్సైజ్ శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అనుమతులు పొందిన అనంతరం,వాటి వివరాలను పోలీస్ శాఖకు తెలియజేయాలని సూచించారు. ఇప్పటివరకు ఇద్దరు వ్యక్తులు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎలాంటి ఈవెంట్లు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. న్యూ ఇయర్ సందర్భంగా రాత్రి ఒంటి గంట తర్వాత ప్రజలు రోడ్లపై తిరగరాదని, అలాగే ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించకూడదని సూచించారు. మద్యం సేవించి అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని హెచ్చరిస్తూ, అటువంటి వారు పోలీసులకు పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం అధిక శబ్దం వచ్చే సౌండ్ సిస్టమ్‌లు, డీజేలు తదితర శబ్ద కాలుష్యం కలిగించే పరికరాల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నామని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాల స్వాధీనం, డ్రైవింగ్ లైసెన్సుల రద్దు వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. న్యూ ఇయర్ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా పైడి భీమవరం నుంచి ఇచ్ఛాపురం వరకు ముఖ్యమైన పట్టణాలు, కూడళ్లు, రహదారులపై ప్రత్యేక పోలీస్ బందోబస్తు, గస్తీ, వాహనాల తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా సీసీ కెమెరాల ద్వారా నిఘా కొనసాగిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ న్యూ ఇయర్ వేడుకలను తమ తమ ఇళ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చట్ట నిబంధనలను పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.






# పాలన సౌలభ్యం కోసమే పునర్వ్యవస్థీకరణ

**– రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**– ప్రజల అభిప్రాయాలతో పునర్విభజనపై జీవోలను విడుదల**

**– నందిగాం మండలాన్ని తిరిగి టెక్కలి డివిజన్ లోకి**

**కోటబొమ్మాళి, డిసెంబరు 30, మేజర్‌న్యూస్:** పరిపాలన సౌలభ్యం కోసమే జిల్లాలను పునర్వ్యవస్థీకరణ చేశామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని, నిపుణుల సూచనలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల వివిధ సమస్యలు వచ్చాయని అన్నారు. కేవలం రాజకీయ కారణాలతో విభజన చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్షేత్ర స్థాయిలో ప్రజల, కష్టాలు, అభిప్రాలయు తెలుసుకునేందుకు, క్షేత్రస్థాయిలో సాంకేతికంగా అనేక రకాల పరిశీలన చేపట్టి, బౌగోళిక స్వరూపం , స్థానిక ప్రజల అభిప్రాయం, నిపునుల సూచనలకు ప్రధాన్యతనిస్తూ జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టం జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మార్కాపురం, పోలవరం, కొత్తజిల్లాలతో పాటు కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, 1 మండలాన్ని పునర్వ్యవస్థీకరించడం జరిగిందని చెప్పారు. రెవెన్యూ డివిజన్ రూపకల్పన చేశామని చెప్పారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనకు వీలుగా "కేబినెట్ సబ్‌కమిటీ" సుదీర్ఘంగా అధ్యయనం చేసినట్లు మంత్రి చెప్పారు. శ్రీకాకుళం జిల్లా పలాస రెవెన్యూ డివిజన్ లో గత ప్రభుత్వం నందిగాం మండలాన్ని కలిపిందని గతంలో మాదిరిగానే తిరిగి టెక్కలి డివిజన్‌లో కోనసాగించేందుకు నిర్ణయం తీసుకున్నామని, ఇప్పటికే పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజలకు సేవలు మరింత చేరువగా అందుబాటులోకి వస్తాయని చెప్పారు." పునర్వశీకరణ ప్రజల ఆమోదంతోనే జరిగింది. గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దుకొని, పునర్వ్యవస్థీకరణ చేపట్టామన్నారు.



# తెలుగు యువత అధ్యక్షులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే..

**నరసన్నపేట, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, రావాడ గణపతి రావు పుట్టినరోజు సందర్భంగా మబగాం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, సుగుణమ్మ దంపతుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వచనాలు అందజేశారు. నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన రావాడ గణపతిరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కింజరాపు రామారావు, వార్డు సభ్యులు గొలివి రామారావు, నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# వామ్మో డిసెంబర్ 31 బహుపరాక్

**– సందడి చేయడానికి డీజెలు సిద్ధం – మద్యం మత్తులో యువత బైక్ రైడింగ్ లు – డీజెలు వలన గతంలో గుండెపోట్లు బిల్డింగులు కూలిపోవడాలు – నష్టాలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలి**

రణస్థలం, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ : నూతన సంవత్సరాన్ని ఆహ్వానించడానికి డిసెంబర్ 31 రాత్రి 12 గంటల వరకు పట్టణాలలో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంటుంది. గతంలో పట్టణాలకే పరిమితమైనటువంటి ఈ నూతన సంవత్సరం ఆహ్వాన సంబరాలు ఇప్పుడు గ్రామాలలో ఊ పందుకుంది. పోటా పోటీగా డీజెలు పెట్టి మరీ సందడి చేసి గందరగోళానికి గురి చేసే బ్యాచీలు గ్రామాలలో పుట్టుకొస్తున్నాయి. మద్యం మత్తులో చిందులు వేయటానికి వీలుకైతే బాగుంటుందని కానీ ఆ డిజె సౌండ్ విన్నవారికి దడ పుడుతుంది. అనారోగ్యంతో ఉన్నటువంటి వారు మరింత అనారోగ్యానికి గురవుతారు. కొంతమంది ఆకతాయిలు వీధులలో రోడ్ల పైన బైకులతో అతి స్పీడ్ ప్రదర్శిస్తూ కేకలు వేస్తుంటారు . ఆ సమయంలో వారికి ఏమవుతుందో ఆలోచించరు కదా! అమాయకులు బలైపోయే అవకాశాలు ఉంటాయి. కాబట్టి గత అనుభవాలను గుర్తుపెట్టుకుని ఇటువంటి వాటిపై పోలీసులు దృష్టి సారిస్తే అన్ని విధాలా బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు.



# భీమిలి సంస్కృతి కి తూట్లు

**భీమిలి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** రాష్ట్ర నలుమూలల నుండే దేశవ్యాప్తంగా ఉన్నటువంటి పర్యాటకులు ఇష్టపడే పర్యాటక ప్రాంతాలలో భీమిలి ఒకటి. సముద్ర తీర ప్రాంతానికి ఆనుకొని ఉన్న భీమిలి ప్రాంతానికి దేశవ్యాప్తంగా పర్యాటకులు రావడానికి ఇష్టపడతారు. అటువంటి గొప్ప ప్రతిష్ట ఉన్న భీమిలిలో గత కొద్ది రోజులుగా అసాంఘిక కార్యకలాపాలతో రాష్ట్రవ్యాప్తంగా చర్చినీయాసమైంది. కొద్దిరోజుల క్రితం పిక్నిక్ పేరుతో బహిరంగంగా జూదం ఆడటం, మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలు బహిరంగంగా జరగడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ సంఘటన మరువకముందే సోమవారం భీమిలి నుండి తగరపువలస వెళ్లే మార్గంలో ఉన్నటువంటి కోరల్ బీచ్ రిసార్ట్స్ లో సెక్స్ రాకెట్ గుట్టు బట్టబయలైంది. భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుమల రావు నేతృత్వంలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి ఈ సెక్స్ రాకెట్ గుట్టును బట్ట బయలు చేసే వరకు వచ్చింది అంటే, కోరల్ బీచ్ రిసార్ట్స్ యాజమాన్యం వాళ్లు ఎంతకు బరితెగించారో అనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ సెక్స్ రాకెట్ గుట్టు బట్టబయలు అవడంతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంసమైంది. భీమిలి రిసార్ట్స్ లలో ఇప్పుడే ఇలా ఉందంటే పరిస్థితి, కొత్త సంవత్సరం వేడుకలలో ఇంకెన్ని దారుణాలు జరుగుతాయనే అభిప్రాయాన్ని స్థానిక ప్రజలు వ్యక్తపరుస్తున్నారు. కొత్త సంవత్సర వేడుకలలో భాగంగా దేశం నలుమూలల నుండి భీమిలి ప్రాంతంలో ఉన్నటువంటి చాలా రిసార్ట్స్ లలో ముందస్తుగా రూమ్ లను బుక్ చేసుకున్న వారి పరిస్థితి ఏంటనే దానిపై భిన్నమైన అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఎంతో ఆహ్లాదకరమైన భీమిలి ప్రాంతంలో కొత్త సంవత్సరం వేడుకలను జరుపుకోవాలని ఆశపడుతున్న పర్యాటకులలో, ఈ కోరల్ బీచ్ రిసార్ట్ లో జరిగినటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగటం చూసి పర్యాటకులు తీవ్ర అసంతృప్తికి లోనయ్యే పరిస్థితి నెలకొంది. మరొకవైపు కోరల్ బీచ్ రిసార్ట్ లో అసాంఘిక కార్యకలాపాలు బయటపడడంతో, ఇప్పటికే ఈ రిసార్ట్ లో ముందస్తుగా రూమ్ లను బుక్ చేసుకున్న వారిలో గందరగోళ పరిస్థితి నెలకొంది.



నూతన సంవత్సర వేడుకలలో భాగంగా భీమిలి పోలీసులు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న రిసార్ట్స్ లలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, దేశంలో పలు ప్రాంతాల నుండి భీమిలి ప్రాంతానికి వస్తున్న పర్యాటకులకు ధైర్యాన్ని ఇవ్వవలసిన అవసరం ఉందని స్థానికులు వాపోతున్నారు.

# వైకుంఠ ఏకాదశి దర్శనం

### ➢ విశాఖ లో ఆధ్యాత్మిక శోభ
### ➢ సింహాద్రిపై వైకుంఠ ధామం ➢ కనుల పండువగా ముక్కోటి ఏకాదశి వేడుకలు
### ➢ విశాఖ నగరం లో భక్తిమయం

**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

**విశాఖపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** ముక్కోటి ఏకాదశి ..వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా విశాఖ నగరం మొత్తం భక్తి శ్రద్ధలతో మార్మోగింది.మంగళవారం తెల్లవారుజాము నుంచే ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడగా, హరినామ స్మరణతో నగరమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.నగరంలోని ప్రముఖ ఆలయాలైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం,ఋషికొండ శ్రీ వెంకటేశ్వర ఆలయం, మురళీ నగర్ వైభవ్ వెంకటేశ్వర స్వామి ఆలయం, సంపత్ వినాయక ఆలయం సహా పలు ఆలయాల్లో ఈ పర్వదినాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. సింహాచలం ఆలయంలో భక్తుల కోసం ప్రత్యేకంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయగా, వైకుంఠ ద్వారం గుండా దర్శనం చేసుకునేందుకు భక్తులు అర్ధరాత్రి నుంచే బారులు తీరారు. స్వామివారి విశేష అలంకరణలు, ప్రత్యేక పూజలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం గుండా దర్శనం చేస్తే మోక్షప్రాప్తి కలుగుతుందన్న విశ్వాసంతో అనేక మంది భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి, రోజంతా హరినామ జపం, శ్రీమన్నారాయణ స్మరణలో గడిపారు. భక్తుల నోట 'గోవిందా.. గోవిందా' నామస్మరణ మార్మోగుతూ ఆలయ పరిసరాలు దివ్య లోకాన్ని తలపించాయి.భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక క్యూలైన్లు, తాగునీటి వసతులు, వైద్య సేవలు ఏర్పాటు చేశారు. క్రమబద్ధమైన దర్శనాలతో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు. భక్తుల సహకారంతో దర్శనాలు సజావుగా కొనసాగాయి.ముక్కోటి ఏకాదశి సందర్భంగా విశాఖ నగరం అంతటా భక్తి, శాంతి, ఆధ్యాత్మికత పరవళ్లు తొక్కగా వైకుంఠ ద్వార దర్శనం ప్రతి భక్తుడి హృదయంలో అపూర్వమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపింది.

### సింహాద్రిపై వైకుంఠ ధామం
### – కనుల పండువగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, సింహాచల వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి సన్నిధిలో ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) వేడుకలు అంగరంగ వైభవంగా, ఆధ్యాత్మిక వెల్లువలా జరిగాయి. 'అంబరాన్ని అంటిన సంబరం.. నేల మీద వెలిసిన వైకుంఠం' అన్నట్లుగా సాగిన ఈ వేడుకల్లో వేలాది మంది భక్తులు పాల్గొని తరించారు.మంగళవారం తెల్లవారుజామున 1:00 గంటలకు స్వామివారికి శాస్త్రోక్తంగా సుప్రభాత సేవ నిర్వహించడంతో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముక్కోటి ఏకాదశి పర్వదినాన అత్యంత పవిత్రమైన ఉత్తర ద్వారం గుండా స్వామివారు భక్తులకు దివ్య దర్శనమిచ్చారు.ఉత్తర ద్వార దర్శనం ప్రారంభమైన తదుపరి, తొలుత ఆలయ ధర్మకర్త కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం చేసుకున్నారు. వారితో పాటు ప్రభుత్వ విప్ గణబాబు మరియు ఇతర ప్రముఖులు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సింహాచల దేవస్థానం వారి నూతన సంవత్సర (2026) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో దేవస్థానం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. క్యూలైన్లలో భక్తులు ఇబ్బంది పడకుండా, ప్రతి భక్తుడికి కనీసం 15 నిమిషాల పాటు స్వామి, అమ్మవార్ల దివ్య మంగళ స్వరూపాన్ని కళ్లారా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు.భక్తుల రద్దీ దృష్ట్యా నిత్య కళ్యాణం వంటి ఆర్జిత సేవలను రద్దు చేసి, కేవలం 'లఘు దర్శనం' మాత్రమే అనుమతించారు. మధ్యాహ్నం 12:30 నుండి 3:00 గంటల వరకు నివేదనల నిమిత్తం విరామం మినహా, రోజంతా భక్తుల ప్రవాహం కొనసాగింది.ఆధ్యాత్మిక శోభతో తిరివీధి ఉత్సవంఉదయం 11:30 గంటలకు క్షేత్రస్థాయిలో నిర్వహించిన తిరివీధి ఉత్సవం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. వేదమంత్రాల ఘోష, మంగళ వాయిద్యాల నాదస్వరం, నెమలి పించాలతో కోలాటాల నృత్యాల మధ్య స్వామివారు మాడ వీధుల్లో విహరించారు. ఆలయ స్థానాచార్యులు, ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఊరేగింపులో భరతనాట్య కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఈ క్రింది చర్యలు చేపట్టింది: భక్తులందరికీ ఉచితంగా పొంగలి ప్రసాదాన్ని నిరంతరాయంగా పంపిణీ చేశారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ కి సిద్ధం కావాలి

### -పారిశుధ్య కార్మికుల హాజరు తప్పనిసరిగా పరిశీలించండి
### - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** రానున్న స్వచ్ఛ సర్వేక్షణకు ఇప్పటినుండే అన్ని పారామీటర్లతో సిద్ధం కావాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి ఈ ఎన్ వి నరేష్ కుమార్, అన్ని జోన్ల సహాయ వైద్యాధికారులు, శానిటరీ సూపర్వైజర్లు తో కలిసి పాల్గొనగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జోనల్ కమిషనర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయం శానిటరీ కార్యదర్శుల తో ప్రజా ఆరోగ్య విభాగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రానున్న స్వచ్ఛ సర్వేక్షణకు ఇప్పటినుండే సిద్ధం కావాలని ఆదేశించారు. అధికారులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పారిశుద్ధ్య కార్మికులు, క్లాప్ వాహనాల హాజరను తప్పనిసరిగా పరిశీలించడంతోపాటు వ్యర్థాల సేకరణ, తరలింపు పర్యవేక్షించాలన్నారు. కొన్ని వార్డులలో పారిశుద్ధ్య కార్మికులు, శానిటరీ కార్యదర్శుల హాజరు తక్కువగా ఉండడం పై సహాయ వైద్యాధికారులు, శానిటరీ సూపర్వైజర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ పరిధిలో ఎన్ని సచివాలయాలు ఉన్నాయని ఎంతమంది కార్యదర్శులు ఉన్నారని ఆరా తీయగా సరైన సమాధానం ఇవ్వకపోవడంపై ఇంచార్జ్ శానిటరీ సూపర్వైజర్



వి. సత్యం ను సస్పెండ్ చేయాలని అదనపు కమిషనర్ ను కమిషనర్ ఆదేశించారు. నగరంలో 53 గార్బేజ్ వలనరబుల్ పాయింట్స్ ఉన్నాయని వాటిని తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పబ్లిక్ ప్రాంతాలైన బస్టాపులు, రైతు బజార్లు, రైల్వే స్టేషన్లు, కార్యాలయాలలో జీ.వి.పి లు లేకుండా చూడాలన్నారు. కార్యదర్శులు తమ సచివాలయాల పరిధిలో వ్యర్థాలు పడే ప్రదేశాలను గుర్తించి వాటిని పరిశీలించాలన్నారు. పత్రికలలో, పురమిత్ర, పి జె ఆర్ ఎస్ లలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని , పీజేఆర్ఎస్ లో రెండోసారి అదే సమస్య ఉత్తన్నం అయితే ఆయా సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అందరి మన్ననలు పొందుతున్న బాబురావు

**ఆరిలోవ, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** తన తోటి వ్యక్తులు అందరూ బాగుండాలనే తలంపుతో వారపు సంత యూనియన్ అధ్యక్షులు బాబురావు యూనియన్ లో ఉండే ప్రతి ఒక్కరి కోసం ఏ సమస్య వచ్చిన తనదనుకునే భావనతో సమస్య పరిష్కారానికై కృషి చేస్తున్నారు. సోమవారం, మంగళవారం, బుధవారం, గురువారం, శుక్రవారం, శనివారం ఆదివారం రోజుల్లో ఏదో ఒక ప్రాంతంలో వారాంతపు సంతను ఏర్పాటు చేసి తన తోటి వారికి ఉపాధి కల్పించే వాడిగా అందరి మన్ననలు పొందుతున్నారు. వారాంతపు సంత లో కొన్నిచోట్ల ఏదో కారణంతో సమస్య ఏర్పడితే తోటి అమ్ముకునేవారు ఇబ్బందులు పడకుండా ఆ ప్రాంతం నాయకులతో మాట్లాడి సద్దు మునిగేలా చేస్తూ ఉంటారు. ప్రతి చోట మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి వస్తువు తక్కువ ధరలకు అమ్ముతూ ప్రజల్లో మంచి



పేరు తెచ్చుకున్నారు. యూనియన్ సభ్యుల అందరితో కలిసిమెలిసి ఉంటూ ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుంటూ యూనియన్ ని నడిపిస్తూ అందరి ఆదరాభిమానాలుపొందుతున్నారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ సంతలో అమ్ముకునే వారందరూ పేదవారేనని అకాల వర్షాల




# తగ్గిన నేరాల రేటు, సాంకేతికతతో పెరిగిన నేర పరిశోధన

## హఠాత్తుగా రాత్రికి రాత్రి తాసిల్దార్ మార్పు

**- స్థానిక డిప్యూటీ తాసిల్దారికే ఇన్చార్జ్ బాధ్యతలు**




**పరవాడ, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా పరిష్కార వేదికకు పరవాడ మండలం నుండి ఎక్కువగా పిటిషన్ వస్తున్నాయని అవి రెవిన్యూవి కావడంతో తాసిల్దార్ ను రాత్రికి రాత్రే కలెక్టర్ కార్యాలయానికి డిప్యూటేషన్ పై తీసుకువెళ్లిన సంఘటన అనకాపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. వివరాలకు వెళ్తే కొంతకాలం క్రితమే పరవాడ తాసిల్దార్ గా నాగరాజు విధుల్లో చేరారు. ముక్కుసూటి తనం తో సాధారణ ప్రజలకు రెవెన్యూ సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు, సిబ్బంది క్రమశిక్షణగా మెలిగేందుకు అనేక మార్పులు చేర్పులు మండలంలో చేసి ప్రజల నుండి శభాష్ అనిపించుకున్నారు అయితే ఇది నచ్చని కొందరు రాజకీయ పరపతి ఉపయోగించి తాసిల్దార్ కు కలెక్టర్ కార్యాలయానికి డిప్యూటేషన్ అయ్యే విధంగా చేయించారని ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార వర్గాలు మాత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కీలకంగా ఉద్యోగ బాధ్యతలు నెరవేర్చాల్సిన తాసిల్దారులేరని ఈ కారణంగానే పరవాడ తాసిల్దార్ ను కలెక్టర్ కార్యాలయానికి డిప్యూటేషన్ పై తీసుకువెళ్లారని అంటున్నారు. గతవారం పరవాడ తాసిల్దార్ సొంత పనిపై వారం రోజులు సెలవు పెట్టడంతో ఆ సమయంలో డిప్యూటీ తాసిల్దార్ అరుణ్ కుమార్ తాసిల్దార్ గా వ్యవహరించి అధికార పార్టీ వారికి అనుకూలంగా మారడంతోనే ఆయనే కొనసాగితే బాగుంటుందని అధికార పార్టీ నేతలు అనుకోవడంతో తాసిల్దార్ మార్పు జరిగిందని మారో వర్గం అంటోంది. ఏది ఏమైనప్పటికీ జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తీసుకున్న తాసిల్దార్ డిప్యూటేషన్ నిర్ణయాన్ని పరవాడ మండలంలో ఉన్న కోర్టు కేసులు ,ప్రభుత్వ భూ ఆక్రమణలు, పరిశ్రమలలో ప్రమాదాలు శాంతిభద్రతలకు విగాతం కలగకుండా ఉండేందుకు సక్రమంగా పనిచేసే తాసిల్దార్ ను తిరిగి పరవాడ మండల తాసిల్దారుగా నాగరాజు నే నియమించాలని పలువురు అంటున్నారు. పరవాడ మండల రెవెన్యూ లో ప్రభుత్వ ఆస్తుల రక్షణకు తాసిల్దార్ పోస్ట్ చాలా కీలకంగా కావడంతో జిల్లా కలెక్టర్ వెంటనే తగిన నిర్ణయం తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**- గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో మొత్తం నేరాలు 23% మేర తగ్గాయి - జిల్లా పోలీసు కార్యాలయంలో వార్షిక నేర నివేదిక 2025 సమావేశం : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**




**అనకాపల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వార్షిక పత్రికా సమావేశంలో 2025 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని నేరాల గణాంకాలను, పోలీస్ శాఖ సాధించిన పురోగతిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పత్రికా సమావేశంలో వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో మొత్తం నేరాలు 23% మేర తగ్గాయని ఎస్పీ పేర్కొన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని ప్రధాన నేర గణాంకాలను పరిశీలిస్తే, గత ఏడాదితో పోలిస్తే మొత్తం నేరాల సంఖ్యలో 23% తగ్గుదల నమోదైంది. వివిధ విభాగాల వారీగా వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. మహిళా, చిన్నారులపై నేరాల విషయంలో మహిళలపై నేరాలు ( సీ ఏ డబ్ల్యూ) గత ఏడాది 387 ఉండగా, ఈ ఏడాది 291కి తగ్గి 25% క్షీణతను కనబరిచాయి. చిన్నారులపై జరిగే పోక్సో కేసులు 44 నుండి 43కి స్వల్పంగా తగ్గాయి. తీవ్రమైన నేరాలు ప్రాణహాని కలిగించే నేరాలు 29% తగ్గి, 591 నుండి 417కి పడిపోయాయి. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు గణనీయంగా 54% మేర తగ్గుముఖం పట్టడం విశేషం. హత్య కేసులు 2024సం., లో 17 కేసులు, 2025 సం., లో 11 కేసులు 35% తగ్గుముఖం పట్టిందన్నారు. ఆస్తి, ఆర్థిక నేరాలు ఆస్తి సంబంధిత నేరాలు 406 నుండి 417కి పెరిగి 3% స్వల్ప వృద్ధిని నమోదు చేశాయి. మోసపూరిత కేసుల విషయంలో 131 నుండి 125కి (-5%), నమ్మకద్రోహం (సీబీటీ) కేసులు 18 నుండి 17కి (-6%) స్వల్పంగా తగ్గాయి. సాంకేతిక నేరాలు ఇతర విభాగాల్లో నేరాలు తగ్గుతున్నప్పటికీ, సైబర్ నేరాలు 61 నుండి 76కి పెరిగి 25% పెరుగుదలను సూచించాయి. అలాగే సోషల్ మీడియా వేధింపుల కేసులు కూడా 19 నుండి 21కి (11%) పెరిగాయి. ఈ సంవత్సరంలోనే జరిగిన 3 మేళాల ద్వారా 1,880 మొబైల్ ఫోన్లను (విలువ రూ. 3.70 కోట్లు) రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందన్నారు. ప్రమాదాలు, ఇతర కేసులు రోడ్డు ప్రమాదాల్లో మరణాలు 7% తగ్గగా, ఇతర గాయాలైన ప్రమాదాలు 12% తగ్గాయి. మాదకద్రవ్యాల (ఎన్డీపీఎస్) కేసులు 162 నుండి 128కి (-21%) తగ్గాయి. ఇతర సాధారణ కేసులు కూడా 4,987 నుండి 3,627కి తగ్గి 27% తగ్గుదలను నమోదు చేశాయన్నారు. మొత్తంగా చూస్తే, 2024లో నమోదైన 7,573 కేసులతో పోలిస్తే, 2025లో ఆ సంఖ్య 5,821కి తగ్గిందని, మహిళా భద్రత, అదృశ్యమైన కేసుల వివరాలకు వస్తే మహిళలపై జరుగుతున్న నేరాలు గత ఏడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గాయి. ముఖ్యంగా కిడ్నాప్ కేసులు 85%, వరకట్న వేధింపులు 11% తగ్గుముఖం పట్టాయన్నారు. మహిళా నేరాలు విషయంలో 2025లో 291 కేసులు నమోదయ్యాయని, మిస్సింగ్ కేసులు 2025లో మొత్తం 316 మిస్సింగ్ కేసులు నమోదు కాగా, అందులో 257 మందిని (దాదాపు 81%) సురక్షితంగా గుర్తించడం జరిగింది. ఇందులో 149 మంది మహిళలు, 42 మంది బాలికలు ఉన్నారన్నారు. నేర పరిశోధనలో విశేష ప్రతిభ ఈ ఏడాది రెండు సవాల్‌తో కూడిన హత్య కేసులను పోలీసులు అత్యంత ప్రతిభావంతంగా ఛేదించారు. సబ్బవరం అపరిచిత మహిళ హత్య కేసు అనగా బాటజంగాలపాలెం వద్ద దహనం చేయబడిన మహిళా మృతదేహాన్ని గుర్తించి, 450 సీసీటీవీకెమెరాల విశ్లేషణ ద్వారా నిందితులను (మృతురాలి అల్లుడు తదితరులు) 11 రోజుల్లోనే అరెస్ట్ చేశారు. కశింకోట ట్రాన్స్‌జెండర్ హత్య కేసు అనగా అంగీకారం లేని వివాహ ఒత్తిడి కారణంగా జరిగిన ఈ హత్యలో, నిందితుడిని కాల్ డేటా, టవర్ లోకేషన్ ఆధారంగా కేవలం 24 గంటల్లోనే గుర్తించి అరెస్ట్ చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణ (ఎన్డీపీఎస్) గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణలో జిల్లా పోలీసులు కఠినంగా వ్యవహరించారు. 2025లో 128 కేసులు నమోదు చేసి, 411 మందిని అరెస్ట్ చేశారు. సుమారు రూ.4.41 కోట్ల విలువైన 8790.88 కిలోల గంజాయిని, 7.39 లీటర్ల హషీష్ ఆయిల్, 115 వాహనాలను స్వాధీనం చేసుకున్నారని వివరించారు. 6 గురు గంజాయి నేరస్థుల పై కేసులు పిట్ ఎన్డీపీఎస్) కేసులు నమోదు చేయడమైనదన్నారు. గంజాయి అక్రమ రవాణా ద్వారా సంపాదించిన 6 గురు వ్యక్తుల ఆస్తులు రూ.1,25,22,100/- విలువ గలవి ఫ్రీజింగ్ చేయడమైనది. 312 మంది గంజాయి నేరస్థుల పై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చెయ్యడమైనది. లోక్ అదాలత్ ద్వారా 16,132 కేసులను పరిష్కరించారన్నారు. గంజాయి అక్రమ రవాణా, హత్య, ఫోక్సో కేసుల్లో శిక్షలు అనగా కన్విక్షన్ కేసులు 51% కాగా ఒక కేసులో మరణశిక్ష, 2 కేసుల్లో జీవిత ఖైదు, 2 కేసుల్లో నిందితులకు 20 సం.,లు జైలు శిక్ష, 10 కేసుల్లో నిందితులకు 10 సం.,లు జైలు శిక్ష , 5 కేసుల్లో 5సం.,లు కంటే ఎక్కువగా జైలు శిక్షలు నిందితులకు విధించ బడ్డాయన్నారు. సాంకేతికత వినియోగం, పారిశ్రామిక భద్రతకు స్టే సేఫ్ యాప్ ద్వారా హోటళ్లు లాడ్జీలలో బస చేసే వారి వివరాలను నేరస్తుల డేటాబేస్‌తో సరిపోల్చేందుకు ఈ యాప్‌ను ప్రవేశపెట్టామన్నారు. జిల్లాలో కొత్తగా 3573 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశామని సాంకేతికత సహాయంతో 41 కేసులు, వేలిముద్రల ద్వారా 58 కేసులు ఛేదించామన్నారు. పారిశ్రామిక భద్రతకు అచ్యుతాపురం, పరవాడ వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు, అత్యవసర సహాయం కోసం ప్రత్యేకంగా 'జియో-ట్యాగ్డ్ రిసోర్స్ మ్యాపింగ్', డ్రోన్ల వినియోగాన్ని అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, డీఎస్పీలు జి.ఆర్.ఆర్.మోహన్, ఈ.శ్రీనివాసులు, బి.మోహనరావు, ఎం.శ్రావణి, శ్రీ పి.శ్రీనివాసరావు, ట్రైనీ డీఎస్పీ కృష్ణ చైతన్య, పరిపాలన అధికారి తిలక్ బాబు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, రమేష్, వెంకటనారాయణ, ప్రేమ్ కుమార్, అశోక్ కుమార్, స్వామి నాయుడు, దేముళ్ళు, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, సురేష్ బాబు, శిరీష, అంజిబాబు, విశ్వనాథం, సత్యనారాయణ, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు 18వ అఖిలభారత మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి




**అచ్చుతాపురం, డీసంబర్ 30, మేజర్‌న్యూస్:** కార్మిక సమస్యల పరిష్కారానికై జరిగే అఖిలభారత మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభ కు వేలాదిగా తరలిరావాలని ఈరోజు ఎస్ ఈ జడ్ ముఠా కార్మికులతో సమావేసాలు నిర్వహించడంజరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీ నుండి 4 జనవరి 2026 తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే 18వ సిఐటియు జాతీయ మహాసభలు జరుగుతున్నాయని, కార్మిక, కర్షక, ప్రజలందరూ 4 జనవరి 2026న ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ర్యాలీ, మున్సిపల్ స్టేడియం కొత్త రోడ్డు వద్ద జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎల్ నర్సింగరావు, దిబ్బపాలెం ముఠా కార్మికులు సత్తిబాబు, వెంకన్న ,నానాజీ ,లక్ష్మణ్ ,శ్రీను, వాసు పాల్గొన్నారు.

## కొండుపాలెం గోర్జు ఆక్రమణపై రెవెన్యూ సీరియస్

**- హెచ్చరిక బోర్డులు ఏర్పాటు**




**అనకాపల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలోని కొండుపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 55-31 లో గల రైతుల రహదారి గోర్జు ఆక్రమణపై తహశీల్దార్ ఆనందరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు అక్రమణను గ్రామ వీఆర్వో దుర్గారావు, సచివాలయ సర్వేయర్ శ్రీనివాసరావు పీజీ ఆర్ఎస్ లో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసిన రైతుల సమక్షంలో సర్వే చేయించి నాలుగు రోజులు అయిన పిదప మంగళవారం రెవెన్యూ హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆనందరావు మాట్లాడుతూ ప్రభుత్వ భూమి అక్రమణదారులు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం వీఆర్వోలు గ్రామ స్థాయిలో సంరక్షించాల్సి ఉంటుందని, ఫిర్యాదులు అందగానే యాక్షన్ ప్లాన్ ప్రారంభం అవుతుందని అన్నారు. మండలంలో ప్రభుత్వ భూములు కాపాడేందుకు తన కార్యాలయంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.






## భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన శ్రీ కోదండ రాముడు



**పాలకొండ మేజర్ న్యూస్ :** నగర పంచాయతీ పరిధిలోని ముదునూరి వారి వీధిలో కొలువుదీరిన శ్రీ కోదండ రాముడు, శ్రీ సీతారామ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చారు. శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ ఆలయంలో ముక్కోటి ఏకాదశి నీ పురస్కరించుకొని అర్చకులు భక్తు ల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. ఉత్తర ద్వారంలో దర్శనమిస్తున్న స్వామి వార్లను భక్తిశ్రద్ధలతో పూజించేందుకు భక్తులు తరలివస్తున్నారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజారి కార్యక్రమాలు చేపడుతున్నారు . అర్చకులు భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందించి ఆశీర్వదిస్తున్నారు. అర్చకులు పెదలి రమణాచార్యులు, వెంకట సీతారాంజీ ,లక్షణాచార్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తోటపల్లిలో ఘనంగా ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమం

### – తిరువీధి మహోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు : ఈవో బండ్లమూడి శ్రీనివాస్ తదితరులు





**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పర్వదినము సందర్భముగా తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి మరియు శ్రీ కోదండరామస్వామి ఆలయాలు మంగళవారం భక్తులతో కిట కిట లాడాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీకోదండరామస్వామి ఆలయంలో ఉత్తరద్వార దర్శనం కార్యక్రమమును ఘనంగా నిర్వ హించారు.

ఉదయం శ్రీరామసుప్ర భాతసేవ ,ఆరాధన , మంగళాశాసన ములు, తదితర పూజా కార్యక్రమా లను నిర్వహించారు.అదే విధంగా మేలతాళాలతో శ్రీస్వామివారి తిరు వీధి మహోత్సవము జరిగింది. శ్రీస్వామివారి తిరువీధి మహోత్సవం లో పెద్ద ఎత్తు న భక్తులు పాల్గొన్నా రు.శ్రీస్వామివారి తిరువీధి మహో త్సవం అనంతరం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా భక్తులు వెళ్లి శ్రీకోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు.ఆలయ ప్రధాన అర్చకులు వి.వి.అప్పలాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

భక్తులు ఎటువంటి అసౌకర్యంకు గురికాకుండా ఉండేలా దేవస్థానం కార్యనిర్వాహన అధికారి బండ్లమూడి శ్రీనివాస్ తగు ఏర్పాట్లు చేశారు.ముక్కోటి ఏకాదశి సంద ర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేశారు.భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమమును ఏర్పాటు చేయడం జరిగిందని ఈవో శ్రీనివాస్ వెల్లడించారు. మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫకృద్దీన్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాలకొండ దుర్గ గుడి కార్య నిర్వహణ అధికారి వి.వి.సూర్యనారాయణ, తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారి నాయుడు, తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు కోదండరామ స్వామి ఆలయాల ట్రస్ట్ బోర్డు చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, మార్కొండ వాసుదేవరావు,టి పకీరు నాయుడు, ఎం గౌరునాయుడు, దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, మార్కొండ మురళీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యమే ధ్యేయంగా వైద్య సేవలు అందించాలి

### – ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్



**బలిజిపేట, డిసెంబర్ 30 మేజర్ న్యూస్ :** ప్రజారోగ్యమే ధ్యేయంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. అరసాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని మంగళవారం సందర్శించి వైద్య సేవలు అందుతున్న తీరుపై పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.ఆసుపత్రికి ఏ సమస్యలతో వస్తున్నారు, వైద్య పరీక్షల వివరాలు పరిశీలించారు. ల్యాబ్ పరికరాల పనితీరు తీసుకున్నారు. సకాలంలో రోగ నిర్ధారణ జరపాలన్నారు. కుక్కకాటు చికిత్సకు అవసరమైన ఏ.ఆర్.వి ఇంజక్షన్ల లభ్యతపై తీసుకొని ఈ మధ్య కాలంలో అటువంటి కేసుల ఏవైనా నమోదు జరిగిందా అని రికార్డులో తనిఖీ చేశారు. పిహెచ్సీలో ప్రసవాలు మెరుగు పడేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం వైద్యాధికారి, సిబ్బంది తో సమీక్షించి హెల్త్ సర్వేల నివేదికలు,ఆన్లైన్ నమోదు పరిశీలించారు.బిపి,షుగర్,క్యాన్సర్ లక్షణాలు గుర్తించే లక్ష్యంగా ఎన్.సి.డి సర్వే, 4డిలు గుర్తించే లక్ష్యంగా ఆర్.బి ఎస్.కె అంగన్వాడీ,స్కూల్ పిల్లల స్క్రీనింగ్ జరపాలని,జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశించారు.సర్వైకల్ క్యాన్సర్ లక్షణాలు గుర్తించే లక్ష్యంగా ఇవ్వబడిన కార్డులను సర్వే సమయంలో ముప్పై ఏళ్ళు దాటిన మహిళలకు అందజేసి సకాలంలో ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించాలన్నారు. రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ఆరోగ్య కేంద్రాలను, ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్ర మంలో వైద్యాధికారి డాక్టర్ ఎమ్.శివ గాయిత్రి, సూపర్వైజర్ సత్యవతి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అటల్ బీహార్ వాజ్ పేయి విగ్రహానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మంగళవారం ఉదయం శంకుస్థాపన చేశారు. పార్వతీపురం పట్టణంలోని కొత్తవలస వై జంక్షన్ లో వాజ్ పేయి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఎన్డిఏ కూటమి నాయకులు ఏర్పాట్లు చేయగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో టిడిపిఅరకు పార్లమెంటరీ అధ్యక్షులు మోజోరు తేజోవతి,బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, కొప్పల వెలమ డైరెక్టర్ గొట్టాపు వెంకటనాయుడు, కోలా మధు, కౌన్సిలర్స్ కోరాడనారాయణరావు, పారినాయుడు, టిడిపి నాయకులు మజ్జి వెంకటేష్, సారిక గణేష్, అనంత్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎ.వెంకంపేటలో 16 గడ్డి కుప్పలు దగ్ధం

### – విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమంటున్న బాధితులు





**మక్కువ, డిసెంబర్ 30(మేజర్ న్యూస్) :** మండలం లో ఏ వెంకంపేట గ్రామంలో మంగళవారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో 16 గడ్డి కుప్పలు దగ్ధమైనాయి. విద్యుత్ వైర్లు వేలాడుతుండడంతో గాలికి షార్ట్ సర్క్యూట్ కావడంతో తమ గడ్డి కుప్పలు దగ్ధం అయినాయని బాధితులు బోరును వినిపిస్తున్నారు. వరి నూర్పులు పూర్తి చేసుకోవడంతో భారీ నష్టం తప్పిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి కుప్పల సమయంలో ఇదే ప్రమాదం సంభవిస్తే తీవ్ర నష్టం జరిగేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువుల మేత కోసం కళ్ళములో భద్రపరుచుకున్న వరి గడ్డి కుప్పలు అగ్నికి ఆహుతి కావడంతో తమ పశు వుల మేత కొరత ఏర్పడుతుందని బాధిత రైతులు పెంట మృత్యుం జేయ, పెంట రమేష్, పెంట నరసన్నాయుడు, పెంట ఈశ్వరరావు, పెంట ఈశ్వరమ్మ, పెద్ద ఈశ్వరరావు, అంబటి శివ, పెంట తవిత నాయుడు తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేకమార్లు విద్యుత్ వైర్లు సమస్య పరిష్కరించా లని కోరినప్పటికీ పట్టించుకోవడంతో ఈ ప్రమాదం సంభవించిందని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన విద్యుత్ శాఖ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరుతున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఎ వెంకంపేట ప్రమాద స్థలానికి చేరుకుని నివారణ చర్యలు చేపట్టారు. లేనిపక్షంలో అగ్ని కీలకలు గ్రామానికి వ్యాప్తించే అవకాశం ఉండేదని గ్రామ స్తులు భయందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకొని తమ పశువులకు మేత అందించేందుకు చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## టీచర్ అవతారమెత్తిన ఐటిడిఏ ఏపీవో



**సీతంపేట డిసెంబర్ 30 మేజర్ న్యూస్ :** నిత్యం కార్యాలయంలో బిజీగా ఉండే ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి మంగళవారం టీచర్ అవతారమెత్తారు. సీతంపేట మండలంలోని బుడగరాయి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఐటిడి ఏపీవో జి.చిన్నబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన టీచర్ అవతారమెత్తి పదో తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఎఫ్ ఏ/ఎస్ఏ పరీక్షల మార్కులను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు. డ్రైనేజీని శుభ్రం చేయాలని అన్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలని అన్నారు. స్టాక్ రూమ్ ను పరిశీలించారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు



**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** తోటపల్లి శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం కోలాటం సాంస్కృతిక కార్యక్ర మమును దేవస్థానం అధికారులు ఏర్పాటు చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ కోదండరామస్వామిలను దర్శించుకునేందుకు ఆయా ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

ఈమేరకు తోటపల్లి గ్రామానికి చెందిన శ్రీవెంకటేశ్వర కోలాటం బృందంచే కోలాటం సాంస్కృతిక కార్యక్రమమును నిర్వ హించడం జరిగిందని దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ మార్కొండ పకీరు నాయుడు, దేవస్థానం కార్యనిర్వ హణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ లు తెలిపారు.ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడం జరిగిందని ఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు.

# అలరించిన నృత్యాంజలి



**శృంగవరపుకోట (మేజర్ న్యూస్) :** మండలంలోని భర్తాపురం శ్రీ కళ్యాణ ప్రసన్న వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఫైన్ ఆర్ట్స్ అకాడమీ (ఫా) ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా కూచిపూడి నృత్యాంజలి భక్తిపూర్వకంగా ప్రదర్శించారు. నాట్యాచార్యుడు యమ్.తాతారావు నేతృత్వంలో 24 మంది కళాకారులు చేసిన పన్నెండు ప్రదర్శనలు వీక్షకులను భక్తిపారవశ్యములో మమేకము చేసాయి. ఫా వ్యవస్థాపకులు బి.రామకృష్ణ, విజయలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమానికి రమ్య, శ్రావణి, శాంతి, కాండ్రేగుల జయవిష్ణు, ఈశ్వర్రావు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

## వైభవ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బొబ్బిలి ఆర్డీఓ రామ్మోహనరావు



**బొబ్బిలి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** బొబ్బిలి లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి ని బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త మరియు పూజారులు ఆర్డీవో మెడలో పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గెంబలి శ్రీనివాసరావు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు పేదలకు పంపిణీ చేయాలి



**బాడంగి, డిసెంబర్ 30 (మేజర్ న్యూస్) :** బాడంగి-తెర్లాం మండలాల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములన్నింటినీ ఎస్సీ, ఎస్టీ భూమిలేని నిరుపేద రైతు కుటుంబాలకు పట్టాలు ఇచ్చి పంపిణీ చేయాలని సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు డిమాండ్ చేశారు. మంగళవారం బాడంగిలో ఖమ్మంలో జనవరి 18న జరిగే సీపీఐ పార్టీ శతాబ్ది వేడుకలు ను జయప్రదం చేయాలని కోరుతూ గోడప్రతులు, కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2006-07 సంవత్సరాల నుంచి షికారు గంజి బీట్ పరిధిలోని కోడూరు, బ్రాహ్మణవలస, కూనయవలస, రామచంద్రపురం, పూడివలస తదితర గ్రామాలలో సుమారు రెండు వేల కుటుంబాలు ప్రభుత్వ భూములను అభివృద్ధి చేసి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. అయితే ఆ భూములు ఫారెస్ట్ భూములని పేర్కొంటూ రైతులకు నోటీసులు ఇవ్వడం అన్యాయమని ఆయన విమర్శించారు. ఎన్నేళ్లుగా సాగు చేసుకుంటూ జీవిస్తున్న పేద రైతులకు ఆ భూములపై పక్కా పట్టాలు మంజూరు చేసి వెంటనే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కండి రాజు, తోట రమేష్, చంటి రాంబాబు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్ జీజీఓ జిల్లా ఉపాధ్యక్షులుగా లెంక తౌడు ఎన్నిక



**నెల్లిమర్ల, డిసెంబరు 30, మేజర్ న్యూస్ :** ఏపీ ఎన్ జీజీఓ జిల్లా ఉపాధ్యక్షులుగా లెంక తౌడు ఎన్నికయ్యారు. విజయనగరం ఏపీ ఎన్ జీజీఓ సంఘం కార్యాలయంలో జిల్లా కార్యవర్గానికి బుధవారం ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కొండ గుంపాం గ్రామ కార్యదర్శి లెంక తౌడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన గతంలో ఏపీ ఎన్ జిఓ నెల్లిమర్ల తాలూకా యూనిట్ కార్యదర్శిగా, జిల్లా జాయింట్ కార్యదర్శిగా పనిచేశారు. అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శులు సంఘం రాష్ట్ర జాయింట్ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆయన మాట్లాడుతూ నాకిచ్చిన పదవి మరింత బాధ్యత పెంచిందని, ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, డిసెంబర్ 30: మేజర్ న్యూస్ :** సుమారు 90 సంవత్సరాల పూర్వం జరిగే వేణుగోపాలస్వామి రథోత్సవానికి శ్రీ బేబీనాయన ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టిన రాజకుటుంబం. ఈ మేరకు మంగళవారం పవిత్ర వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని, గౌరవ శాసనసభ్యులు శ్రీ ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన), బొబ్బిలి రాజకుటుంబం మరియు బొబ్బిలి ప్రాంత ఇలవేల్పు అయిన శ్రీ వేణుగోపాలస్వామి వైభవానికి సంబంధించి ఒక చారిత్రాత్మక నిర్ణయాన్ని మీడియా సమావేశం ద్వారా నియోజకవర్గ ప్రజలకు తెలియజేశారు.

సుమారు 90 సంవత్సరాల పూర్వం, శ్రీ వేణుగోపాలస్వామి వారికి ప్రతియేటా దీపావళి అమావాస్య రోజున రాజకుటుంబం ఎంతో వైభవంగా రథోత్సవాన్ని నిర్వహించేవారని.. అయితే, 1930 దశకంలో ఒకసారి స్వామివారి రథోత్సవ ఏర్పాట్లు జరుగుతున్న రోజున అనుకోకుండా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారు బొబ్బిలిలో అదేరోజు ఒక సభ (స్వాతంత్రోద్యమ సమయం) ఏర్పాటు చేయదలచినప్పుడు, ఈ రథోత్సవ ఏర్పాట్లను బొబ్బిలి రాజులు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారని కొందరు సమాచారం అందించడంతో, ఆ విషయం తెలిసిన బొబ్బిలి రాజావారు నెహ్రూ గారుకి మధ్యవర్తుల ద్వారా వాస్తవాన్ని తెలియపరిచే ప్రయత్నం చేసినా అది ఫలించని కారణంగా.. ఆ రథోత్సవాన్ని విరమించాలని అర్చక స్వాములను బొబ్బిలి రాజావారు ఆదేశించడం జరిగిందని, మరి ఏ కారణంతోనో ఆ వేడుక స్వామివారికి ఇప్పటి వరకు జరగడంలేదని అన్నారు.. మళ్లీ ఇప్పుడు ఆ రథోత్సవ వైభవాన్ని తిరిగి ప్రారంభించదలచి, శ్రీశ్రీశ్రీ చిన జీయర్ స్వామి వారిని కలిసినప్పుడు శ్రీ బేబీనాయన గారు తన ఆలోచనను తెలియపరచగా, అది మీకు దక్కిన గొప్ప అదృష్టంగా భావించి సత్వరమే పనులు ప్రారంభించమని చెప్పారని అన్నారు.. రథం తయారీకి (27 అడుగులు ఎత్తు) సుమారు రూ40 లక్షలులి ఖర్చు అవుతుందని, బొబ్బిలి రాజకుటుంబం కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి శ్రీ వేణుగోపాలస్వామి వారి సేవనిలి చేస్తున్నామని, తాము సొంతంగా రథాన్ని చేయించగలిగినప్పటికీ బొబ్బిలి ప్రాంత ప్రజలందరికీ స్వామివారి సేవాభాగ్యం కల్పించదలచి,లి దాతలను ఆహ్వానించడం జరిగిందని అన్నారు. 1-2 రోజుల్లో సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు ఇస్తామని, ఇందులో ఎటువంటి ప్రోద్బలం లేదని, ఇష్టపూర్వకంగానే దాతలు విరాళాలు ఇవ్వాలని, అది రూ10 అయినా రూ 10,000 అయినా తీసుకుంటామని చెప్పడం జరిగింది.

# నేటి రాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాలు తెరిచే ఉంటాయి

## - అసిస్టెంట్ కమిషనర్ పి రామచంద్రరావు : మందు బాబులకు శుభవార్త



**కొత్తవలస (మేజర్ న్యూస్) :** నూతన సంవత్సర పురస్కరించుకొని డిసెంబర్ 31వ తేదీ రాత్రి 12 గంటల వరకు మరియు జనవరి 1వ తేదీ రాత్రి 12 గంటల వరకు పట్టణంలో ఉన్న అన్ని మద్యం దుకాణాలు తెరిచే ఉంటాయని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ పి రామచంద్రరావు అన్నారు. ఈ మేరకు ఆయన స్థానిక పట్టణంలో ఉన్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగ ముందుగా స్టేషన్లో ఉన్నటువంటి సిబ్బందిని పరిచయం చేసుకొని అన్ని విభాగాలకు చెందిన రికార్డ్స్ను కూలంకషంగా పరిశీలించి తనిఖీలు నిర్వహించినారు. అనంతరం 2025 సంవత్సరం ముగిస్తున్న తరుణంలో ఈసంవత్సరంలో ఎన్ని కేసులు నమోదయ్యాయి అందులో ఎన్ని కేసులు పూర్తయ్యాయి అనే విషయంపై ఎస్ హెచ్ ఓ జి రాజశేఖర్ నాయుడు ని అడిగి తెలుసుకున్నారు. రికార్డులన్నీ తనిఖీలు నిర్వహించిన అనంతరం అన్ని సరిగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేసినారు. అనంతరం సిబ్బందికి సలహాలను సూచనలు ఇచ్చారు కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్‌లు వి.నరసింహారాజు, ఎన్ రమ్యశ్రీ మరియు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతాపార్టీ పని తీరుపై దిశా నిర్దేశం : జిల్లా ప్రధాన కార్యదర్శి వేమకోటి



**బొబ్బిలి, డిసెంబర్ 30: మేజర్ న్యూస్ :** బొబ్బిలిలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేమకోటి గిరిబాబు అధ్యక్షతన మంగళవారం భారతీయ జనతా పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ కమిటీకి ముఖ్య అతిథిగా స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ అయినటువంటి కోటగిరి నారాయణరావు విచ్చేశారు పార్టీ ముందు ముందు ఎలా పని చేయాలి అని దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అయినటువంటి పుల్లెల శ్రీనివాసరావు మరియు జిల్లా సెక్రెటరీ ముగడ అనిల్ కుమార్ మరియు బొబ్బిలి రూరల్ మండలం అధ్యక్షుడు తాడి ఈశ్వరరావు తెర్లాం మండల ప్రెసిడెంట్ సాయి గారు మరియు సీనియర్ నాయకులు అందరూ హాజరయ్యారు.

# నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలకు ముమ్మర ఏర్పాట్లు



**పూసపాటిరేగ, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పెళ్లి పండగ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే లోకో నాగ మాధవి ఆకాంక్ష మేరకు నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు పూసపాటిరేగ మండలంలోని కందివలస సమీపంలో ఉన్న క్రీడా ప్రాంగణం వేదికగా మారనుంది. యువత క్రీడల్లో మరింత నైపుణ్యం పెంపొందించే విధంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలతో పాటు వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నారు. అందులో భాగంగా క్రీడా ప్రాంగణం కందివలస సమీపంలో ఉన్న ఎస్ఎంఎస్ పరిశ్రమకు ఎదురుగా ఉన్న మైదానాన్ని ఎంపిక చేయడంతో ఆ స్థలాన్ని జనసేన నాయకులు కోట్ల రఘు బాలరాజుతో కలిసి మంగళవారం పరిశీలించి ఆ స్థలం లో యంత్రాల ద్వారా చదును చేయించే ప్రక్రియ చేపట్టారు. నూతన ఏడాది అయిన జనవరి రెండు నుంచి 12వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహించ తలపెట్టడంతో క్రీడాకారులకు కావలసిన మౌలిక సదుపాయాలు కూడా జనసేన నాయకులు సమకూర్చనున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజులు మాట్లాడుతూ క్రీడలకు సంబంధించి నూతన ఏడాది అయిన జనవరి 1న క్రీడలకు సంబంధించి టాస్ ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోటీలను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి లాంచనంగా ప్రారంభించడం జరుగుతుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. విన్నర్స్ కు రూ.30 వేలు, రన్నర్స్ కు రూ.20 వేలు విజేతలుగా నిలిచిన వారికి పారితోషికం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చేతుల మీదగా అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే క్రికెట్, వాలీబాల్ పోటీలకు గాను రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు నాయకులు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలో ఉన్న ప్రతి పంచాయతీలోనూ రంగవల్లుల పోటీలను నిర్వహించి మహిళలను ప్రోత్సహించనున్నట్లు జనసేన నాయకులు స్పష్టం చేశారు.

# జాతీయ రహదారిని ఆనుకొనిప్రభుత్వ భూమి కబ్జా

### – కోట్లాది రూపాయల భూమి ఆక్రమించేస్తున్న పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం



**పూసపాటిరేగ, డిసెంబరు 30, మేజర్ న్యూస్ :** మండలంలోని చోడమ్మ అగ్రహారం రెవిన్యూ పరిధిలో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమి యదేచ్ఛగా ఆక్రమణలకు గురవుతున్న రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తమను అడిగేవారే లేరని దౌర్జన్యంగా సర్వే నెంబరు 12బి6 లో వ్యవసాయేతర ప్రభుత్వ భూమి జాతీయ రహదారిని ఆనుకొని ఉంది. మొత్తం ఒక 1ఎకరా 66 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు కొన్నేసి ఆ భూములో యదేచ్ఛగా హెూటల్స్‌ను నిర్మించేందుకు పునాదులు తవడమే కాకుండా భవన నిర్మాణాలకు మెటీరియల్ కూడా ఆ స్థలంలో దౌర్జన్యంగా వేసేస్తున్న రెవెన్యూ యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రభుత్వ భూమి కోట్ల రూపాయల ధర పలుకుతున్నప్పటికీ రెవిన్యూ యంత్రాంగం మొద్దు నిద్రలో ఉండడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రెవిన్యూ యంత్రాంగం ఇప్పటికైనా మొద్దు నిద్రను వీడి కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి పరిక్షించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై తాసిల్దార్ ఎన్వి రమణను వివరణ కోరేందుకు ఫోన్లో సంప్రదించేందుకు ప్రయత్నించగా ఫోన్లుకు స్పందించ లేదు. వీఆర్వో గౌస్యాను వివరణ కోరగా ఆ స్థలాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వ భూముల్లో బోర్డులను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# సిఐటియూ 18వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి

### – ప్రభుత్వ రంగాన్ని కాపాడండి – సిఐటియు జిల్లా పూర్వ కార్యదర్శి చల్లా జగన్ పిలుపు




లక్క వరపు కోట డిసెంబర్ 30 మేజర్ న్యూస్) విశాఖలోడిసెంబర్ 31 నుంచి జనవరి 4వరకు జరుగు 18 వ సీఐటీయూ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు విజయనగరం జిల్లా పూర్య కార్యదర్శి చల్లా చల్లా జగన్ ఆధ్వర్యంలో పిలుపు నిచ్చారు. లక్కవరపుకోటలో మంగళవారం ఆటోతో ప్రచారం నిర్వహిస్తూ చల్లా జగన్ ప్రజల నుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యంచేస్తున్న మోడీ విధానాలను ఖండించాలని స్వాతంత్ర్యం అనంతరం కార్మిక వర్గం ఎన్నడు ఎదుర్కోలేని తీవ్రమైన కష్టాలు నేడు ఎదుర్కొంటున్నాయి కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లకు కొమ్ముకాసి కార్మిక ఉద్యమాలను అణిచివేస్తున్నాయి అని కార్మికుల ఏ ఒక్క సమస్యను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇటువంటి అనేక సమస్య లకు పరిస్కారం కోసం ఈ సభలో పలు తీర్మాణాలు చేయడం జరుగుతుంది అని కనుక జిల్లా లోని కార్మికులు ప్రజలు పాల్గొని ఈ సభలను జయప్రదం చేయాలి అని పిలుపు నీచ్చారు ధరల పెరుగుదలతో ఆకాశాన్ని అంటుకున్నా జీతాలు మాత్రం పాతాళంలో ఉన్నాయిఅని విచారం వ్యక్తం చేశారు మరోవైపు ఆదానీ అంబానీ కార్పొరేట్ల ఆస్తులు వందల రెట్లు అమాంతంగా పెరుగుతున్నాయి అయితే పేద మధ్య తరగతి ప్రజల మధ్య అసమానతలు పేదరికం ఎన్నడూ లేని స్థాయికి చేరాయి అన్నారు అందుకనే విశాఖలో జరిగే అఖిలభారత సిఐటియు మహాసభలలో కార్పొరేట్ విధానాలకు ప్రత్యామ్నాయ విధానాలు రూపొందించబోతుంది అని లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు పోరాటం చేయనుంది అని కార్మిక వర్గం అనుకూల విధానాలను అమలు చేయించడానికి పాలకవర్గంపై ఒత్తిడి పెంచనుంది అని ఈ ప్రత్యామ్నాయ విధానాల కోసం సమరశీల శంఖారావం పూరించడం జరుగుతుంది అన్నారు ఐదురోజులుజరిగే. అఖిలభారత మహాసభలలోచర్చించిన విషయాలను 2026 జనవరి 4న ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు తరణి వెంకటరమణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చేలికాని ముత్యాలు అంగనవాడి వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

# ఆరు గ్రామాలలో నాలుగో విడత భూ రీసర్వే" సర్వేయర్ శివ"



**గుర్ల, డిసెంబర్30 (మేజర్ న్యూస్) :** మండలంలోఆరు గ్రామాలలో జరగనున్న నాలుగో విడత భూ రీసర్వేను రైతులు పాల్గొని అభిప్రాయాలను తెలపాలని సర్వేయర్ శివ తెలిపారు. మంగళవారం మండలంలోని గూడెం, కొండగంద్రేడు,నడుపూరు గ్రామాలలో నాలుగో విడత జరగనున్న భూసర్వేను ఆయా గ్రామాలలో గ్రామ పెద్దలు రెవెన్యూ సిబ్బంది రైతులు తో ర్యాలీ నిర్వహించి గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది గ్రామాలలో సర్వే నిర్వహించే సమయంలో రైతులు వారి సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చి అక్కడికక్కడ పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.రెవిన్యూ సమస్యలను ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు చేపడుతున్నట్టు ఈ సందర్భంగా ఆయన వివరించారు.

వచ్చేనెల రెండు తేదీ నుంచి ఆరు గ్రామాలలో రీసర్వే జరగ నునన్నట్టు తెలిపారు.ఆయా గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్వేయర్ తెలిపారు.జడ్పిటిసి సీర అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు మాట్లాడుతూ గ్రామాలలో రీసర్వ జరిపినప్పుడు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రైతులు పరస్పర సహకారంతో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పెద్దలు ఎజ్జిపరపు లక్ష్మణరావు, రెడ్డి శ్రీను,పునపురెడ్డి.శ్రీను,గోవిందు, తదితర గ్రామ పెద్దలు సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఘనంగా ఉత్తర ద్వార దర్శనం



**రామభద్రపురం, డిసెంబరు 30, మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని మండల పరిధిలో భూసేవలస గ్రామంలో బూనీలా సమీత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తరా ద్వార దర్శనం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ పురోహితులు జగదీష్ శర్మ తెలిపారు ఉదయం 5 గంటల నుండి స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం ఉత్తర ద్వార దర్శనం ప్రారంభించారు.

స్వామివారి దర్శినం కోసం భక్తులు వేకువ జాము నుంచే పోటెత్తారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మ కర్త కోరాడ వెంకటరావు కుమారుడు శ్యామ్ మహేష్ వారు భక్తులకు ఉత్తర ద్వారం దర్శనం కల్పించారు.

భక్తులకు ప్రసాదాలు వాటర్ ప్యాకెట్లు సౌకర్యాలు కల్పించారు ఉదయం 6 గంటల నుండి భజన కార్యక్రమాలు నిర్వహించారు చుట్టుపక్కల గ్రామాలు పాతరేగా ముచ్చర్ల వలస రామభద్రపురం మామిడి వలస కోటసిర్ల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## విశాఖలో సిఐటియు జాతీయ మహాసభలు



**చీపురుపల్లి డిసెంబర్ 30 మేజర్ న్యూస్ :** విశాఖలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు జరిగే సిఐటియు మహాసభలు విజయవంతం చెయ్యాలని కోరుతూ మంగళ వారం బైక్ ర్యాలీ నిర్వహించారు. గరివిడి సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో గరివిడి గేటు సెంటర్ నుంచి చీపురుపల్లి ఆర్డీవో ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి టీవీ రమణ, మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఏ.గౌరి నాయుడు, పెన్షనర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంది రామారావు, ఫేకరు నాయకులు కె.వి.రెడ్డి, యు.ప్రకాష్, ఉనుము శ్రీను, మైన్స్ నాయకులు పిసిని అప్పల నాయుడు, తాళ్లపూడి సాంబ, సూర్యనారాయణ, పిన్నింటి వీరభద్రం, బూరి సత్యం, కార్మికులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామంలో పొలం పిలిపిస్తుంది కార్యక్రమం

### – పాల్గొన్న ఏఓ మజ్జి



**బొబ్బిలి, డిసెంబర్ 30: మేజర్ న్యూస్ :** గొల్లపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతులకు జీవ ఎరువుల పై అవగాహన కల్పించడం జరిగిందని వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో జీవ ఎరువులైన పాస్ఫో బ్యాక్టీరియా అజోస్పైరిల్లం మరియు పొటాష్ సాలిబుల్‌లి బ్యాక్టీరియా వంటి ద్రవ రూపంలో గల జీవ ఎరువులను ఒక ఎకరానికి అవసరమైన ఒక్కొక్కటి అర లీటర్ చొప్పున ఎండిన పశువుల పెంటను ఎకరానికి 50 కేజీలు తీసుకొని ఆ పశువుల పంటలో నత్రజని భాస్వరం మరియు పోటాస్ కలిగి ఉన్న పై జీవ ఎరువులను కలిపి వాటిని రెండు లేదా మూడు రోజులు నీడలో ఉంచి ఎకరా పొలంలో చల్లుకొనుట వలన రసాయన ఎరువులను సగం తగ్గించవచ్చు అని రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ విధంగా జీవఏరువు లు వాడుకునట వలన రసాయన ఎరువులపై ఆధారపడడం తగ్గించుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు దాసరి పుణ్యవతి మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది.

## పిన్నవలసలో పలుపత్ర ద్రావణం తయారీ



**బాడంగి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** మండలంలోని పిన్నవలస గ్రామంలో ఎఫ్ఎంటీవై సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం రైతులతో కలిసి పలుపత్ర ద్రావణాన్ని సామూహికంగా తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు సేంద్రియ వ్యవసాయం ప్రాధాన్యతను వివరించి, పలుపత్ర ద్రావణం వాడకంతో పంటలకు కలిగే మేలు గురించి అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గి, ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు.

## ఏపీఎన్‌జీజీవో జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఆకుల ప్రవీణ్‌కుమార్ ఎన్నిక



**బాడంగి, డిసెం బర్ 30, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్& గెజిటెడ్ ఎంప్లాయిస్ అసో సియేషన్ విజయ నగరం జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా కోడూరు గ్రామ పంచాయతీ కార్య దర్శి ఆకుల ప్రవీణ్‌కుమార్ ఎన్నికయ్యారు. మంగళవారం విజయనగరం ఏపీఎన్‌జీజీవో భవనంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎన్నికల్లో ఆయనను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రవీణ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణతో పాటు సంక్షేమానికి కృషి చేస్తానని ఆకుల ప్రవీణ్‌కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికైన ఆయనకు పలువురు ఉద్యోగులు, సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం పాల్గొన్న దివ్యా మృత స్వామిజి





**లక్క వరపు కోట డిసెంబర్ 30 (మేజర్ న్యూస్) :** మండలం లో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా పలు రామలయాలు విష్ణు ఆలయాలలో ప్రత్యేక పూజలు భక్తులు భక్తి శ్రద్ద లతో నిర్వహించడం ఎల్ కోట లో వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలోసంగం వీధి జామి వీధి లో సంతపేట గ్రామంలో ఈ పూజలు నిర్వహించడం జరిగింది కొట్యాడలో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ వెంకటేశ్వర స్వామి ఆలయం లో లక్ష తులసి దళార్చన లక్ష పూల తో ప్రత్యేక పూజలు వేద పండితులు కోవెలపల్లి కమలాకర రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది గుమ్మడి సత్యన్నారాయణ స్వాతి రత్నం దంపతులు ఈ పులను అందించడం జరిగింది ఆలయ ధర్మ కర్త కొట్యాడ మహేష్ దేవి దంపతులు ఇతర పెద్దల ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు వైభవంగా జరిగాయి భక్తులుకు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించు కున్నారు ఈ కార్యక్రమంలో దివ్యామృత స్వామిజి పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు దైవం వద్ద తార తమ్యాలు రాజకీయాలు వుండకూడదు అని ఇది ధర్మానికి విరుద్ధం అలాగే మహా పాపంగా పేర్కొన్నారు దైవం వద్ద గ్రామం మొత్తం ఐక్యతగా ఉండి పూజలు నిర్వహించడం ద్వారా మానవ బంధాలు బలపడి గ్రామబివృద్ధి కూడా జరుగుతుంది అని ఎవరు ఏ ఆలయం నిర్మించినా గ్రామం మొత్తం కోసం లోక కళ్యాణమ్ కోసం మాత్రమే అని ప్రజలు గుర్తించి మసులు కోవాలి అన్నారు ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఇతర పెద్దలు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమం లో సాయి నాన్న ఆలయ ధర్మకర్త కొట్యడ మహేష్ దేవి (సర్పంచ్), మరియు కమిటీ సభ్యులు కోసూరి వెంకటరమణ , విద్యుత్ రమేష్ , కరెడ్ల దేముడు, అచ్చిబాబు , సమక్షంలో లక్ష పువ్వులు లక్ష తులసి దళాలతో మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ (సింగపూర్) ముఖ్య నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది 2000 మందికి అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

## దివ్యాంగురాలకు మూడుచక్రాల వాహనం మంజూరుకు ఎమ్మెల్యే కళ భరోసా



**గుర్ల డిసెంబర్ 30 (మేజర్ న్యూస్) :** దివ్యాంగురాలు అందించిన ఫిర్యాదు మేరకు చీపురుపల్లి శాసనసభ్యులు కళా వెంకట్రావు స్పందించి మూడు చక్రాల వాహనం మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. మంగళవారం పాలవలస గ్రామానికి చెందిన ముద్దాడు సింహాచలం చీపురుపల్లిలోని ఆయన కార్యాలయంలో దివ్యాంగుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా దివ్యాంగురాలు సింహాచలం తన యొక్క సమస్యను శాసనసభ్యులు కళా వెంకటరావు గారికి వివరిస్తూ, జీవనోపాధి కోసం ఏదో ఒక ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగానికి వెళ్లేటప్పుడు చాలా ఇబ్బందులు పడుతున్నానని, మూడు చక్రాల మోటార్ సైకిల్ ను ఇప్పించమని కోరుతూ దరఖాస్తు అందజేశారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో నాయకుల వద్దకు అధికారులవద్దకు కాళ్ళు అరిగేలా తిరిగానని కానీ ఏ ఒక్కరు కనికరించ లేదని, దయచేసి మూడు చక్రాల మోటార్ సైకిల్ ను ఇప్పించవలసిందిగా ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు.

ఆమె గోడువిన్న అయన విచారణ వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు ఫోన్లోనే ఆదేశాలిస్తూ వీలైనంత త్వరగా మూడు చక్రాల మోటార్ సైకిల్ను సింహాచలానికి ఇవ్వవలసిందిగా ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, గత వైకాపా ప్రభుత్వంలో సంక్షేమం అందని ద్రాక్షగా మారిందని, ఇలాంటి సింహాచలాలు ఎన్నో వేలమంది దివ్యాంగులు పేద ప్రజలు తీవ్ర అన్యాయానికి గురయ్యారని తెలిపారు,ప్రజల సమస్యలను పేదవాడి సంక్షేమాన్ని గాలికి వదిలేసి కేవలం అవినీతి, రాక్షస పాలన లతో ఎటువంటి ఆటంకం లేకుండా రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు.మరోసారి మోసపోకుండా రాష్ట్ర ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను దత్త తీసుకున్న జిల్లా అధికారులు

**– పదిలో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం – డీఈవో యు.మాణిక్యంనాయుడు**



**రామభద్రపురం, డిసెంబరు 30 (మేజర్ న్యూస్) :** జిల్లాలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో శతశాతం లక్ష్యంగా కృషి చేస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యంనాయుడు తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది 22 వేల 962 మంది పదో తరగతి పరీక్షలు రాసు న్నారని, ఉత్తీర్ణతా శాతం పెంచడానికి వందరోజుల ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ఈ విద్యార్థులకు ప్రతీరోజూ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో విద్యాశాఖను బలోపేతం చేయడానికి ప్రతీ మండలానికి జిల్లా అధికారులను స్పెషలాఫీసర్లుగా నియామకం చేపట్టామని తెలిపారు. అలాగే ప్రాథమిక స్థాయిలోని విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దేందుకు ఫౌండేషన్, లెర్నింగ్, న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) ద్వారా 75 రోజుల ప్రణాళిక రూపొందించామన్నారు. 1 నుంచి 5 వ తరగతి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు, లెక్కలు తదితర వాటిపై మెరుగైన విద్యను అభ్యసించనున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో ప్రతీ పాఠశాలలో ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం మెరుగు కోసం అన్ని చర్యలు తీసుకు ంటున్నామని, ఇందులో భాగంగా అద్దం, దువ్వెన పెట్టామని తెలిపారు. ప్రతీ విద్యార్థి చేతులు కడుగుకోవడం, గోళ్లు కత్తించికోవడం వంటి వ్యక్తిగత కార్యక్రమాలపై సూచనలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విజయనగరం జిల్లా వందరోజుల ప్రణాళిక, ఎఫ్ఎల్ఎన్, టీచర్ల హాజరులోను ప్రథమ, మూడవ స్థానంలో నిలిచిందని తెలిపారు. మండల అకడమిక్ ఫోరం ద్వారా పాఠశాలలో ఎక్స్పర్ట్ టీచర్లను పంపించి విద్యా ప్రమాణాలు మెరుగుదలకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఉన్న పార్టైం ఇన్స్ట్రక్టర్స్ 2 పూటలా కూడా పాఠశాలకు వెళ్లాలని తెలిపారు. అనంతరం పదో తరగతి విద్యార్థుల విద్యాప్రమాణాలు పరిశీలించి పిల్లలతో మాట్లాడారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి నిర్వాహకులకు సూచనలు అందజేశారు. నాణ్యమై పైన ఆహారంతో పాటు వేడి నీరు ఈ సీజన్లో ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈసీ మెంబరు సన్యాసిరాజు, మండల విద్యాశాఖాధికారులు ఆమిటి తిరుమలప్రసాద్, పెంటయ్య పాల్గొన్నారు.

**నూతన సంవత్సరం–2026 వేడుకులకు**

## ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలి



**బొబ్బిలి, డిసెంబర్ 30: మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల భద్రత కోసం బొబ్బిలి సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు కఠిన చర్యలు చేపట్టడం జరిగిందని బొబ్బిలి డీస్పీ జి. భవ్య రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం పత్రిక ప్రకటన లో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు విధించబడతాయి. అనుమతి లేకుండా రాత్రి పార్టీలు, డీజే కార్యక్రమాలు బైక్ ర్యాలీలు నిషేధం. ట్రాఫిక్కు ఆటంకం కలిగించే వ్యక్తులు, వేగంగా లేదా ప్రమాదకరంగా వాహనాలు నడపడం నేరం. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు, ఫోర్ వీలర్స్ వాహనదారులు సీట్ బెల్ట్ లు తప్పనిసరిగా ధరించాలి. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఎవరికి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత నియమాలను పాటిస్తూ అందరూ నూతన సంవత్సరాన్ని చక్కగా జరుపుకోవాలని కోరారు.

## దివ్యాంగ విద్యార్థులలో గుణాత్మక విద్యను పెంపొందించాలి



**రామభద్రపురం, డిసెంబరు 30 (మేజర్ న్యూస్) :** దివ్యాంగ విద్యార్థులలో గుణాత్మక విద్యను పెంపొందించే విధంగా కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి ఆమిటి తిరుమల ప్రసాద్ తెలిపారు. భవితా కేంద్రంలో మంగళవారం దివ్యాంగ విద్యార్థులకు ఆర్ట్, క్రాఫ్ట్ను పోటీలు నిర్వహించారు. వివిధ ఆకృతులు ఏ విధంగా తయారు చేయాలి అనే వాటిపై శిక్షణ ఇచ్చారు. సఎమారు 10 రోజులపాటు ఈ శిక్షణలో వివిధ వస్తువులను ఎలా తయారు చేయాలన్నదానిపై శిక్షణ ఇచ్చారు. వచ్చేనెల 6,7 తేదీల్లో విజయనగరంలో నిర్వహించే పోటీల్లో ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొంటారని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పి చింతల రాజేశ్వరి, పీఐఐలు కాళ్ల సురేష్, సుభద్రమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో నుండి జారిపడిన వ్యక్తి మృతి

**శృంగవరపుకోట (మేజర్ న్యూస్) :** పట్టణంలోని పందిరప్పన్న జంక్షన్ వద్ద ఈ నెల 25న ఆటో నుంచి జారిపడిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లక్ష్మణ్ (35) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్.కోట సీఐ నారాయణమూర్తి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఆటోలో ప్రయాణిస్తున్న లక్ష్మణ్ (35) అనుకోకుండా జారిపడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నంలోని కేజీహెచ్ కు తరలించారని. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మృతి చెందాడని ఘటనపై మృతుడి అన్న రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఏపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




**బొబ్బిలి, డిసెంబర్ 30: మేజర్ న్యూస్ :** 78 సంవత్సరాల ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర కలిగిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రూపొందించిన కాలమానిని, దైనందినలు ,2025 సంవత్సరంలో ప్రభుత్వం విడుదల చేసిన విద్యా సంభదిత ఉత్తర్వుల పుస్తకాలను సోమవారం బొబ్బిలి కోటలో ఎమ్ ఎల్ ఏ బేబీ నాయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏ పి టి ఎఫ్ ఆధ్వర్యంలో ప్రచురించిన 2025 సంవత్సరం విద్యా సంభదిత ప్రభుత్వ ఉత్తర్వులు ఉపాధ్యాయ మార్గదర్శిని ని బేబీ నాయన ఆసక్తిగా పరిశీలించారు.బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు సిహెచ్ జె ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు విద్యా,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తూ ప్రభుత్వం దృష్టిలోకి తీసుకొని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సినదిగా ఎమ్ ఎల్ ఏ కు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పట్టణ శాఖ అధ్యక్షులు రమేష్, కార్యకర్తలు జి సిహెచ్ జి శర్మ, చిన్నా రావు, అర్ ఎన్ రాజు, ఎమ్ లక్ష్మీ శంకర రావు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, డిసెంబర్ 30: మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ శ్రీ శంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు మంగళవారం బొబ్బిలి లచ్చయ్య పేట లో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలను శంబంగికీ అందజేశారు.

## కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం

**– సిఐటియు జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ**



**భోగాపురం, డిసెంబర్ 31: మేజర్ న్యూస్ :** బోగాపురంలో ముక్కాం ఆటోస్టాండ్ వద్ద సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా ఆటో ప్రచార కార్యక్రమాన్ని సిఐటియు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి.. సూర్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 31 నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖలో జరుగుతున్న 18వ అఖిల భారత మహాసభల నేపథ్యంలో ఈ జాత నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మహాసభల్లో దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద చర్చించి భవిష్యత్తు పోరాటాలకు దిశా నిర్దేశం చేస్తామన్నారు. కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని తీర్మాణం వంటివి ఈ మహాసభలో కీలకమైన అంశాలుగా ఉంటాయన్నారు. ఇలాంటి సమస్యలపై దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలకు దిశానిర్దేశం చేస్తారన్నారు ఈ కార్యక్రమంలో ఒనుం రమణ, ఎద్దు అప్పారావు, పిట్ట రామసూరి, శ్రీను, రాము మొదలైన కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమం



- ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు
- ఉత్తరద్వారం ద్వారా శ్రీషిరిడి సాయిబాబాను దర్శించుకున్న భక్తులు

**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో మంగళ వారం ముక్కోటి ఏకాదశి సందర్భం గా ప్రత్యేక పూజలు జరిగాయి. ఈసందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, కాకడహారతి తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా భక్తులు వెళ్లి శ్రీషిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు జరిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా సుదర్శన హెూమములతో పాటు శ్రీఅనగా దేవి సహిత జయ గురుదత్త హెూమములను ప్రముఖ యజ్ఞ యాగ కర్త ఎస్ వి ఎల్ ఎన్ శర్మ యాజి సంపూర్ణ పర్యవేక్షణలో జరిగాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా గరుగుబిల్లి, పెద్దూరు, హిక్కింవలస, రావుపల్లి, గొట్టివలస, పార్వతీపురం తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొ న్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

## కూటమి ప్రభుత్వ ఏడాదిపాలన భేష్ ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట డిసెంబర్ 30 (మేజర్ న్యూస్) :** 2025 ఏడాది లో కూటమి ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోప్రభుత్వపాలన భేష్ గా నడిచింది అని సంక్షేమం మరియు అభివృద్ధిలో దూసుకెళ్తుందని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. మంగళవారం లక్కవరపుకోటలో గల తన క్యాంపు కార్యాలయంలో కూటమి పార్టీల నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల కొరకు 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని. ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో గాడిద తప్పిన పరిపాలనను గాడిలో పెట్టారని. ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థలో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారని... గౌరవ ప్రధాన మంత్రివర్యులు శ్రీ నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని తెలిపారు...నారా లోకేష్ గారు విద్యా వ్యవస్థలో విన్నూత సంస్కరణలకు శ్రీకారం చేపట్టారన్నారు. విశాఖపట్నానికి టీసీఎస్, ఇన్ఫోసిస్, గూగుల్ వంటి ఐటీ కంపెనీలు తీసుకురావడంలో లోకేష్ గార కీలక భూమి పోషీస్తుందని తెలిపారు. ఇలా అనేక పథకాలు 2025 లో ప్రవేశ పెట్టి వేల కోట్లు ప్రజలకోసం ఖర్చు చేసి విజయవంతం గా అమలు చేసుకో వడం జరిగింది అని రానున్న 2026లో కూడా మరికొన్ని కొత్త ప్రణాళికలతో ప్రజలకు మరింత మంచి జరిగేవిదంగా కూటమి ప్రభుత్వ పాలన. ముందుకు వెళ్ళాలి అని అమే ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్ర శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు డోకుల అచ్చెం నాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు జుత్తాడ రామసత్యం, మాజీ ఎంపీటిసి కనిశెట్టి ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు తూర్పాటి రామారావు, తెలుగుయువత అధ్యక్షులు రాయవరపు శంకర్,లగుడు తిరుపతి, ఎర్నాయిడు, నిరుజోగి అమ్మతల్లి నాయుడు, గొర్రిపోటు ప్రసాద్ మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తసంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

– యస్ఐ వెలమల ప్రసాదరావు



**రామభద్రపురం., డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** కొత్త సంవత్సర వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని యస్ఐ వి.ప్రసాదరావు కోరారు. వేడుకల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు, డీజేలు, బైక్ రేసులు, అల్లర్లు, ఈవ్ టీజింగ్‌లకు తావు ఇవ్వవద్దన్నారు. ప్రజలు కుటుంబ సభ్యులతో ఇంటివద్దే ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని కోరారు.

## ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్‌లు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

ఒకరోజు ముందు పంపిణీకి ప్రభుత్వం



**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** మండలంలో బుధ వారం ఫించన్‌లు పంపిణీకి సంబంధించి మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నూతన సంవత్సర వేడుకలు సందర్భముగా జనవరి 1న అధికారులు శుభాకాంక్షలు తెలియ జేసేందుకు వెళ్ళనున్నారు. ఈ నేపథ్యంలో అధికారుల వినతి మేరకు ఒకరోజు ముందు పంపిణీకి ప్రభుత్వం నిర్ణయించింది. మండలంలో పింఛన్ లు పంపిణీకి సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి వెల్లడించారు. ఫించన్‌లు పంపిణీకి సంబంధించి ఆయా గ్రామాల సచివాలయ సిబ్బందికి తగు సూచనలు సలహాలను అంద జేయడం జరిగిందని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.

## విజయవంతమైన క్లస్టర్ మేళా మరియు విద్యా సదస్సు

- కంచుమోజు రామ్మోహనరావు ఆధ్వర్యంలో విద్యా సదస్సు
- పాల్గొన్న ఎంఈఓ నారాయణ స్వామి,చినతిరుపతిరావులు





**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** కొమరాడ మండలం విక్రంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ పరిధిలోని బి పి ఎస్ అర్తం వేదికగా మంగళవారం నిర్వ హించిన క్లస్టర్ మేళా మరియు విద్యా సదస్సు విజయవంతమైంది. బిపిఎస్ అర్తం వేదికగా నిర్వహించిన క్లస్టర్ మేళా మరియు విద్యా సదస్సు కార్య క్రమంలో భాగంగా విద్యార్థుల్లో పోటీ తత్వము మరియు సృజనాత్మకతను పెంపొందించే విధంగా శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. క్లస్టర్ మేళా మరియు విద్యా సదస్సుకు ముఖ్య అతిథులుగా మండల విద్యా శాఖ అధికారులు జామి నారాయణ స్వామి, గులిపల్లి చినతిరుపతిరావులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు జామినారాయణస్వామి,గులిపల్లి చినతిరుపతిరావు, విక్రంపురం క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మజ్జి గౌరీశంక ర్రావు, బాబ్జీ, డాక్టర్ మంచుపల్లి శ్రీరాములు, బెలగాం భీమేశ్వరరావు, దేవకోటి వెంకటనాయుడు,గంట వెంకటనాయుడు, గాజుల శ్రీనివాస రావు, కె శంకర్రావు తదితరులు బహుమతులను అందజేశారు. అదే విధంగా పలువురు అధికారులకు ఘనంగా సత్కరించారు. ఈకార్య క్రమం విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు రాజు,అప్పలనా యుడులు తమ వంతు కృషి చేయడం జరిగిందని ప్రధానోపా ధ్యాయులు కంచుమోజు రామ్మోహ నరావు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 'పది 'విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ పంపిణీ



**సీతానగరం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ చేపట్టిన పరీక్షల మెటీరియల్ పంపిణీ మండలంలోని బూర్జ, నిడగల్లు, మరిపి వలస ఉన్నత పాఠశాలలలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మండల యుటిఎఫ్ నాయకులు మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మండల యూటీఎఫ్ నాయకత్వం పంపిణీ చేసిన మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. యుటిఎఫ్ సామాజిక స్పృహతో చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థులకు చాలా ఉపయుక్తంగా ఉంటుందని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మర్రాపు గోవిందరావు, బొత్స ప్రసాదరావు జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లి శ్రీనివాసరావు మండల కౌన్సిల్ సభ్యులు రాయిడి శంకరరావులు పాల్గొన్నారు.

## దివంగత కౌన్సిలర్ పల్ల ప్రతాప్‌కు ఘన నివాళ్లులు



**పాలకొండ , మేజర్ న్యూస్ :** పాలకొండ నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక బడ్జెట్ సవరణ మరియు అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నగర పంచాయతీ చైర్మన్ ఆకుల మల్లేశ్వరి, కమిషనర్ ఎస్.వి.జె. రత్నరాజు మరియు పాలకమండలి సభ్యులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభానికి ముందు, ఇటీవల అకాల మరణం చెందిన 11వ వార్డు కౌన్సిలర్ పల్లా ప్రతాప్‌కి సభ్యులందరూ ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి, మున్సిపాలిటీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పాలకొండ నగర పంచాయతీకి తీరని లోటని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కౌన్సిలర్లు వెలమల మన్మధ రావు, కడగల రమణ,భాసురు కాంతారావు, అయ్యప్ప శంకర్, కిల్లరి మెహన్, దుప్పాడ పాపినాయుడు, భాను, లక్ష్మన, కో–ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రబీ సీజన్లో రైతులు తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలి




**రామభద్రపురం, డిసెంబరు 30 (మేజర్ న్యూస్) :** ఈ రబీ సీజన్లో రైతులు తగిన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని గాజులరేగ వ్యవసాయ పరిశోధనా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.తేజేశ్వరరావు తెలిపారు. మండల పరిదిలోని రావివలస గ్రామంలో మంగళవారం పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర పంటల సస్యరక్షణ, నానో యూరియా, డీఏపీ ఆవశ్యకతను వివరించారు. ముఖ్యంగా వ్యవసాయంలో మహిళల భాగస్వామ్యం, సమీకృత వ్యవసాయ విధానాలు, పాడిపంటల ఆవశ్యకతను వివరించారు. అలాగే రసాయనిక ఎరువుల వాడకం వలన కలిగే అనర్ధాలను వివరించారు. సేంద్రీయ ఎరువుల వాడకం వలన రైతులకు వ్యవసాయ మదుపులు తగ్గడమే కాకుండా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునన్నారు. ముఖ్యంగా నానో యూరియాపై ప్రతీ రైతు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి పి.నిర్మలా మాట్లాడుతూ జీవన ఎరువుల వాడకం, బయో ఫెస్టిసైడ్స్, భూసారం పెంపుదల వంటి వాటి పై రైతులకు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ ఎం. మధుసూదనరావు, మండల వ్యవసాయాధికారి అమరా శివ, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగుల ధర్నా




**విజయనగరం, డిసెంబర్ 30: మేజర్ న్యూస్ :** యుఎఫ్ బియు ఇచ్చిన పిలుపు మేరకు అయిదు రోజుల బ్యాంకింగ్ సాధన కోసం మంగళవారం నగరంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ వద్ద ధర్నా నిర్వహించారు విజయనగరంతోపాటు ఉన్న విజయనగరం చుట్టుపక్కల ఉన్న బ్రాంచ్ ఎంప్లాయిస్ ఈ ధర్నా కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి విజయనగరం జిల్లా బ్యాంకు ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షుడు బి వి ప్రసాద్, సెక్రటరీ మురళీ శ్రీనివాస్, స్టేట్ బ్యాంక్ నాయకులు రమేష్, రాజశేఖర గుప్తా ఇతర కమిటీ సభ్యులు నాగభూషణ రావు, రవి కుమార్, శ్రావణకుమార్, మురళి, భానోజీరావు, హరీష్, మనోజ్ వర్మ, హర్ష, శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది ఆర్థిక అవసరాలను తీర్చేందుకే కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ




**విజయనగరం (మేజర్ న్యూస్) :**విజయనగరం జిల్లా పోలీసు ఉద్యోగుల కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వ సభ్యుల సమావేశం జిల్లా పోలీసు కార్యాలయంలో డిసెంబర్ 30న విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ .. పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా వారి ఆర్థిక అవసరాలను తీర్చుకొనేందుకుగాను జిల్లా పోలీసు ఉద్యోగుల క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయబడిందన్నారు. తక్కువ వడ్డీతో కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా రుణాలను పొందే పోలీసు ఉద్యోగులు తమ పిల్లల చదువులు, వివాహాలు, గృహ నిర్మాణాలు, రిపేర్లు, అత్యవసర వైద్య ఖర్చులు, ఇతర ఆర్థిక అవసరాలను తీర్చుకోగలుగుతున్నారన్నారు. ఈ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా 2024-25 సంవత్సరంకు వచ్చిన ఆదాయ, వ్యయాలను, పోలీసు సంక్షేమానికి తీసుకున్న చర్యలను సొసైటీ సభ్యులకు వివరించామన్నారు. ఈ సొసైటీ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి షేర్ కేపిటల్ పై 6 శాతం డివిడెంట్ను, త్రిఫ్ట్ డిపాజిట్స్ పై 3 శాతం వడ్డీని త్వరలో సభ్యుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. పోలీసు ఉద్యోగులు తీసుకున్న సభ్యత్వం, సర్వీసు ఆధారంగా ఇప్పటికే రూ. 3 లక్షల నుండి 5 లక్షలను వ్యక్తిగత రుణాలుగా, ఆడపిల్ల పెళ్లి నిమిత్తం 8 లక్షలు అందజేస్తున్నామన్నారు. సొసైటీ సభ్యుల పిల్లలకు పదో తరగతి, ఇంటర్మీడియట్లో 90 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చిన పిల్లలకు మెరిట్ స్కాలర్షిప్ లను కూడా అందజేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మన జిల్లాలో నడుస్తున్న కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మిగతా జిల్లాలకి ఆదర్శంగా ఉందన్నారు.

## ఒంటి గంట తరువాత ఎవ్వరూ రోడ్లపై సంచరించ రాదు

**పార్వతీపురం (మేజర్ న్యూస్) :** ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సర వేడుకలను జిల్లాలో ప్రశాంతయుతంగా నిర్వహించుకోవాలని, వేడుకల పేరుతో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతయుతంగా నిర్వహించుకొనేందుకు ప్రజలకు జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు చేసారు. 31 రాత్రి బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై నూతన సంవత్సర వేడుకలను నిర్వహించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలను అతివేగంగా నడిపినా, బైక్ రేసులు నిర్వహించినా, ట్రిపుల్ రైడింగు చేసినా వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఆయా వాహనాలను సీజ్ చేస్తామన్నారు.

# గత వైసిపి ప్రభుత్వంలో అగాధంలోకి వెళ్లిన రాష్ట్రాన్ని గాడిన పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**- విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**

**- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుంది**

**- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధిని సాధించేలా పరుగులు పెట్టిస్తున్నాం**



**పార్వతీపురం, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** గత వైసిపి ఆధ్వర్యంలో అభివృద్ధి అంధకారంలోకి వెళ్లిన రాష్ట్రాన్ని చంద్రబాబు గాడిలో పెట్టారని నియోజకవర్గం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పేర్కొన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయం లో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్తల్లికి వందనం : రూ. 10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం స్త్రీ శక్తి: ఆగస్ట్ 15 నుంచి పథకం ప్రారంభం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... ఇప్పటి వరకు 3.25 ప్రయాణాలు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం.ఐయిందన్నారు.

దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం,అన్నదాత సుఖీభవ : 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమచేసారన్నారు.

దీపం : ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ,అన్నా క్యాంటిన్ : 204 అన్నా క్యాంటిన్లు. ఇప్పటి వరకు 4 కోట్ల భోజనాలు గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు,వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ - స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు వ్యయపురోహితులకు నెలకు రూ.15,000కు వేతనాల పెంపు - నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000వేతనాల పెంపు జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం - మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీచేసారన్నారు.మెగా డీఎస్సీ... ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీరూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం కొత్తగా 23 పాలసీలు, పరిశ్రమలకు రాయితీలకు దేశంలో తొలి సారి ఎస్క్రో ఖాతాలుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర తో పాటు టిడిపి అరకు పార్లమెంటరీ అధ్యక్షురాలు మోజోరు తేజోవతి, కొప్పుల వెలమ డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు, పెంట సత్యం, రౌతు వేణు, బోను చంద్రమౌళి, పార్వతిపురం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరంటిడిపి ఉత్తమ కార్యకర్తలకు ఎమ్మెల్యే విజయచంద్ర, అరకు పార్లమెంటరీ అధ్యక్షురాలు మోజోరు తేజోవతి అవార్డులను ప్రదానం చేశారు.

# సాలూరు వయా బాగువలస మీదగా బస్సు నడిపిస్తామన్న మంత్రి హామీ ఏమైంది..?

**- మక్కువ-సాలూరు రోడ్డుకి వైసిపి ప్రభుత్వమే నిధులు మంజూరు చేసింది - నిధులు మంజూరు చేసినా, రోడ్డు నిర్మాణ పనులు ఇంకా చేపట్టలేకపోయారు - దుగ్గేరు లో పవర్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణంతో గిరిజనులకు అన్యాయం.? - కొటియ గిరిజన గ్రామాల్లో గనులు తవ్వకాలకు ప్రభుత్వం సన్నాహాలు - కూటమి ప్రభుత్వం తీరుపై మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ధ్వజం**



**మక్కువ, డిసెంబర్ 30, (మేజర్ న్యూస్) :** నియోజకవర్గ పరిధిలో గల సాలూరు వయ్యా బాగువలస మీదిగా మక్కువ మండల కేంద్రానికి 20 రోజుల్లో బస్సు నడిపిస్తారని హామీ ఇచ్చిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి , హామీ ఇంకా అమలు కాకపోవడం హాస్యాస్పదంగా ఉందని మాజీ రాష్ట్ర డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఎదవ చేశారు.! మంగళవారం నాడు మక్కువ మండల వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు మావుడి రంగునాయుడు తో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. శంబర జాతర సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి 20 రోజుల్లో సాలూరు నుండి వయా బాగువలస మీదుగా బస్సు నడిపిస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇంతవరకు అమల చేయలేకపోయారని ఈ సందర్భంగా ఆయన మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి గుర్తుచేస్తూ, ఎద్దవా చేశారు. ఈ రోడ్డు నిర్మాణానికి వైసీపీ ప్రభుత్వాన్ని నిధులు మంజూరు చేసినప్పటికీ, మంజూరైన నిధులతో రోడ్డు నిర్మాణమే ఇంత వరకు చేసుకోలేకపోయినా అసమర్థ కూటిను ప్రభుత్వమని ఆయన విమర్శించారు. సాలూరు వయా మామిడిపల్లి మీదుగా తమ ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మించకుంటే.? మంత్రి సంధ్యారాణి స్వగ్రామం గ్రామానికి ఎలా చేరుకుండేవారో..? నాని ఆయన ప్రశ్నించారు. గిరిజనులకు నష్టపరిచే విధంగా ప్రభుత్వం చేపట్టే ఏ పనులనైనా వైసీపీ అడ్డుకుంటుందని ఈ సందర్భంగా ఆయన ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. దుగ్గేరు ప్రాంతంలో చింతా గ్రీన్ పంపుడు స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే పలుకు గిరిజన గ్రామాలు ఖాళీ చేయడం జరుగుతుందని, అలాగే పోడు వ్యవసాయంపై ఆధారపడే గిరిజనుల ఆధారం పూర్తిగా దెబ్బతింటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొటియా గ్రామాల పరిధిలో గనులు తవ్వకానికి కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ చర్య పూర్తిగా గిరిజనులకు నష్టపరిచేదని ఆయన అన్నారు. అరకు నియోజకవర్గ పరిధిలోని పలు గిరిజన వ్యతిరేక పనులకు ప్రభుత్వం ఉపక్రమిస్తున్నట్లు సమాచారం వస్తుంది. వీటన్నిటిపై వైసీపీ గట్టిగా పోరాడుతుందని ఆయన అన్నారు. గిరిజనులకు తమ పార్టీ అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గం వైసీపీ అధ్యక్షులు దండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రావుపల్లిలో ఘనంగా అఖండ హరినామ సంకీర్తన

**- అయ్యప్పస్వామి ఆలయంలో భజన కార్యక్రమం - బంకుపల్లి సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం**







**గరుగుబిల్లి,డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పెట్టింది పేరు అయిన రావుపల్లి గ్రామంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి ఏడు గంటల వరకు భజన బృందాలుచే భజన గీతాలను ఆలపించారు.అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలకు చెందిన భజన బృందాలకు భజన గీతాలు ఆలపించే అవకాశం కల్పించారు.

ఒక్కొక్క భజన బృందంకు రెండు గంటలు చొప్పున భజన గీతాలు ఆలపించేందుకు అవకాశం కల్పించ డం జరిగిందని శ్రీధర్మశాస్త్ర సన్నిధానం నిర్వాహకులు బంకుపల్లి సూర్యనారాయణశర్మ, బంకుపల్లి సింహాచల గురునాథశర్మలు తెలి పారు.అదే విధంగా అక్కడ హరి నామ సంకీర్తన కార్యక్రమం బంకుపల్లి సూర్యనారాయణశర్మ, బంకుపల్లి సింహాచల గురునాథశర్మల ఆధ్వర్యంలో అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం జరిగింది.రావుపల్లి భజన బృందంతో పాటు శ్రీకాకుళం జిల్లా పెద్దలంకాం, పాలకొండ పెద్దూరు, మురగడాం, పిచాకరాపల్లి, పదమాయవలస, గరుగుబిల్లి, శివ్వాము, కొప్పరకొత్తవలస తదితర భజన బృందాల సభ్యులు పాల్గొన్నారు.

అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్న భజన బృందం సభ్యులకు ఘనంగా సత్క రించడంతోపాటు మెమొంటోలను బహుకరించారు.అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమమును నిర్వ హించిన బంకుపల్లి సూర్యనారా యణశర్మ, బంకుపల్లి సింహాచల గురునాథశర్మలను గ్రామ పంచా యతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వ రరావు(మహేష్) అభినందించారు. ఈకార్యక్రమంలో రావుపల్లి భజన బృందం సభ్యులు చింతాడ తవిటాచారి,చింతాడ రుద్ర కోటేశ్వరరావు, చింతల ఉమ, కుసిరెడ్డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ వింత పోకడలుతో ఇన్స్ట్రక్టర్ల ఆందోళన!

– అనధికార ఉత్తర్వులతో రెండుపూటలా పనిచేయాలని మౌలిక ఆదేశాలు! – పూర్తి వేతనం చెల్లిస్తే రెండు పూటలు విధులు నిర్వహిస్తామన్న ఇన్స్ట్రక్టర్లు.!




**మెరకముడిదాం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఆర్ట్స్, క్రాఫ్ట్స్, పీఈటీ కు విభాగాలకు చెందిన సుమారు 250 మంది ఇన్స్ట్రక్టర్ల పరిస్థితి వేదనాభరితంగా ఉంది. దశాబ్దాల తరబడి గొర్రెతోక బెత్తెడు జీతాలతో ఎదుగు బొదుగు లేని జీతం తో ఇన్స్ట్రక్టర్లు అనుభవిస్తున్న ఆర్థిక ఇబ్బందులకు తోడు, రెండు పూటలా పనిచేయాలని ప్రభుత్వం తాజాగా జారీచేసిన అనధికార ఆదేశాలు ఇన్స్ట్రక్టర్లు నెత్తిన పిడుగు పడినట్లు అయింది. మెరకముడిదాం మండలం లో ఎనిమిది మంది ఇన్స్ట్రక్టర్లు పనిచేస్తున్నట్లు సమాచారం. విద్యాశాఖ అధికారుల తాజా హుకుముతో వారి మానసిక యాతన హృదయవిదారకంగా మారింది. ఇతర పనులు అప్పజెప్పరాదని ఉన్నతాధికారుల ఇచ్చిన ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నా అనేక పాఠశాలల్లో రెగ్యులర్ ఉపాధ్యాయులు వాటికి తూట్లు పొడుస్తూ ఇనస్ట్రక్టర్లతో ఉత్తర్వుల్లో లేని పనులు చేయిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మండల విద్యాశాఖ అధికారులు కొన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇన్స్ట్రక్టర్లు తప్పనిసరిగా రెండు పూటలా విధులు నిర్వహించాలని లేనిచో డ్యూటీ సర్టిఫికెట్లు ఆపేస్తామని హెచ్చరికలు చేయడంపై ఇన్స్ట్రక్టర్లు మనోవేదనకు గురవుతున్నారు. ఒక పూటకు ఇచ్చే జీతభత్యముతో ఇప్పటివరకు కుటుంబాన్ని నెట్టుకొస్తున్నామని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎప్పటికైనా మా బతుకులు మారకపోతాయా అని ఎదురు చూస్తుంటే, తాజాగా వీరితో రెండుపూటలా పనిచేయించాలని జారీ అయిన "అనధికార ఉత్తర్వులు " గోరుచుట్టుపై రోకటిపోటులా పరిణమించాయి. కూటమి ప్రభుత్వంలో మేలు జరుగుతుందనుకుంటే అందుకు భిన్నంగా జరగడంపై ఇనస్ట్రక్టర్లు ఆవేదన చెందుతున్నారు. విద్యామంత్రి నారా లోకేష్ చొరవకోసం వారంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. రాజీవ్ విద్యా మిషన్ సర్వశిక్ష అభియాన్ కింద జిల్లావ్యాప్తంగా ఆర్ట్స్, క్రాఫ్ట్స్, పీఈటీ విభాగాల్లో 2014లో ఉమ్మడి రాష్ట్రంలో 250మందిని పార్ట్ టైం ప్రాతిపదికన ఇన్స్ట్రక్టర్లుగా నియమించి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు మెమో నంబర్ ఆర్ సి 22/ఆర్వీఎం(ఎస్ ఎస్ ఏ)810/సీ 3/ 201, డేట్ 28-05-2014 ఆఫ్ ఎస్పీడీ ఆర్వీఎం, హైదరాబాద్ పేరుతో నాటి స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఉషారాణి నుంచి ఉత్తర్వులు జారీఅయ్యాయి. అప్పర్ ప్రైమరీ/ అప్పర్ ప్రైమరీ సెక్షన్లు ఉండే హైస్కూల్లో పనిదినాల్లో రెండవ పూట మాత్రమే వీరి సేవలు వినియోగించుకోవాలని, ఇతర పనులు ముఖ్యంగా బోధన విధులు అప్పగించరాదని ఉషారాణి ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. కానీ, వీరు విధుల్లో చేరాక అందుకు పూర్తి భిన్నం గా ఉందని ఇన్స్ట్రక్టర్లు గగ్గోలు పెడుతున్నారు. కావాలనే విద్యాశాఖ అధికారులు పార్ట్ టైం టీచర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోతున్నారు. ఒకపూటకు అధికారక ఉత్తర్వులు ఇచ్చి రెండు పూటలా, పనిచేయాలని అనధికారక మౌలిక ఆదేశాలు ఇవ్వడం బాధాకరమని అన్నారు. కూటమి ప్రభుత్వం తాజా నిర్ణయం ఇన్స్ట్రక్టర్లకు శాపగతంగా పరిణమించింది జీతాల పెంపును డిమాండ్ చేస్తారని ప్రభుత్వము ముందే భావించి ఇలా రెండు పూటలా పనిచేయాలని మౌళికాదేశాలు జారీ చేసిందని వారు ఆరోపిస్తున్నారు. దీంతో ఇన్స్ట్రక్టర్లు పరిస్థితి "పెనంపై నుంచి పొయ్యిలో "పడినట్లు అయింది రెండు పూటలా పనిచేయాలని నోటి మాటతో ఆదేశాలు ఇవ్వడంపై ఇన్స్ట్రక్టర్లు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేస్తున్నారు ఇప్పటివరకు ఒక పూటకు ఇస్తున్న 17,500 రూపాయలను రెట్టింపు కనక చేసినట్లయితే రెండు పూటలా విధులు నిర్వహించేందుకు తమకు ఏ విధమైన అభ్యంతరం లేదని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇన్స్ట్రక్టర్ల మనోవేదనను అర్థం చేసుకొని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు దీనిపై పరిష్కారం చూపుతారని ఆశిస్తూ ఎదురుచూస్తున్నారు.

## ఉపాధ్యాయులకు పాఠం చెప్పే అవకాశం ఇవ్వాలి

ఏపీటిఎఫ్ క్యాలెండరు ఓపెనింగ్‌లో నాయకులు




**లక్క వరపు కోట, డిసెంబర్ 30 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు పిల్లలకు పాఠాలు చెప్పే అవకాశం ప్రభుత్వం కల్పించాలని లేని పోనీ అప్‌లు పెట్టి వాటి లో సమాచారం అప్ లోడ్ చేయండి అని చెప్పి టీచింగ్ కి వినియోగించ వలసిన సమయాన్ని వృధా చేస్తున్నారు అని ఏపీ టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు మంగళవారం ఎల్ కోట మండల కేంద్రం లో జరిగిన ఏపీ టి ఎఫ్ న్యూ ఇయర్ క్యాలెండరు ఆవిష్కరణ లో అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రశాంత వాతావరణం లో పిల్లలకు పాఠాలు చెప్పి మంచి రిజల్ట్స్ తెచ్చే అవకాశం అటువంటి వాతావరణం ప్రభుత్వం కల్పించాలని కాలాన్ని హరించే అప్ లు ద్వారా ఇటు ఉపాధ్యాయులు ఒత్తిడికి గురి అవుతున్నారు అని ఈ కారణం చేత టీచింగ్ పై శ్రద్ధ తగ్గే అవకాశం ఉంది ఆన్నారు అలాగే ఉపాధ్యాయులకి సంబందించిన అనేక సమస్యలు పెండింగ్ లో వున్నాయి అని వాటి పరిష్కారం కోసం స్టేట్ కమిటీ ద్వారా ప్రభుత్వం తో చర్చించి పరిష్కారం కోసం కృషి చేసేలా ప్రయత్నం చేయడం జరుగుతుంది అని అన్నారు ఆప్షనల్ హాలిడేస్ వ్యక్తి గతంగా కాకుండా స్కూల్ మొత్తానికి ఇచ్చేలా ప్రభుత్వ నిబంధనలు మార్చాలి అన్నారు విద్యా శక్తి ప్రోగ్రాం 4 నుంచి 5 గంటలకు మార్చడం అలాగే ప్రాథమిక పాఠశాల పూర్తి అయిన తరువాత సమావేశాలు నిర్వహించడం వంటి వాటి వలన ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు అని ఈ విషయాలు స్టేట్ కమిటీ కి విన్నవించడము జరిగింది అన్నారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు పెంట పల్లి వాసు ముమ్మన రమణ బంగారు ఉమా వేచలపు ఏరుకునాయుడు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ సోషల్ మీడియా సైనికులకు సలాం




**విజయనగరం టౌన్, 30 డిసెంబర్, మేజర్ న్యూస్ :** సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వం యొక్క అరాచకాలను ఎప్పటికప్పుడు చురుగ్గా ఉంటూ వైఎస్సార్‌సీపీ బలోపేతం కోసం కృషి చేస్తున్న ప్రతీ ఒక్క సోషల్ మీడియా సైనికుడుకి ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ప్రత్యేక కృతజ్ఞతలు చెపుతూ ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మన ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన సోషల్ మీడియా సైనికులతో పాటు సుదూర ప్రాంతాలైన ముంబై, చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్ తదితర నగరాలలోను, గల్ఫ్, ఇతర దేశాలలో ఉన్న వారు సైతం వివిధ ఉద్యోగాలు, పనులు చేసుకుంటూ ఎంతో బిజీగా వున్నా ఎల్లో మీడియా తప్పుడు ప్రచారాలును ఎప్పటికప్పుడు ఖండిస్తూ, వైఎస్సార్‌సీపీకి అండ దండలగా కీలక పాత్ర పోషించారన్నారు. సోషల్ మీడియా సైనికుల కృషి మరువలేనిదని,మీ సహకారాన్ని ఎప్పుడూ ఇలానే కొనసాగించాలని ఆయన ఆశించారు. విజయనగరం జిల్లా సోషల్ మీడియా సైనికులుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ జాతీయ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , పెద్దలు బొత్సా సత్యనారాయణ తో పాటు మేము అందరం అండగా ఉంటామని ఇదే స్ఫూర్తితో ఈ నూతన సంవత్సరంలో కూడా మరింత చురుగ్గా పని చేయాలని సూచించారు. నేడు వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటూ, రానున్న ఏడాదిలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుతూ ముందుగా ప్రతీ ఒక్కరికీ పేరు పేరున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పుష్పగిరి వేణుగోపాల స్వామిని దర్శించుకున్న

# జెడ్పీ చైర్ పర్సన్ చిన్న శ్రీను



**విజయనగరం టౌన్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జామి మండలం, అన్నమరాజుపేట గ్రామంలో కొలువైన శ్రీ పుష్పగిరి వేణుగోపాల స్వామి వారిని ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన చిన్న శ్రీను కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ నిర్వాహకులు, వేద పండితులు 'పూర్ణకుంభం'తో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఆయన పట్టు వస్త్రాలు సమర్పించి, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో చిన్న శ్రీనుతో పాటు ఆయన సతీమణి మజ్జి పుష్పాంజలి, అల్లుడు మరియు నెల్లిమర్ల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు ప్రదీప్ నాయుడు, కుమార్తె మరియు చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొన్నారు. కుటుంబ సభ్యులందరూ కలిసి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద పండితులు మజ్జి శ్రీనివాసరావు కుటుంబానికి ఆశీర్వచనాలు అందించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను మొండి బకాయిలను చెల్లించకుంటే ఆస్తుల జప్తు

– నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య హెచ్చరిక





**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 30: మేజర్ న్యూస్ :** నగర పరిధిలో ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులను, నీటి చార్జీలను తక్షణమే చెల్లించాలని లేని పక్షంలో ఆస్తులను జప్తు చేస్తామని కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేసారు. ఈమేరకు ఆయన ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది, అడ్మిన్ కార్యదర్శులు టీము లుగా ఏర్పడి అన్ని సచివాలయాల పరిధిలో బకాయి ఉన్న ఆస్తి పన్నులను, కులాయి చార్జీలను వసూలు చేసే ప్రక్రియలో నిమగ్నమయ్యారు. దీర్ఘకాల బకాయిలు ఉన్న ఆస్తులకు రెడ్ నోటీసులు జారీ చేస్తున్నారు. అలాగే నగర పరిధిలో ఉన్న దుకాణాల అద్దె బకాయిలను కూడా వసూలు చేసే ప్రక్రియను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని, అలాగే మొండిబకాయలు చెల్లించకపోతే తప్పనిసరిగా సంబంధిత వ్యక్తుల ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందని నోటీసుల్లో స్పష్టంగా చెప్తున్నామ న్నారు. కుళాయి కనెక్షన్ల బకాయిలను తక్షణమే చెల్లించకపోతే కుళాయి కనెక్షన్లను తొలగించి వేస్తామని స్పష్టం చేశారు.

# ఎన్ఎస్ఈ వార్షిక హైలైట్స్ 2025: మార్కెట్ క్యాపిటలైజేషన్

**- 469 లక్షల కోట్లకు చేరుకోగా, ఫండ్ మొబిలైజేషన్**

**- 19.17 లక్షల కోట్లను దాటింది**

**విశాఖపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఇ) 2025 క్యాలెండర్ సంవత్సరానికి సంబంధించిన తన వార్షిక ముఖ్యాంశాలను విడుదల చేసింది (డిసెంబర్ 19, 2025 వరకు నవీకరించబడిన డేటాతో). ప్రపంచ స్థూల-ఆర్థిక అస్థిరత కొనసాగుతున్నప్పటికీ, ఈ నివేదిక ఈక్విటీ మార్కెట్లు, మూలధన సమీకరణ, పెట్టుబడిదారుల పాల్గొనడం మరియు అంతర్జాతీయ కార్యకలాపాల్లో ఎన్ఎస్ఇ సాధించిన స్థిరమైన వృద్ధిని ప్రదర్శిస్తుంది. మార్కెట్ పనితీరు మరియు క్యాపిటలైజేషన్ నిఫ్టీ 50 ఇండెక్స్ డిసెంబర్ 31, 2024 న ఉన్న 23,645 స్థాయి నుండి 25,966 కు చేరుకుని, CY2025 లో 9.8% వృద్ధిని నమోదు చేసింది. అదే సమయంలో, ఎన్ఎస్ఇలో లిస్టైన కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ ?439 లక్షల కోట్ల నుంచి 469 లక్షల కోట్లకు పెరిగి, 6.8% వృద్ధిని ప్రతిబింబించింది. మార్కెట్ క్యాప్-టు-జిడిపి నిష్పత్తి 136% వద్ద స్థిరంగా కొనసాగుతూ, y-o-y స్థిరమైన ఆర్థిక ప్రాతిపదికను సూచించింది. నిధుల సమీకరణ మరియు ప్రాథమిక మార్కెట్లు ఈక్విటీ, డెట్ మరియు బిజినెస్ ట్రస్ట్ ద్వారా మొత్తం ఫండ్ సమీకరణ 19.17 లక్షల కోట్లకు చేరుకుని, 2024లోని 17.89 లక్షల కోట్లతో పోలిస్తే 7% వృద్ధి నమోదు చేసింది. మొత్తం ఈక్విటీ సమీకరణ ?4.12 లక్షల కోట్లుగా ఉంది. రుణ సమీకరణ 14.72 లక్షల కోట్లకు పెరిగి, 10% వృద్ధిని ప్రతిబింబించింది. ప్రాథమిక మార్కెట్లు బలంగా కొనసాగగా, 101 మెయిన్‌బోర్డ్ ఐపీఓలు కలిసి 1.71 లక్షల కోట్లను సమీకరించాయి. 112 ఎస్ఎంఈ ఐపీఓలు మొత్తం 5,589 కోట్లను సమీకరించాయి. మహారాష్ట్ర, ఢిల్లీ-ఎన్సిఆర్ మరియు కర్ణాటక రాష్ట్రాలు 2025లో ఐపీఓ కార్యకలాపాల్లో అగ్రస్థానాల్లో నిలిచాయి.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనం



**కొత్తూరు, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండల కేంద్రం కొత్తూరు లో వెలసిన వర ప్రసిద్ధి వెంకటేశ్వర రూపం శ్రీమన్నారాయణ ఉత్తర ద్వార దర్శనం భక్తులు కన్నులు పండుగ గా దర్శించుకొన్నారు. ఉదయం నాలుగు గంటలకే స్వామివారి దర్శనం కోసం దేవాలయం వద్ద బారులు తీరారు.కొత్తూరు పురవీధుల్లో వేకువ జామున ఉదయం నాలుగు గంటలకే స్వామి వారిని తిరువీధి నిర్వహించారు. స్వామి వారి ఊరేగింపు లో భక్తుల గోవిందనామస్మరణ మర్మోగిపోయింది. ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి వెంకట కృష్ణమాచార్యులు స్వామి వారికీ ధనుర్మాస ప్రత్యేక పూజలు చేసి అనంతరం స్వామివారి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండలంలో వివిధ గ్రామాల నుండి భక్తులు చలిగాలు లు లెక్క చేయకుండా దేవాలయం వద్దకు పెద్ద ఎత్తున చేరుకొన్నారు. దేవాలయం వద్ద ఎటువంటి అవాంచ నీయ సంఘటనలు తలెత్త కుండా కొత్తూరు యస్ ఐ కె వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో శ్రీ యస్ యస్ నేత పొగిరి రవి , ఆలయ కమిటీ సభ్యులు లోతుగెడ్డ తాతబాబు, గుడ్ల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలను విజయవంతం చేయాలి

**- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంజయ్‌కుమార్**




**కోటబొమ్మాళి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** జనవరి 4న విశాఖపట్నంలో నిర్వహించనున్న సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం కోటబొమ్మాళిలో ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని, కేంద్ర ప్రభుత్వ విధానాలను మహాసభలో ఎండగట్టాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకోవాలని, అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, 12 గంటల పని విధానం సరికాదన్నారు. ఈ మహాసభలకు 9 దేశాల నుంచి ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు మట్ట ఖగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. తేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు అల్లు మహాలక్ష్మి, శ్రామిక మహిళ కన్వీనర్ కె. నాగమణి, ఆశా వర్కర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళను నమ్మించి మోసం చేసిన కేసులో వ్యక్తి అరెస్టు



**పాతపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** పెళ్లి అనే పవిత్ర బంధాన్ని ముసుగుగా చేసుకొని మహిళ నమ్మకాన్ని చిదిమేసిన ఘటన పాతపట్నం మండలంలో కలకలం రేపింది. శోభ పంచాయతీ పరిధిలోని కొర్రమ్ గూడకు చెందిన ఓ యువతితో మూడు నెలల క్రితం పరిచయం పెంచుకున్న ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా, రాణిపేట పోస్టు, పెద్దకింగ గ్రామానికి చెందిన నీలాపు శామ్సన్ (ఎస్/ఓ సౌల, వయస్సు 24) ఆమెను వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చి నమ్మించాడు. నమ్మకం పేరుతో ఆమెకు దగ్గరై, వివాహ ఆశ చూపించి శారీరకంగా వాడుకున్నాడన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఇదే సమయంలో వివిధ అవసరాలంటూ ఆమె వద్ద నుంచి దశలవారీగా సుమారు రూ.1,70,000 నగదు తీసుకున్నాడు. అనంతరం పెళ్లి విషయాన్ని తప్పించుకుంటూ చివరకు వివాహం చేసుకోనని స్పష్టంగా చెప్పడంతో బాధితురాలి జీవితం అంధకారంలోకి నెట్టివేయబడింది. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పాతపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. పాతపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. సన్యాసినాయుడు నేతృత్వంలో పోలీసులు వేగవంతమైన దర్యాప్తు చేపట్టి ముద్దాయి నీలాపు శామ్సన్ను అరెస్ట్ చేశారు. నిందితుడిని జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. పెళ్లి హామీలతో మహిళల జీవితాలతో ఆడుకునే వారిని ఉపేక్షించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటన మహిళల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తు చేస్తోంది.

## డిగ్రీ విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం



**నరసన్నపేట, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గొట్టిపల్లి, యాతపేట గ్రామాలలో ప్రత్యేక ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవా తత్పరత కూడిన ఎన్ఎస్ఎస్ వచ్చే నెల 5వ తేదీ వరకు గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడతారని ప్రిన్సిపల్ లత అన్నారు. ప్రజల్లో మూఢవిశ్వాసాలపై, చైతన్య కార్యక్రమాలు, ప్రభుత్వ సేవలు అందుబాటు సర్వే కార్యక్రమాలు చేసి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఏర్పాటుకు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ అవ్వ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు గ్రామపంచాయతీ తరుపునందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మాజీ సర్పంచ్ నాగరాజు, షణ్ముఖ రెడ్డి, కుమార్ రెడ్డి, నానాజీ, ముఖ్య అతిథులుగా వచ్చి తమ మద్దతును తెలియజేశారు. అధ్యాపకులు శాంతి హేమ్, రవికుమార్, ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు ఢిల్లేశ్వర్ రావ్ నాగరాజు పాల్గొన్నారు. అనంతరము ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రెండు గ్రామాలలో వీధుల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రవి పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఘట్కా పోటీలకు హారిక...



**నరసన్నపేట, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పి ఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి టెంక హారిక జాతీయస్థాయి ఘట్కా పోటీలకు ఎంపికయింది. విద్యార్థి హారిక ఫిబ్రవరి మొదటి వారంలో పంజాబ్ లో నిర్వహించే జాతీయస్థాయి పోటీలలో పాల్గొనుంది. విద్యార్థి ప్రతిభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు, ఉపాధ్యాయులు టి రూపవతి, సాయి శ్రీనివాస్ శర్మ, ఎంవి రమణ, కె. గణపతి రావు అభినందించారు. హారిక ప్రయాణ ఖర్చులకు గాను స్థానిక వ్యాపారవేత్త ఉన్న రంగనాథ్ ఆర్థిక సహాయం అందించారు.

## వందరోజుల ప్రణాళిక అమలుపై ఎం.ఈ.ఓ సమీక్ష..



**నరసన్నపేట, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించారు. 10వ తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రణాళిక అమలు, విద్యార్థుల విద్యా ప్రగతి, అదనపు తరగతుల నిర్వహణపై ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒకలా రత్నమాల, ఉపాధ్యాయులు కింజరాపు లక్ష్మణరావు, ఉపాధ్యాయ బృందము ఈ సమీక్షలో పాల్గొన్నారు. మెరుగైన ఫలితాలు సాధనకు ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేయాలని, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ చూపాలని ఎంఈఓ ఉపాధ్యాయులను సూచించారు.

# అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సుందరపు సతీష్



మునగపాక, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:మండలంలో పాటిపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సోదరుడు, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కన్వీనర్, సుందరపు సతీష్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,పాటిపల్లి జనసేన పార్టీ నాయకుడు ఆడారి గోవిందరావు మిత్ర బృందం సుందరపు సతీష్ ను సాదరంగా ఆహ్వానించి, చిరు సత్కారం చేసి, తీర్థ ప్రసాదములు అందజేశారు, ఈ సందర్భంగా గిరి ప్రదర్శన, అనంతరం అన్న సమారాధన ఏర్పాటు చేశారు, మునగపాక వారి అన్నమయ్య సంకీర్తనలు భక్తులను ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు ఆడారి గోవిందరావు, కూటమి నాయకులు టెక్కలి పరశురాం, దొడ్డి శ్రీనివాసరావు, కొయిలాడ జగదీష్,ఆడారి సీతారాం, మొల్లేటి బోగేష్, గొల్లవిల్లి సత్యనారాయణ, ఆడారి భాస్కరరావు,బీసెట్టి లక్ష్మణరావు, అనకాపల్లి ఆవకాలవ సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు, ఆడారి ట్రాక్టర్ గణేష్, కాండ్రేగుల సంజీవరావు స్వామి, వెలగా కోటి,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# డిసెంబర్ 31 పోలీసు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**– త్రాగి వాహనాలు నడిపితే 10 వేలు జరిమానా కేసు నమోదు.. – ఏడు టీములతో పటిష్ట పోలీసు నిఘా – ఎన్ సి పి ఆర్ కెమెరాలతో పట్టణంలో కేసుల నమోదు**

**: డీఎస్పీ శ్రీనివాసరావు హెచ్చరిక**



నర్సీపట్నం, డిసెంబరు 30, మేజర్‌న్యూస్: నర్సీపట్నం డివిజన్ ప్రజలకు నాయకులకు అధికారులకు డిఎస్పి శ్రీనివాసరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ సంతోషంగా ఆనందంగా ఉండాలని కోరారు .డిసెంబర్ 31 బుధవారం నర్సీపట్నం పట్టణంలో ఏడు పోలీసులు టీములతో భారీ పోలీసు నిఘా ఏర్పాటు చేశామని నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు. నూతన సంవత్సరం పేరుతో సంవత్సరం ఆఖరు పేరు చెప్పి ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా యువత మద్యం త్రాగి అల్లరి చేస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు బుక్ చేసి పదివేలు ఫైన్ తో పాటు మూడు రోజులు స్టేషన్లోనే ఉంచి కేసు నమోదు చేస్తామని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. పోలీస్ పర్మిషన్ లేకుండా డిజె సౌండ్ ల ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. వైన్ షాపుల దగ్గర కూడా మెగా ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎలాంటి కార్యక్రమాలైనా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉదయం నుంచి వాహనాల చెకింగ్ ఉంటుందని. యువత త్రిబుల్ రైడింగ్ రేష్ డ్రైవింగ్. మద్యం సేవించి వాహనాలు నడిపిన. సైలెన్సర్స్ తొలగించి వాహనం నడిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్దబొడ్డుపల్లి.. ఆర్టీసీ కాంప్లెక్స్. అబిడ్ సెంటర్ .బలిఘట్టం శివపురం పినారిపాలెం .ప్రాంతాలలో ఏ ఎన్ పి ఆర్ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకున్న కర్రి సాయికృష్ణ



మునగపాక, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్: మండలంలో నాగులపల్లి గ్రామంలో పాటిమీద ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటుచేసిన ఆలయ కమిటీ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, సూరిశెట్టి శివాజీ, స్వామివార్లను దర్శించుకున్నారు, ఆలయ ధర్మకర్త దాడి ప్రకాష్, కృష్ణవేణి దంపతులు, డాక్టర్ కె వి సుబ్రహ్మణ్యం , టెక్కలి వెంకట్ లక్ష్మి , కుటుంబ సభ్యుల సహకారంతో ఉదయం స్వామివారిని గ్రామ పురవీధుల్లో, కోలాటం, సంకీర్తనలతో ఊరేగించి, అనంతరం భక్తులచే పాలాభిషేకం నిర్వహించారు, అనంతరం జిల్లాస్థాయి హరి భజన పోటీలు ఏర్పాటు చేశారు, అలాగే భక్తులకు తీర్థ ప్రసాదములు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో బీశెట్టి భాస్కరరావు, కర్రి వాసు, బొడ్డెడ బలరాం, మల్ల గోవిందరావు, పోలమర శెట్టి పావని గణేష్, మల్ల రామ ప్రభు, పెంటకోట సాజా, మల్ల చినబాబు, కాండ్రేగుల ఈశ్వరరావు, మల్ల పారుపల్లి నాయుడు,, కాదులూరి శంకర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్లో న్యూ ఇయర్ వేడుకలు




అనకాపల్లి/ మునగపాక, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:స్థానిక పుడ్ పేట హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్లో కరస్పాండెంట్ శేశెట్టి గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిట్టి పొట్టి చిన్నారులు గ్రీటింగ్ కార్డ్స్ ను ఒకరికి ఒకరు పంచుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకొని, గాలిలోనికి బెలూన్స్ ఎగరవేస్తూ నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలోని వెలుగులు నింపాలని, ప్రతి విద్యార్థి మంచి పౌరులుగా ఎదగాలని ప్రిన్సిపల్ సునీత విద్యార్థులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు విశ్రాంత నీటిపారుదల శాఖ ఏఈ మల్ల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులు పై ఆక్రమణ లు నిలుపుదల చేయండి

**- తహసీల్దార్ వై జోగారావు ఆదేశం**

**- కొత్తూరు పోలీసులకు లెటర్ పెట్టిన తహసీల్దార్**

కొత్తూరు, డిసెంబరు 30, మేజర్‌న్యూస్: కొత్తూరు మండలం మెట్టూరు బిట్ వన్ వంశధార కేనాల్ పై ఆక్రమణ లు, కట్టడాలు నిలుపుదల చేయాలని కొత్తూరు తహసీల్దార్ వై జోగారావు ఆదేశించారు. ఈ స్థలం పై ఆక్రమణలు, అక్రమ కట్టడాలు నిలుపుదల చెయాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై తహసీల్దార్ ఈ విధంగా అన్నారు. హైకోర్టు తుది ఉత్తర్వులు వచ్చేవరకు కట్టడాలు నిలుపుదల చర్యలు తీసుకోవాలని కొత్తూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కు వ్రాతపూర్వకంగా తెలియ జేసినట్లు ఆయన వెల్లడించారు. హైకోర్టు ఉత్తర్వులు అమలు చెయాల్సి ఉందన్నారు. తహసీల్దార్ గ్రీవెన్స్ లో మెట్టూరు బిట్ వన్ కు చెందిన బూర్లె శ్రీనివాసరావు పిర్యాదు చేశారు.

# కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీకి సిద్ధం



రావికమతం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్: కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తాసిల్దార్ అంబేద్కర్ తెలిపారు. జనవరి 2న రాజముద్ర తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు మండలంలో పంపిణీ ప్రారంభిస్తామన్నారు. మొదటి విడత రీ సర్వే పూర్తయిన 19 రెవెన్యూ గ్రామాలకు చెందిన10 వేల 87 పుస్తకాలు తాసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నాయని చెప్పారు. గ్రామాల వారిగా వీటిని విభజిస్తున్నామన్నారు. గ్రామ సభ నిర్వహించి పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ రోజున గ్రామసభ నిర్వహించేది దండోర ద్వారా తెలుపుతామని చెప్పారు.

# శాంతి భద్రతలకు ప్రజల సహకరిస్తే

**– సంతోషాల మధ్య న్యూ ఇయర్ వేడుకలు జరుపుకుందాం**

**: సీఐ మల్లికార్జునరావు**



పరవాడ, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్: డిసెంబర్ 31 రాత్రి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా పరవాడ మండలంలోని అన్ని ప్రాంతాలు మరియు గ్రామాలపై ప్రత్యేక దృష్టితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ మల్లికార్జునరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలం అంతటా, అలాగే హైవేలు మరియు ప్రధాన రహదారులపై భారీ పోలీస్ మూమెంట్ ఉంటుందని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పూర్తిస్థాయి పోలీస్ బందోబస్తు అమలు చేశామని తెలిపారు. పోలీస్ సిబ్బంది విధుల్లో ఉండగా, పెట్రోలింగ్ టీములు డిసెంబర్ 31 రాత్రి అంతా తిరుగుతాయి. హైవేలు మరియు ప్రధాన రహదారులపై ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా అధిక వేగంతో లేదా నిర్లక్ష్యంగా వాహనాలు నడపకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటున్నాము. ముఖ్యంగా మోటార్ సైకిళ్లు మరియు ఇతర వాహనాలను నిర్లక్ష్యంగా లేదా ప్రమాదకరంగా నడిపే యువతపై, అలాగే తాగి వాహనాలు నడిపే డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేకమైన ప్రత్యక్ష నిఘా కొనసాగుతుంది. ఇటువంటి ఉల్లంఘనలకు పాల్పడితే సంబంధిత వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, తాగి వాహనాలు నడిపిన వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుంది. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే యువతపై మరింత కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఈ సమయంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలు, రోడ్లపై న్యూసెన్స్ సృష్టించడం లేదా ఏవైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. అలాగే, పోలీస్ అనుమతి లేకుండా ఎటువంటి ఈవెంట్లు లేదా కార్యక్రమాలు నిర్వహించరాదు. అనుమతి లేకుండా ఈవెంట్లు నిర్వహించి, అక్కడ శాంతిభద్రతల సమస్యలు తలెత్తినట్లయితే, నిర్వాహకులపై పూర్తి బాధ్యత విధించి కఠిన చర్యలు తీసు కొంటాము. న్యూ ఇయర్‌ను ప్రజలందరూ శాంతియుతంగా, బాధ్యతతో, ఆనందంగా జరుపుకోవాలని పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. తమ సెలబ్రేషన్స్ వల్ల ఇతరులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరుతున్నామన్నారు.

## రెండు బైకులు ఢీ.. ఇద్దరికి గాయాలు



**దుంబ్రిగుడ, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలోని అరకు – పాడేరు జాతీయ రహదారిలోని జైపూర్ కూడలిలో రెండు బైకులు ఢీ కొన్నాయి. ఈ సంఘనటలో ఇద్దరికి గాయాలయ్యాయి. దుంబ్రిగుడ మండలం గుంటగన్నెల, గేదలబందకు చెందిన ద్విచక్ర వాహనదారులు అరకులోయవైపు వెళ్తున్నారు. పక్కపక్కన ఢీ కొట్టడంతో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో 108 అంబులెన్స్ క్షతగాత్రులను అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

## ఇసుకలపేట గ్రామానికి తారురోడ్డు నిర్మాణం

### – హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు



**ఆమదాలవలస, డిశంబర్ 30, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం తొగరాం గ్రామ పంచాయతీ ఇసుకలపేట గ్రామానికి తారురోడ్డు నిర్మాణం పూర్తికావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తొగరాం–కొత్తవలస ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి గ్రామానికి నేరుగా సుమారు మూడు కిలోమీటర్ల పరిదిలో గల రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో ప్రయాణానికి ఇబ్బందులు లేవని పలువురు అంటున్నారు. గడిచిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇసుకలపేట గ్రామానికి తారురోడ్డు వేయడం జరుగుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసి ఛైర్మన్ కూన రవికుమార్ హామీ ఇవ్వడంతో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర కళింగ కార్పోరేషన్ తమ్మినేని చంద్రశేఖర్ చొరవతో ఈ తారురోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఏపీఆర్‌ఆర్‌పీ గ్రాంట్‌తో రూ. 73 లక్షల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణం చేశారు. ఎంతోకాలంగా ఈ గ్రామానికి తారురోడ్డు లేకపోవడంతో గ్రామస్థులు పట్టణాలకు చేరుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారు. రోడ్డు నిర్మాణం చిరకాల స్వప్నంగా మిగిలిపోతుందనే భయంతో ఉన్న గ్రామస్థులకు కూటమి ప్రభుత్వం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. దీంతో గ్రామస్థులు కూటమి నాయకులకు దన్యవాదాలు తెలియజేశారు.

## కేంద్ర విద్యాశాఖ ఉన్నతాధికారి విస్తృత తనిఖీలు



**అరకులోయ, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** గిరిజన ప్రాంతంలోని పాఠశాలలు, కళాశాలలను న్యూఢిల్లీ ఐ ఎస్ ఎస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ స్టాటిక్స్ డాక్టర్ కె.పి.పంకజ్ శ్రేయస్కర్ మంగళవారం విస్తృతంగా తనిఖీలు చేశారు.రాష్ట్ర సాంకేతిక విభాగం అధికారులు,మధ్యాహ్న భోజన పథకం సంచాలకులను వెంటబెట్టుకుని అనంతగిరి, అరకులోయ మండలాలకు చెందిన పలు పాఠశాలలు, కళాశాలలను ఆయన తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. పాఠశాలలు,కళాశాలల్లో ఉపాధ్యాయులు,అధ్యాపకుల విద్యా బోధన, విద్యార్థుల విద్యాభ్యాసం పై కేంద్ర విద్యా శాఖ ఉన్నతాధికారి ఆరా తీశారు.అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న తీరుతెన్నులను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఆర్జెడి జోన్ వన్ ఉన్నతాధికారి విజయ భాస్కర్,అల్లూరి సీతారామరాజు జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చెల్లయ్య,మండల విద్యాశాఖ అధికారులు వంతల. త్రినాధరావు,పి.భారతి రత్నం, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ రావు,మండల సిఆర్పిలు వాసుదేవ్,రమేష్, శ్యాంసుందర్,బలరాం,పద్మ మేరీ(మాణిక్యం) తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఉత్తర ద్వార దర్శనాలు



**ఆమదాలవలస, డిశంబర్ 30, మేజర్‌న్యూస్:** ముక్కోటి ఏకాదశి సందర్బంగా ఆమదాలవలస పట్టణంలో ఉన్న వైష్టవ ఆలయాలు మంగళవారం భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలో ఉన్న శ్రీ సత్యన్నారాయణస్వామి, లక్ష్మీనారాయణస్వామి, వెంకటేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో ఉదయం నుంచే కిక్కిరిశాయి. తెల్లవారుజామునుంచే భక్తులు ఆలయానికి చేరుకుని ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారి దర్శనాలు పూర్తి చేశారు. ఆమదాలవలస పట్టణంలో గల శ్రీ లక్ష్మీనారాయస్వామి ఆలయంలో ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి మాజీ ఎంపీపీ కూన ప్రమీల స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామివారికి అభిషేకాలు, పుష్పాలంకరణ సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీతావిద్యాసాగర్ పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్డులో ప్రమాదాల నివారణకు చర్యలు

### : డి.ఎస్.పి



**అరకులోయ, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రధాన ఘాట్ రోడ్డులో ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకున్నట్లు పాడేరు సబ్ డివిజనల్ పోలీసు అధికారి (డి.ఎస్.పి)ఆర్.ఆర్.వి.ఎస్ అభిషేక్ తెలిపారు.గ్రే హేండ్స్ లో శిక్షణ పొంది తొలిసారిగా పాడేరు డి.ఎస్.పి గా బాధ్యతలు స్వీకరించిన ఆయన మొట్టమొదటిసారిగా అరకులోయను మంగళవారం సందర్శించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్ధర్ ఆదేశాల మేరకు ఆయన ఘాట్ రోడ్డు పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పాడేరు నూతన డి.ఎస్.పి.ఆర్.ఆర్.వి.ఎస్ అభిషేక్ మాట్లాడుతూ అరకు లోయ ఘాట్ రోడ్డులో తరచూ జరుగుతున్న ప్రమాదాలను కట్టడి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఈ మార్గంలో వాహనచోదకులు రేయింబవళు సురక్షితంగా ప్రయాణించి గమ్యం చేరే విధంగా చర్యలు తీసుకున్నట్టు ఆయన చెప్పారు.ఘాట్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిట్టగోడలకు తెల్ల రంగులు వేయించామని,అదేవిధంగా తాము గుర్తించిన ముఖ్యమైన ప్రదేశాల్లో రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.ప్రధానమైన మలుపుల వద్ద క్యాటసన్ ఏర్పాటు చేసి వాహన చోదకులను అప్రమత్తం చేశామన్నారు.రాత్రి వేళల్లో, వేకువ జామున ఘాట్ రోడ్డును పొగ మంచు కమ్మేస్తుండడంతో ప్రయాణం కష్టతరంగా మారిందని,ఈ మేరకు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణించాలని ప్రయాణికులను కోరుతూ విస్తృతస్థాయిలో ప్రచారం చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఎదురుగా వచ్చే వాహనాలు దట్టంగా కురుస్తున్న పొగ మంచు కారణంగా కనిపించవని,దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. మునుపెన్నడూ లేని విధంగా ఆంధ్రా ఊటీ అందాల అరకు లోయను సందర్శించేందుకు పర్యాటకులు తరలిరావడంతో ఘాట్ రోడ్డులో రద్దీ ఏర్పడిందని,ఈ నేపథ్యంలో ప్రయాణికులు,పర్యాటకులకు పోలీస్ శాఖ కొన్ని ఆంక్షలు విధించక తప్పలేదని ఆయన పేర్కొన్నారు.పర్యాటకులు, ప్రయాణికుల సౌకర్యార్థం సుంకరమెట్ట సమీపంలోని కాఫీ తోటల ఉడెన్ బ్రిడ్జి ప్రవేశ వేళల్లో మార్పు చేర్పులు చేశామని,అదేవిధంగా వన్ వే సిస్టంను అమలులోకి తీసుకువచ్చామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్ధర్ సూచనల మేరకు పలు చర్యలు తీసుకోవడంతో స్థానికులు, పర్యాటకులు,ప్రయాణికులకు కొంతమేర ఇబ్బందులు తొలగిపోయినట్టు పాడేరు డి.ఎస్.పి.ఆర్.ఆర్.వి.ఎస్ అభిషేక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి,స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.గోపాలరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 30, 31, 1 తేదీలన మద్యం షాపులు బందు చేయాలంటూ

### - జిల్లా ఎక్ఛేంజ్ అధికారి సుధీరుకు వినత పత్రం అందజేత



**అచ్చుతాపురం, డీసంబర్ 30, మేజర్‌న్యూస్:** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం.ఐద్వా. అనకాపల్లి జిల్లా కమిటీ ఏపీ . జిల్లా ఎక్సైజ్ ప్రొబేషన్ సుధీర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనకాపల్లి జిల్లా డిసెంబర్ 30 31 జనవరి ఒకటో తేదీల్లో మద్యం షాపులు విక్రయాలు ఆపించి. మద్యం షాపులు మూగించే విధంగా సంబంధిత అధికారులు .ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ తేదీలో మద్యం సేవించడం వలన నూతన సంవత్సరం ఆనందంగా గడిపే అవకాశాలను కోల్పోతారు. మద్యం సేవించి వాహనాలను సక్రమంగా నడపకపోవడం వీధుల్లో ఇంటిముందు రంగవల్లులు వేసుకున్నా మహిళలు ఆనందానికి అంతరాయం కలిగించడం మహిళలపై లైంగికంగా దురుసుగా ప్రవర్తించడం వంటి అనర్థాలు జరిగే అవకాశం ఏర్పడకుండా ఉండేందుకు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు మద్య విక్రయాలు ఆపించి మద్యం షాపులు మూయించడం మద్యపానం నియంత్రించడం వంటి చర్యలను అధికారులు ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి.మాణిక్యం సెక్రటరీ డిడి వరలక్ష్మి. జాయింట్ సెక్రెటరీ ఆర్ లక్ష్మి. జిల్లా జాయింట్ సెక్రెటరీఅన్నపూర్ణ. జాయింట్ సెక్రెటరీ బంగారమ్మ. పాల్గొన్నారు.

## మోడల్ సోలార్ గ్రామముగా బయ్యవరం గ్రామం

### – ఎ.పి.ఇ.పి.డి.సి.యల్. పర్యవేక్షక ఇంజనీర్ జి.ప్రసాద్

**అనకాపల్లి ప్రతినిధి, డిశంబరు 30, మేజర్‌న్యూస్:** 223 కె డబ్ల్యు పి పునరుత్పాదక శక్తి సామర్థ్యంతో నిలిచిన బయ్యవరం గ్రామమును సోలార్ మోడల్ గ్రామముగా జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ప్రకటించినట్లు ఎ.పి.ఇ.పి.డి.సి.యల్. పర్యవేక్షక ఇంజనీర్ జి.ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంలో భాగముగా అయిదు వేల జనాభా కలిగిన గ్రామలలో ఎంపిక చేసిన 5 గ్రామాలకు పునరుత్పాదక శక్తి సామర్థ్యమునకు పోటి నిర్వహించుట జరిగినదని, ఈ పోటి తే.01.06.2025 ది నుండి ప్రారంభమై తే.30.11.2025 ది వరకు పూర్తి అయినట్లు తెలిపారు. పోటి పూర్తి అయిన తరువాత అన్ని గ్రామలకంటే, 223Kwp పునరుత్పాదక శక్తి సామర్థ్యంతో మొదటి స్థానంలో నిలిచిన బయ్యవరం గ్రామమును సోలార్ మోడల్ గ్రామముగా జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టరు గారు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. సోలార్ మోడల్ గ్రామముగా ఎంపిక అయినందుకుగాను బయ్యవరం గ్రామములో కోటి రూపాయల విలువ కలిగిన వివిధ సోలార్ ప్రాజెక్ట్ పనులు, ఎన్ ఎర్ ఇడిసిఎపి (NREDCAP) సంస్థ అధ్వర్యములో చేపట్టనున్నారని తెలియజేసారు.

# పట్టణ పోలీస్ స్టేషన్లో డిఎస్పి శ్రీనివాసరావు వార్షిక తనిఖీలు

**– ట్రాఫిక్ నిబంధనలు పటిష్ట పోలీస్ సింగ్ అమలు పరచాలని డి.ఎస్.పి ఆదేశం**





**నర్సీపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్లో డిఎస్పి శ్రీనివాసరావు వార్షిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులు పరిశీలన చేసి సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడుతూ సిబ్బంది పనితీరుపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం క్రైమ్ రేట్ బాగా తగ్గిందని గత సంవత్సరం 419 కేసులు నమోదు చేయబడ్డాయని ఈ సంవత్సరం 192 కేసులు నమోదు కాబడ్డాయని డిఎస్పి తెలిపారు. గంజాయి పై ఉక్కు పాదం మోపుతున్నామని అలాగే రౌడీయిజంపై కూడా ఉక్కు పాదం మోపుతున్నామని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎలాంటి వారిని అయినా ఉపేక్షించేది లేదని కఠినంగా వ్యవహరించవలసి వస్తుందని హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండడానికి పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. ర్యాలీలు నిర్వహించడం కాలేజీలు స్కూలులో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు బాగా సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. పోలీస్ సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ పోలీస్ వ్యవస్థకు చెడ్డ పేరు తీసుకురావద్దని సిబ్బందికి తెలిపారు. ట్రాఫిక్ ను పూర్తిగా కంట్రోల్ చేయాలని ప్రజలకు ఇబ్బంది కలగకడా చూడాలని తెలిపారు. గంజాయి నిర్మూలన కోసం చెక్ పోస్ట్ ల పెట్టామని డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని కొత్త ప్రదేశాలను గుర్తించి గంజాయి నిర్మూలనకు ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్కే గఫూర్. ఎస్సైలు రమేష్. ఉమామహేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భగవద్గీత పుస్తకాలు పంపిణీ



**అచ్యుతాపురం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలో పలు గ్రామాలలో మంగళవారం భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేశారు. దోప్పెర్ల సర్పంచ్ కోరుప్రోలు చిన్నారావు ఆర్థిక సహకారంతో ఉచితంగా భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పుస్తకాలు ఉచితంగా లేదా కొనుక్కొని తీసుకోవడమే కాకుండా ప్రతి ఒక్కరూ రోజుకు ఒక అధ్యాయం చదవాలన్నారు. సానుకూల మార్పుగా వికసించే జ్ఞాన విత్తనాలను నాటడం గురించి, గీతను నేర్చుకోవడం వల్ల మానసిక శ్రేయస్సు, విద్యా పనితీరు మరియు సామాజిక ప్రవర్తనలో మెరుగుదలలు లభిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ భక్తుడు మళ్లీ కాశీరావు, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యకర్త చింతకాయల రాజు, ద్వారపరెడ్డి బాబి, కూండ్రపు నాయుడు బాబు, రెడ్డి చిరంజీవి, అయ్యప్ప స్వామి ఆలయ అర్చకులు శర్మ, ప్రగడ చిన్ననాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ట్రాక్టర్ ను ప్రారంభించిన సర్పంచ్ శిరీష




**నర్సీపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర ,స్వచ్ఛ్ ఆంధ్ర లో భాగంగా మాకవరపాలెం గ్రామపంచాయతీకి మంజూరు అయిన ట్రాక్టర్ ను సర్పంచ్ అల్లంపల్లి శిరీష జండా ఊపి ప్రారంభించారు. ఈ ట్రాక్టర్ 12 వార్డులలో తిరుగుతూ ఇంటింటా చెత్త సేకరణ చేస్తారు. కావున గ్రామ ప్రజలు చెత్తను ఎక్కడికక్కడ వెయ్యకుండా రోజు తప్పి రోజు వస్తున్న ట్రాక్టర్ లోనే చెత్త వెయ్యాలని, ఆ విధంగా స్వచ్ఛ గ్రామ సంకల్పానికి గ్రామ ప్రజలు సహకరించాలి అని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ ,సచివాలయసిబ్బంది , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఘనంగా లయన్స్ క్లబ్ నవ్య ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదిన వేడుకలు




**నర్సీపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ నవ్య నర్సీపట్నం ఆధ్వర్యంలో అధ్యక్షులు కర్రి రాంగోపాల్ అధ్యక్షతన పెద్ద బొడ్డేపల్లి (ఆర్.సి.ఎం) చర్చి ఆవరణలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏ.పీ సింగ్ పుట్టినరోజు సందర్భంగా వందమంది నిరుపేదలకు (లయన్ రామ్ గోపాల్ గారు, లయన్ జమీల్ గారు, లయన్ బేతిరెడ్డి విజయ్ కుమార్ గారు, లయన్ శంకర్ లాల్ వారి ఆర్థిక సహాయంతో) చీరలు మరియు దుప్పట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రీజనల్ చైర్ పర్సన్ సిహెచ్ ఇందిరా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పుట్టినరోజు సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఈ రోజు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ బేతిరెడ్డి విజయకుమార్, క్లబ్ సభ్యులు వికాస్ సతీష్ , శంకర్ లాల్, ఊడి అప్పారావు, అల్లూరి శ్రీరామ రాజ్, ప్రభాకర్ , హర్షవర్ధన్, విజయ కుమారి, గిరి ప్రసాద్ , దాహి సింగ్, ఆర్.సి.యం చర్చి ఫాదర్ రత్నాకర్ ఈ కార్యక్రమాన్ని నడిపించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం వచ్చిన వారందరికీ స్వీట్స్ పంచడం జరిగింది.

# వెంకన్న అవతారంలో వాసవి మాత



**అనకాపల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘం (రి) దేవస్థానంలో పుష్య మాస శుద్ధ ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ జనార్ధన స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనం మంగళవారం భక్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి కలియుగ వెంకటేశ్వర స్వామి రూపంలో ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పుప్పల రవిరామ్ జవహర్, కార్యదర్శి. శ్రీధరాల సోమరాజు, కోశాధికారి. కడిమి శెట్టి అచ్యుతరామయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి మాణిక్యం, కమిటీ సభ్యులు భక్తులు దగ్గర పాల్గొన్నారు.

# అల్లూరి స్మారక జ్యోతికి స్వాగతం పలికిన నర్సీపట్నం ఉద్యమ నాయకులు



**నర్సీపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** సిఐటియు అఖిలభారత మహాసభలో విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరుగుతున్న మహాసభలకు కృష్ణ దేవి పేట అల్లూరి సీతారామరాజు పార్కునుండి స్మారక జ్యోతి తీసుకొచ్చిన సిఐటియు నాయకులు ముఠా కార్మికులు రెడ్ షర్ట్ వాలంటరీలు,అంగన్వాడి, మున్సిపాలిటీ, ముఠా, మధ్యాహ్నం భోజనం కార్మికులు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు సిఐటియు నాయకులు ఈ రెల్లి చిరంజీవి మాట్లాడుతూ వైజాగ్ లో జరుగుతున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభలో జయప్రదం చేయాలని జనవరి 4న జరిగే బహిరంగ సభకు కార్మికులంతా రావాలని పిలుపునిచ్చారు మరియు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోట్స్ ను రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు సామ్రాజ్యం, రమణమ్మ, కృష్ణవేణి,ముఠా, సాంబ, రాము, మున్సిపల్ వర్కర్ నాయకులు, బాబురావు,ప్రసాదు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పూర్తైన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**దేవరాపల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి మండలంలో రీ సర్వే పూర్తైన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాస్ బుక్స్ పంపిణీకి షెడ్యూల్ ఖరారైందని తహసీల్దార్ పి. లక్ష్మీదేవి మంగళవారం విలేకరులకు తెలిపారు. జనవరి 2 నుంచి 9 వరకు సంబంధిత గ్రామ సచివాలయాల్లో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించి రైతులకు కొత్త పాస్ బుక్స్ అందజేస్తామని తహసీల్దార్ లక్ష్మీదేవి తెలిపారు. రైతులు నిర్ణీత తేదీల్లో గ్రామ సచివాలయాలకు హాజరై పత్రాలను స్వీకరించాలని ఆమె సూచించారు.

# శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే బండారు



**దేవరాపల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి తిరుపతిలోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా శ్రీవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికీ ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# హెటిరో క్యాంపస్ ఇంటర్వ్యూలో ఆదిత్య విద్యార్థులు ఎంపిక..



**శ్రీకాకుళం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** హెటిరో క్యాంపస్ ఇంటర్వ్యూ లలో 38 మంది కాకినాడ ఆదిత్య డిగ్రీ కొ- ఎడ్ విద్యార్థుల ఎంపిక. స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డులో గల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల కొ ఎడ్ క్యాంపస్ లో ప్రముఖ ఫార్మాకంపెనీ హెటిరో డ్రగ్స్ క్యాంపస్ ఇంటర్వ్యూ లను నిర్వహించింది. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూ లో తమ కళాశాల విద్యార్థులు 38 మంది ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యన్ వి వేణుగోపాల్ తెలిపారు. డిగ్రీలో చివరి సంవత్సరం ఉంటుండగానే ఈ ఉద్యోగ అవకాశాలు లభించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యన్ వి వేణుగోపాల్ మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల క్యాంపస్ ఇంటర్వ్యూ లకు మారుపేరని విద్యార్థులకు ప్రముఖ బహుళ జాతి సంస్థల ద్వారా క్యాంపస్ ఇంటర్వ్యూ లను నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామనీ ప్రతీ విద్యార్థికి డిగ్రీతోపాటు ఉద్యోగం కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామనీ తెలిపారు. అదేవిధంగా ప్రముఖ ఫార్మాకంపెనీ హెటిరో డ్రగ్స్ను నిర్వహించిన ఈ క్యాంపస్ ఇంటర్వ్యూ లో 38 విద్యార్థులు ఎంపికవడం పట్ల హర్షం తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 2.76 వార్షిక వేతనం లభిస్తుందనీ తెలిపారు అనంతరం ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రెటరీ శ్రీమతి డా. ఎన్ సుగుణా రెడ్డి మాట్లాడుతూ, తమ డిగ్రీ కళాశాల లో డిగ్రీ విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామనీ, అంతే గాక తమ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం నుండే క్యాంపస్ ఇంటర్వ్యూ లకు అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నామనీ , తద్వారా వారు వివిధ క్యాంపస్ ఇంటర్వ్యూ ల లో ఎంపిక కాగలుగుతున్నారనీ తెలిపారు . ప్రముఖ ఫార్మా సంస్థ హెటిరో కంపెనీలో 38 మంది ఎంపిక అవడం హర్షనీయమని తెలిపారు. అనంతరం ఉద్యోగం సాధించిన విద్యార్థులను చైర్మన్ శ్రీ ఎన్ శేషారెడ్డి , అకడమిక్ డైరెక్టర్ బి వి యల్ నాయుడు,మరియు డైరెక్టర్ బి ఎస్ చక్రవర్తి అభినందించారు.

# సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న రెడ్డి శాంతి



**పాతపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి. విశాఖపట్నంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్న రెడ్డి శాంతి, స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ:"ముక్కోటి ఏకాదశి అత్యంత పవిత్రమైన రోజు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని నరసింహ స్వామిని ప్రార్థించాను,"అని అన్నారు.

# గ్రామస్థాయిలో టీడీపీ బలోపేతం

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం**

**- నియోజకవర్గ పార్టీ సమావేశంలో ఎమ్మెల్యే కూన రవికుమార్**



**ఆమదాలవలస, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** గ్రామస్థాయిలో టీడీపీని బలోపేతం చేస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. ఆమదాలవలస పట్టణంలో శారదా కళ్యాణ మండపంలో మంగళవారం టీడీపీ నియోకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. అనంతరం టీడీపీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన మొదలవలస రమేష్‌కు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, గ్రామాల్లో అభివృద్ధిని విస్తరించినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేసినట్లు తెలిపారు. ఫించన్ పెంపుదల చేసి పేదలకు తగు న్యాయం చేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుకి దక్కుతుందన్నారు. గత వైసీసీ ప్రభుత్వ హయాంలో ఫించన్ అరకొరగా పెంచి ప్రజలను నిలువుగా జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేశారని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలను ప్రజలకు అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. అందుకే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పంచాయతీల్లో విజయం సాధించాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి, ప్రజల్లోకి నేరుగా వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమాన్ని, అభివృద్ధిని వివరించాలన్నారు. అందరి కృషితో గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో 35 వేల మెజార్టీ భారీస్థాయిలో ఎన్నడూ లేనివిధంగా తీర్పును అందించారని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో గ్రామాల్లో పార్టీ కోసం పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో శతశాతం విజయం సాధించాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, యువతకు ఉద్యోగవకాశాల కోసం థర్మల్ క్రిటికల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తుంటే కొందరు వ్యక్తులు లేనిపోని దుష్ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఇటువంటి అబద్ధపు మాటలను గిరజనులు నమ్మరాదని హితవు పలికారు. పవర్‌ప్లాంట్ నిర్మాణం వలన పరిశ్రమల స్థాపనకు అవకాశం కలుగుతుందన్నారు. సరుబుజ్జిలి మండల పరిదిలో 220 కేవీ సామర్థ్యం గల సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమలు నియోజకవర్గానికి రావాలంటే నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలన్నారు. అందుకు అనుగుణంగా ఈ నిర్మాణాలను పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన టీడీపీ కార్యకర్తలకు ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు సనపల డిల్లేశ్వరరావు, జిల్లా కార్యాలయ కార్యదర్శి వండాన ఉదయ్‌కుమార్, టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తమ్మినేని గీత, పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు మురళి, డీసీసీబీ ఛైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, వైద్య విద్య రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చాపర సుధాకర్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నూక రాజు, టీడీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, పీఏసీఎస్ అధ్యక్షురాలు శిమ్మ మాధవి, మార్కెట్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, టీడీపీ నాయకులు నందివాడ గోవిందరావు, కిల్లి సిద్ధార్ధ, బొడ్డేపల్లి గౌరీపతిరావు, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, హనుమంతు బాలకృష్ణ, తమ్మినేని అమర్‌న్యాద్, సనపల చెల్లంనాయుడు, ఎండ అప్పలనాయుడు, నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

# పంటలపై రైతులకు శిక్షణ



**రణస్థలం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలము, వేల్పూరాయి గ్రామం లో ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం లో భాగంగా, జిల్లా వనరుల కేంద్రం, శ్రీకాకుళం వారు రబీ 2025 – 26 సీజన్ లో పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొక్కజొన్న & వరి పంటలలో ఎరువుల యాజమాన్యం & పురుగు, తెగులు యాజమాన్యం గురించి వివరముగా రైతులకు తెలియ పరిచి, రైతుల యొక్క సాగు సమస్యలకు శాస్త్రవేత్తలు పరిష్కారం చెప్పిరి. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్ . వెంకట రావు, రణస్థలం సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వి. శ్రీనివాసరావు, వ్యవసాయ పరిశోధన కేంద్రం, రాగోలు శాస్రవేత్త డాక్టర్ పి. ఉదయ బాబు, శ్రీకాకుళం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వై సురేష్ , మండల వ్యవసాయాధికారి డి. విజయభాస్కర రావు, విఈఓలు, విఏఏలు, గ్రామ పెద్దలు & రైతులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో ఖాళీ చేయండి...

**- ఇటీవల పెరుగుతున్న దొంగతనాలపై గొట్టిపల్లి వాసుల ఆవేదన..**





**నరసన్నపేట, డిసెంబర్ 30 , మేజర్‌న్యూస్ :** నరసన్నపేట మండలం గొట్టిపల్లి పంచాయతీ పరిధిలో తపోవనం చెరువు గట్టుపై అక్రమంగా నివాసాలు ఏర్పరచుకుని సంచార జాతులు (బాగోతులు) అని పిలవబడే ఈ వర్గం వారు స్థానిక ఆలయాల్లో చోరీలకు పాల్పడుతూ అనేక దొంగతనాలు చేస్తూ పోలీసులకు పట్టు పడుతున్నారు . నరసన్నపేట పరిసర ప్రాంతాలలో రాత్రిపూట పార్కింగ్ లో ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగతనాలు చేస్తూ పలుమార్లు పోలీసులకు దొరికిపోయారు. ఈ మధ్యకాలంలో పోలాకి మండలం తెల్లవానిపేట అమ్మవారి దేవాలయంలో దొంగతనం చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. సీసీ కెమెరాలు ఆధారంగా గుర్తించి వారిని పట్టుకునేందుకు పలుమార్లు గొట్టిపల్లి గ్రామాన్ని సందర్శించినట్లు బొగట్ట. ఈ విషయం తెలుసుకున్న గొట్టిపల్లి గ్రామపంచాయతీ ప్రజలు, పెద్దలు మంగళవారం సమావేశం నిర్వహించుకుని, చెరువుగట్టుపై అక్రమంగా నివసిస్తున్న వారందరూ వారం రోజుల్లో ఖాళీ చేయాలని తీర్మానించారు. వీరి కారణంగా గ్రామానికి చెడ్డ పేరు వస్తుందని, పోలీసులు పలుమార్లు గ్రామంలో విచారణ పేరుతో సంచరించడం జరుగుతుందని, దీనివల్ల పంచాయితీ ప్రజలకు చెడ్డ పేరు వస్తుందని గ్రామస్తులు ఆవేదన చెందుతూ వెంటనే వీరిని స్వస్థలాలకు తరలించాలని గ్రామ అధికారుల సమక్షంలో తీర్మానించారు. స్థానిక వీఆర్వో, సెక్రటరీని కూడా పిలిపించి మాట్లాడడం జరిగింది దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడానికి పంచాయతీలో చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. చెరువుగట్టుపై నివాసాలు ఏర్పరచుకున్న వారితో మంగళవారం సమావేశం నిర్వహించి వారం రోజుల్లో ఖాళీ చేయాలని సూచించారు.

## టిడిపి ఉత్తమ కార్యకర్తలకు అవార్డులు



**పరవాడ, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** మండలం లో టిడిపి ఉత్తమ కార్యకర్త అవార్డు గ్రహీత లు 16 మంది కార్యకర్తలు ఎంపికయ్యారు. మంగళవారం పెందుర్తి మండలం టీడీపీ కార్యాలయంలో గౌరవ నియోజకవర్గ ఇంచార్జ్ శగండి బాబ్జి చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందించారు. తానాం గ్రామానికి చెందిన వర్రీ వసంతరావు, గోరుపూటి సింహాచలం నాయుడు ,దుంగల రమణ.భరణికం గ్రామానికి చెందిన నేతల సోమేశ్వరరావు.పరవాడ గ్రామానికి చెందిన పైల సన్యాసినాయుడు,పైల ప్రసాద్,లాలం హేమంత్ కుమార్.పి బోనంగి గ్రామానికి చెందిన జనార్ధనరావు లాలం,దుర్గాప్రసాద్ గొంతెన.చీపురుపల్లి గ్రామానికి చెందిన గండి శ్రీనివాసరావు,ఎంఎం నాయుడు.నాయుడుపాలెం గ్రామానికి చెందిన గంగునాయుడు కూండ్రపు,ముత్యాలనాయుడు గెడ్డం,అప్పారావు చుక్క.ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన ఆర్జిల్లీ అప్పలరాజు.పెద ముసిడివాడ గ్రామానికి చెందిన నారపిన్ని సంతోష్ కుమార్ లు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కన్నూరు వెంకట రమణ పలువురు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు



**దేవరాపల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఉత్తర ద్వార దర్శనం ద్వారా భగవంతుడిని దర్శించుకునేందుకు భక్తులు మంగళవారం తెల్లవారుజాము నుంచే వెంకన్న ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దేవరాపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు వెంకటేశ్వరుడు దర్శనమిచ్చారు. అలాగే మారేపల్లి పాండవుల కొండపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దర్శించి భక్తులు తరించారు. పల్లెల్లో రామ మందిరాలు, శ్రీకృష్ణ ఆలయాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది భగవాన్ నామస్మరణతో ఏకాదశి పూజలు నిర్వహించి గోవిందా గోవిందా శ్రీ వేంకటేశాయ నమో నమో అంటూ దేవదేవుడిని స్తుతిస్తూ భజనలు చేశారు. సీతంపేట శ్రీకృష్ణ ఆలయంలో, తిమిరాం శివాలయంలో, దేవరాపల్లిలో దేవి, శ్రీకృష్ణ ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. ఈ మాసంలో విష్ణు ఆలయాలను సందర్శించి విష్ణుభగవానుడైన రూపాలను పూజించిన, దర్శించిన సకల శుభాలు కలుగుతాయన్న భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ వైకుంఠ ఏకాదశి పర్వదినంతో పల్లెల్లో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

## నేడు తెనుగుపూడి, గరిసింగి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన



**దేవరాపల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి (నేడు) బుధవారం తెనుగుపూడి, గరిసింగి గ్రామాల్లో పర్యటిస్తారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ మంగళవారం తెలిపారు. మండలంలోని తెనుగుపూడి గ్రామంలో ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం గరిసింగి గ్రామంలో రక్షిత మంచినీటి పథకం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## ఖచ్చితమైన రీ సర్వేకు రైతులు సహకరించాలి

### : తాసిల్దార్ అంబేద్కర్



**అనకాపల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** ఖచ్చితమైన రీ సర్వే కు రైతులు సహకరించాలని తాసిల్దార్ అంబేద్కర్ కోరారు మండలంలో నాలుగవ విడత రీ సర్వేకు ఎంపిక అయిన గుడ్డిప గ్రామంలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రైతులకు మేలు చేసేందుకు ఈ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలిపారు దీనివలన రైతుల సాగులో ఉన్న భూమికి సంబంధించి వివాదాలు తగ్గు ముఖం పడతాయన్నారు. హక్కులో ఉన్న భూములను సర్వే సిబ్బందికి స్వయంగా చూపించాలని సూచించారు ఈ కొలతలను ఆన్లైన్లో నమోదు చేస్తారని తెలిపారు ఎటువంటి వివాదాలు అభ్యంతరాలు లేని సర్వేకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన వారికి

### - స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం



**అచ్చుతాపురం, డీసంబర్ 30, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా అచ్యుతాపురం మండలం వెదురు వాడ వి ఆర్ ఓ గా పని చేస్తున్న అమీరపు శశిధర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మడుతూరు వి ఆర్ ఓ ఆర్. సి. ఎచ్. నాయుడు, అనకాపల్లి డివిజన్ ట్రెజరర్ గా భోగాపురం వి ఆర్ ఓ మల్లిఖార్జున్ , డివిజన్ స్పోర్ట్స్ అండ్ కల్చరర్ సెక్రటరీ గా చీమలాపల్లి vro శేషు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అచ్యుతాపురం మండలం తహసిల్దార్ కె.వరహాలు గారు. ఉప తహసిల్దార్ శ్యామ్ మండల సర్వేయర్ మోహన్ గారు శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప తహసిల్దార్ శ్యామ్ స్థానిక మండలం నుండి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘంనకు స్థానిక మండలం నుండి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికవటం చాలా ఆనందం గా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మండలం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు పలివెల వెంకట రావు, వి ఆర్ ఓ లు పొన్నాడ శ్రీను, సత్య, చిన్న అప్పారావు, మండల వి ఆర్ ఓ లు మరియు సర్వేయర్లు పాల్గొన్నారు.

## అప్పలరాజు అరెస్టుపై మూడవరోజునిరసనలు



**నక్కపల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** సీపీఎం జిల్లా నాయకుడు ఎం.అప్పలరాజును అక్రమంగా అరెస్టు చేసినందుకు నక్కపల్లి మండలం రాజయ్య పేటలో గ్రీన్ కాలని లోమత్స్యకారులు చేపట్టిన నిరసనలు చేపట్టారు.ఆయనపై పెట్టిన పీడీ యాక్ట్ను అక్రమ అరెస్టును తప్పుడు కేసులను పిడి యాక్ట్ రద్దు చేయాలని ఉపసంహరించుకుని వెంటనే విడుదల చేయాలని పంచాయతీ 10వ వార్డు మెంబర్ మహేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు వై స్వామి, ఎం.నరేష్, వసంతమ్మ, లక్ష్మీ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల ఆంక్షలు

### - నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం 2026 వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలుపుతూనే, వేడుకల పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని అనకాపల్లి జిల్లా పోలీసు యంత్రాంగం హెచ్చరించింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ కీలక ఆదేశాలను మంగళవారం చేశారు. హెూటళ్లు, బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే వినోద కార్యక్రమాల్లో అశ్లీలత లేదా నగ్న ప్రదర్శనలు ఉండకూడదు. కార్యక్రమాలు నిర్దేశించిన సమయానికి ముగించాలి. పార్టీల్లో డ్రగ్స్, నార్కోటిక్స్ లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగంపై కఠిన నిఘా ఉంటుంది. నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని గుర్తించేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పూర్తిగా నిషేధం. యువత బైక్ రేసింగ్‌లు, కారు రేసింగ్‌లకు పాల్పడకూడదు. అతివేగం, అజాగ్రత్తగా వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేయబడతాయి. మహిళలు, బాలికలపై వేధింపులను అరికట్టడానికి సున్నితమైన ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను (స్పెషల్ టీమ్స్) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు బాణసంచా కాల్చడం నిషేధించబడింది. అలాగే డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగంపై పరిమితులు విధించారు. ముందస్తు అనుమతి లేని ర్యాలీలు లేదా ఊరేగింపులు నిర్వహించకూడదు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కోసం కీలక ప్రాంతాల్లో అగ్నిమాపక యంత్రాలు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు. అసాంఘిక శక్తులపై నిరంతరం నిఘా ఉంటుందని, ప్రజలందరూ పోలీసులకు సహకరించి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

## ప్రేక్షకులు ఆకట్టుకున్న మాయాజాలం



**అనకాపల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** స్థానిక జార్జి క్లబ్(రి) అనకాపల్లి మహతి క్రియేషన్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటక పోటీలు క్లబ్ ఆవరణలో కొణతాల వెంకటనారాయణమ్మ కళా ప్రాంగణంలో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర జ్యోతి ప్రజ్వాలు చేసి నాటక పోటీలను ప్రారంభించారు. మొదట ప్రదర్శన శ్రీకాకుళం శర్వాణి గ్రామీణ గిరిజన సంస్కృతిక సేవా సంఘం మాయాజాలం అను నాటకము మూల కథ సలీం, రచన, దర్శకత్వం కేకేఎల్ స్వామి, రెండవ ప్రదర్శన నీళ్లు-నీళ్లు, మూల కథ చందు తులసి, నాటికి కారణం రవి నాగేశ్వరరావు, దర్శకత్వం బీశెట్టి శేఖర్ నాటకం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జీవిత సాఫల్య పురస్కారాలు నాటక రంగానికి విశిష్ట సేవలందించిన సందర్భంగా గంగోత్రి సాయి, వల్లూరి శివప్రసాద్ క్లబ్బు సభ్యులు సత్కరించారు సభాధ్యక్షుడు విల్లూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాజగదీశ్వరరావు, క్లబ్ అధ్యక్షులు బిఎస్ఎన్ కె జోగు నాయుడు, కార్యదర్శి బుద్ధ కాశి విశ్వేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు గొట్టిపాటి శేష్ కుమార్, ఆడారి రమణ, వడ్డాది నీలకంఠ హరినాథ్, నాటకోత్సవాల కన్వీనర్ కే యం నాయుడు, విల్లూరి సత్యనారాయణ, క్లబ్ కార్యవర్గ సభ్యులు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఏన్జీవో జిల్లా జాయింట్ సెక్రయిటరీగా కూన వెంకట సత్యనారాయణ

**– జిల్లాలో సచివాలయం ఉద్యోగుల కోసం నిరంతరం శ్రమిస్తా..కూన**




**ఆమదాలవలస, డిశంబర్ 30, మేజర్న్యూస్:** ఏపీ ఏన్జీవో జిల్లా జాయింట్ సెక్రయిటరీగా ఆమదాలవలస పట్టణం లక్ష్ముడుపేట గ్రామానికి చెందిన కూన వెంకట సత్యన్నారాయణ నియమాకం అయ్యారు. ఈ అవకాశం కల్పించిన పెద్దలు చౌదరి పురుషోత్తమనాయుడుకు ఏన్జీవో జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం, జిల్లా కార్యదర్శి చల్లా శ్రీను, సహాధ్యక్షులు వేణు, ఇతర జిల్లా పెద్దలందరికీ, ముఖ్యంగా రాష్ట్ర కార్యవర్గానికి వెంకట సత్యన్నారాయణ దన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో, రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ నిర్వీర్యం అవుతున్న ఈ తరుణంలో ఉద్యోగులంతా ఐక్యంగా ఉంటూ హక్కులకై పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు జిల్లాలోని ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనం అంటూ ఏపీ ఏన్జీవో జిల్లా నాయకత్వం ద్వారా జిల్లాలో 732 సచివాలయాల్లో పనిచేస్తున్న సుమారు 6600 మంది ఉద్యోగుల హక్కుల కోసం పాటు పడతానని తెలిపారు. ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి రాబోయే రోజుల్లో హక్కుల సాధనకై, పోరాడాలని తెలిపారు. దీంతో వెంకట సత్యనారాయణకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన సంవత్సర వేడుకలకు నిమ్మాడ కార్యాలయం సర్వంసిద్ధం

**– నూతన ఆంగ్ల సంవత్సర ఆరంభ వేళ బొకేలు వద్దు : శాలువలు వద్దు – నిండు హృదయంతో ఇచ్చే ఆశీస్సులే మా బలం**



**శ్రీకాకుళం/నిమ్మాడ, డిసెంబర్ 30, మేజర్న్యూస్:** 2026 కొత్త సంవత్సరం ఆరంభ వేళ టెక్కలి నియోజకవర్గం నిమ్మాడలోని క్యాంప్ కార్యాలయం నూతన సంవత్సర వేడుకలకు సర్వంసిద్ధం అయింది. వేదిక ప్రాంగణం సందడితో కళకళలాడనుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరానున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు, క్రమబద్ధమైన ఏర్పాట్లు చేపట్టడంతోపాటు భద్రతాపరంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అభిమానులు తనను కలవడానికి వచ్చే వారు పూల బొకేలు, దండలు, శాలువాలు, కానుకలు తీసుకురావొద్దని ఆయన కోరారు. ఆ ఖర్చుతో పేదలకు సాయం చేయాలని, ముఖ్యంగా పేద విద్యార్థులకు నోటుబుక్స్, చదువు సామగ్రి అందించాలని పిలుపునిచ్చారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## స్వయంభూ వరాహ నరసింహ దేవాలయం లో ముక్కోటి ఏకాదశి



**కొత్తూరు, డిశంబర్ 30, మేజర్న్యూస్:** కొత్తూరు దరి మహాసింగి గ్రామంలో వెలసిన స్వయంభూ వరహ నరసింహ దేవాలయం లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి సందర్బంగా భక్తులకు తూర్పు ద్వార దర్శనం కల్పించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా కమిటీ ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వేకువ జామున నాలుగు గంటల కే భక్తులు పెద్ద సంఖ్య లో హాజరయ్యారు. ఆలయ ప్రధాన స్వామివారికి అర్చకులు బాలకృష్ణ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. భక్తులకు ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.దేవాలయం లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఉత్తర ద్వార దర్శనానికి సీతంపేట, కొత్తూరు, తదితర మండలాలు నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఎచ్చెర్లలో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

**– 311 మందికి నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే ఈశ్వరరావు**




**ఎచ్చెర్ల, డిసెంబరు 30, మేజర్న్యూస్:** యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, గతంలో నిరుద్యోగులు కంపెనీల చుట్టూ తిరిగితే ఇప్పుడు కంపెనీలే మీ వద్దకు వచ్చి ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి నెలకొందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎచ్చెర్ల శాసనసభ్యులు నడికుదిటి ఈశ్వరరావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఎచ్చెర్లలోని శ్రీ సాయి శిరీష డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళాకు 14 ప్రముఖ ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించగా, మొత్తం 621 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన 311 మందిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసి, వారికి నియామక పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ బి. శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ..వచ్చిన అవకాశం చిన్నదని, జీతం తక్కువని లేదా దూర ప్రాంతమని వెనకడుగు వేయక తొలి అడుగు వేస్తేనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని యువతకు దిశానిర్దేశం చేశారు. ఎంప్లాయిమెంట్ పోర్టల్లో ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కె. సుధ సూచించారు. యువతలో నైపుణ్యాల ప్రాముఖ్యత గురించి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.వి. రమణమూర్తి వివరించగా, ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధిని వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్ కోరారు. ఏ రంగంలో అవకాశం వచ్చినా దూరాన్ని లెక్క చేయకుండా చేరాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి సుబ్బిరెడ్డి, ఎన్.వై.కే డిప్యూటీ డైరెక్టర్ ఉజ్వల్, సెట్ శ్రీ సీఈఓ అప్పలనాయుడు, జిల్లా టూరిజం అధికారి నారాయణరావు, న్యూక్లియర్ పర్మనెంట్ చీఫ్ ఇంజనీర్ రవికుమార్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వర్ రావు, వివిధ ప్రజా ప్రతినిధులు, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## జనవరి 1 నుంచి పింఛను దారుల జీవన ప్రమాణ దృవికరణ పత్రాలు అందజేయాలి

**– ఖజానా ఉప సంచాలకులు సి. హెచ్. రవి కుమార్**



**శ్రీకాకుళం, డిశంబరు 30, మేజర్న్యూస్:** జనవరి 1 నుండి ఫింఛను దారుల జీవన ప్రమాణ ధృవీకరణ పత్రాలు అందజేయాలని ఖజానా శాఖ ఉప సంచాలకులు సిహెచ్. రవి కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవీ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు (సర్వీసు పింఛను దారులు), కుటుంభ పింఛను దారులు వార్షిక జీవన ప్రమాణ దృవీకరణ పత్రాలు జనవరి 1 నుండి ఫిబ్రవరి 28 లోగా సమర్పించాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, కుటుంభ పింఛను దారులు తమ వార్షిక జీవన ప్రమాణ దృవీకరణ పత్రాలను జీవన ప్రమాణ్ పోర్టల్ లో గానీ, ఫింఛనర్ల వ్యక్తిగత సి.ఎఫ్.ఎం.ఎస్ లాగిన్ లో గాని లేదా ఖజానా కార్యాలయంలో సమర్పించవచ్చు అని సూచించారు. ఆధార్, మొబైల్, పి పి ఓ బ్యాంకు ఖాతా సరిచూసుకోవాలని తెలియజేశారు. ఫిబ్రవరి 28 లోగా సమర్పించకపోతే ఏప్రిల్ ఒకటో తేదీ వచ్చే మార్చి నెల పింఛను నిలిపివేయబడతాదని తెలిపారు. జిల్లా ఖజానా, లెక్కల కార్యాలయం, శ్రీకాకుళం, ఫింఛను విభాగం వద్ద, జిల్లాలో గల అన్ని ఉప ఖజానా కార్యాలయాలలో వార్షిక జీవన ప్రమాణ దృవీకరణ పత్రాల కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా ప్రయోజనాలే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు**



**పలాస, డిసెంబర్ 30, మేజర్న్యూస్:** ప్రజా ప్రయోజనాలే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు స్పష్టం చేశారు.కాశీబుగ్గ ఫ్లైఓవర్ వంతెన నిర్మాణ పనులను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ అధికారులు,ప్రజా ప్రతినిధులతో పాటు ఆయన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి వద్ద సమావేశమై వంతెన నిర్మాణం ప్రజలకు మరింత అనుకూలంగా ఉండేలా కావలసిన మార్పులపై క్షుణ్ణంగా చర్చించారు.భవిష్యత్తులో వర్షాకాలంలో ఎదురయ్యే నీటి నిల్వ సమస్యను దృష్టిలో ఉంచుకొని రోడ్డుపైకి నీరు రాకుండా నిరోధించేలా సమర్థవంతమైన మురుగు కాలువ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు.అనంతరం వారు మూడు రోడ్ల కూడలి నుండి ఫ్లై ఓవర్ వంతెన ప్రారంభ స్థలం వరకు కాలినడకన వెళ్తూ వంతెన నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు.కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విఠల్ రావు,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు,జిల్లా పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ గాలి కృష్ణారావు,పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కార్యదర్శి సప్ప నవీన్,మలిపెద్ది నరేంద్ర కుమార్ తో పాటు తెదేపా ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2025లో కూటమి ప్రభుత్వ విజయాలు పప్పల చలపతిరావు




**అచ్చుతాపురం డీసంబర్ 30 మేజర్ న్యూస్:** యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ పప్పల చలపతిరావు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ , యువ నాయకులు శ్రీ నారా లోకేష్ సారథ్యంలో సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ తల్లికి వందనం : రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్ధులకు సాయం స్త్రీ శక్తి : ఆగస్ట్ 15 నుంచి పథకం ప్రారంభం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం. వ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం అన్నదాత సుఖీభవ : 46 లక్షల మంది రైతులకు. రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమ దీపం-2 : ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ ఎన్టీఆర్ భరోసా : ఇప్పటివరకు రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం... ఏడాదిలో రూ.33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ.2,750 కోట్లు మత్స్యకార భరోసా : ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు నేతన్నలకు ఉచిత విద్యుత్ : మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆటో డ్రైవర్ల సేవలో : ఏడాదికి రూ.15,000... రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ది అన్నా క్యాంటిన్ : 204 అన్నా క్యాంటిన్లు. ఇప్పటి వ రకు 4 కోట్ల భోజనాలు గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ - స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు వ్యయం. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు ఇమామ్‌లకు నెలకు రూ.10,000 మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు పురోహితులకు నెలకు రూ.15,000కు వేతనాల పెంపు -నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాల పెంపు జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం - మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ మెగా డీఎస్సీ... ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి, రూ.4,500 నుంచి రూ.12,500కు స్టైఫండ్ పెంపు అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు - బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు దాదాపు 84 లక్షల టన్నుల చెత్త తొలగింపు. ప్రతీ నెల 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'. డోర్ టు డోర్ కలెక్షన్ రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం కొత్తగా 23 పాలసీలు, పరిశ్రమలకు రాయితీలకు దేశంలో తొలి సారి ఎస్క్రో ఖాతాలు సీఐఐ సమ్మిట్ 610 ఒప్పందాలు. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.55 పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలు 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విశాఖ ఐటీ హబ్, గూగుల్ - రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన. క్వాంటం వ్యాలీకి తొలి అడుగు, అమరావతి పనులు వేగవంతం తిరుమల సహా దేవాలయాల సేవల్లో పెనుమార్పులు, 15 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు విశాఖలో యోగాంధ్ర నిర్వహణ.., కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ సక్సెస్ పీపీపీ విధానంలో పేద విద్యార్థులకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు. గాడిలో పంచాయతీరాజ్ వ్యవస్థ. పల్లెపండుగ ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణం రాష్ట్రమంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభల నిర్వహణ, దాదాపు 3 వేల పనులకు శ్రీకారం అడవితల్లి బాటతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం, శివారు గ్రామాలకు 4జీ నెట్వర్క్ పంచాయతీ రాజ్ వ్యవస్థలో పదోన్నతులు, 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల, 95 సీఎస్ఎస్ పథకాల పునరుద్ధరణ రాష్ట్రానికి కుంకీ ఏనుగులు. ప్రతీ ఇంటికి అమరజీవి జలధార పేరుతో మంచినీటి కుళాయి కనెక్షన్లు. రూ.3,050 కోట్లతో ప్రాజెక్టుకు రూపకల్పన, 1.21 కోట్ల మంది దాహార్తిని తీర్చాలని లక్ష్యం. 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ - చెరువులు, ప్రాజెక్టులు నింపి రాయలసీమకు సాగునీరు . సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు పోలవరం పనుల్లో పురోగతి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులు- వేగంగా వెలిగొండ పనులు రికార్డ్ స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో జమ. ఈ ఖరీఫ్ సీజన్లో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ, 5.48 లక్షల మంది రైతులకు రూ.8,120 కోట్లు జమ మార్కెట్ ఇంటర్వెన్షన్ - పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతం.... పెరిగిన మూలధన వ్యయం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు, రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు, నాలా చట్టం రద్దు ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం, దరఖాస్తుల స్వీకరణ పూర్తి గేట్స్ ఫౌండేషన్, టాటా సంజీవనితో... డిజి హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీ విద్యా వ్యవస్థలో పెనుమార్పులు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, పారదర్శకంగా బదిలీలు. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 75 లక్షల విద్యార్థులకు హెల్త్ చెకప్, విద్యార్థుల్లో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచేలా 'ముస్తాబు' కార్యక్రమం గాడిన పడిన విద్యుత్ రంగం - ట్రూ డౌన్ కు అంకురార్పణ. విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా కార్యాచరణ... ప్రస్తుతం ఉన్న యూనిట్ ధర రూ.5.19 నుంచి రూ.4.80కు తగ్గేలా చర్యలు క్లీన్ ఎనర్జీ ప్లాంట్ల స్థాపనకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ - బీసీలకు రూ.20 వేల అదనపు సాయం తగ్గిన క్రైమ్ రేట్, గంజాయి-డ్రగ్స్ అరికట్టాం, ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, వాట్సప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్, విపత్తుల నిర్వహణ, పీ4 విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధి పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి దక్కిన చోటు- విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు కేంద్రంతో సమన్వయం, దాదాపు 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ, మోదీ గారి సహకారం రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమలు - స్టీల్ ప్లాంట్ కు రూ. 11440 కోట్లతో కేంద్ర ఊతం లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు. కొత్తగా మరో రెండు జిల్లాల ఏర్పాటుకు ప్రజామోదం, 26 నుంచి 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య. పైన తెలిపినవి కాకుండా మరెన్నో కార్యక్రమాలను రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ,జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవి, యూనిట్ ఇంచార్జ్ కొత్తలంక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈ బోనంగి వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనం



**పరవాడ, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈ బోనంగి గ్రామం ఫార్మసిటీ కాలనీ సంజీవని కొండపై వెలసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం ఆశేష భక్తజనం వచ్చి స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ బుగిడి రామ గోవిందరావు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .స్వామివారిని దర్శించుకున్న వారిలో పంచకర్ల ప్రసాదరావు రాంకీ జీఎం నాగరాజు , రాంకీ సీఈఓ లాల్ కృష్ణ రామ్కీ డీజీఎం శ్రీధర్ , ఈ బోనంగి సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ మరియు సుమారు 6000 మంది భక్తులు దర్శనం చేసుకున్నారు. కమిటీ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బందోబస్తు ఏర్పాటు చేసి ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించిన పరవాడ సీఐ మల్లికార్జున రావు కి సిబ్బందికి ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు తెలియజేశారు.

# కన్నుల పండువగా వైకుంఠ ఏకాదశి



అనకాయల్లి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్: పట్టణంలో దేవుడు గుమ్మంలో వెలిసిన స్వయంభు అలివేలు మంగమ్మ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ మండపంలో ప్రత్యేకంగా సప్త ద్వారాల ద్వారా భక్తులు సోమవార్ని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పులంఖడం గిరిబాబు, పులంఖడం విజయబాబు ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజామున సుప్రభాత సేవ అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఉత్తరద్వారాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. పట్టణ సిఐలు ప్రవీణ్ కుమార్, వెంకటనారాయణ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవో మురళీకృష్ణ, మజీ చైర్మన్ సకల గోవిందరావు, ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరుతున్న వైకాపా నాయకులు




**పాతపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గ రాజకీయాల్లో ఈ మధ్య చోటుచేసుకున్న పరిణామాలు సాధారణ పార్టీ చేరికలకే పరిమితం కావడం లేదు. అవి ప్రజాభిప్రాయంలో మార్పును, రాజకీయ దిశలో తిరుగుబాటును స్పష్టంగా సూచిస్తున్నాయి. శాసనసభ్యులు మామిడి గోవిందరావు నాయకత్వంపై పెరుగుతున్న విశ్వాసమే దీనికి మూలకారణంగా కనిపిస్తోంది. నిరంతర ప్రజాసేవ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వ శైలి-ఇవన్నీ కలిసి పాతపట్నంలో టీడీపీకి కొత్త ఊపును తీసుకొచ్చాయి. దానికి నిదర్శనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కుటుంబాలు ఒకేసారి తెలుగుదేశం పార్టీ గూటికి చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ చేరికల్లో ప్రధానంగా నిలిచింది పాతపట్నం మేజర్ పంచాయతీ నుంచి జడ్పిటిసి సభ్యురాలు లింగాల ఉషారాణి ఆధ్వర్యంలో జరిగిన 500 కుటుంబాల చేరిక. గ్రామీణ స్థాయిలో ప్రజలు ఏ పార్టీని ఆశ్రయించాలన్న విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారనే భావనను ఇది కలిగిస్తోంది. ఇదే బాటలో మాజీ జడ్పిటిసి జన్ని అప్పన్న 100 కుటుంబాలతో, అలాగే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మాజీ డైరెక్టర్ కనకల కర్రన్న మరో 100 కుటుంబాలతో టీడీపీలో చేరడం వైకాపాలో నెలకొన్న అసంతృప్తికి అద్దం పడుతోంది. వార్డు స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు. విస్తరించిన ఈ చేరికలు టీడీపీకి కేవలం సంఖ్యాబలమే కాకుండా సంస్థాగత బలం కూడా అందిస్తున్నాయి. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పార్టీ మారడం. రానున్న ఎన్నికల్లో కీలకంగా మారనుందన్న అభిప్రాయం బలపడుతోంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నూతనంగా పార్టీలో చేరిన వారందరికి టీడీపీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయాలు అధికార సాధనానికి కాదు- ప్రజాసేవకు సాధనంగా ఉండాలి అని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన ముందున్న ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. మండల అధ్యక్షులు పైల బాబ్జీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, ఈ చేరికలతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరిసింది. మొత్తంగా చూస్తే, పాతపట్నం రాజకీయ పటంలో టీడీపీకి ఇది ఒక కీలక మలుపు. ప్రజాభిమానమే రాజకీయ బలంగా మారుతున్న ఈ దశలో, నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ గాలిని ఈ చేరికలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

# దారపాలెం దోపిడీ కేసును ఛేదించిన క్రైం పోలీసులు

## ● నలుగురు నిందితులను అరెస్ట్ ● రికవరీ సొత్తు స్వాధీనం




(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధి దారపాలెం లో మహిళను లక్ష్యంగా చేసుకుని జరిగిన దోపిడీ ఘటనకు విశాఖ క్రైం పోలీసులు పోలీసులు ఛేదించారు.మంగళవారం జరిగిన పోలీసు కాన్ఫరెన్స్ లో మీడియా సమావేశంలో క్రైం డిసిపి కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు.

ఈనెల డిసెంబర్ 14 రాత్రి ఒంటరిగా ఉన్న మహిళ పై పథకం ప్రకారం దాడి చేసి బంగారు ఆభరణాలు దోచుకున్న నిందితులను, ఆధునిక సాంకేతికత సహాయంతో పోలీసులు గుర్తించారు.సీసీటీవీ ఫుటేజ్‌లు,సెల్ టవర్ లొకేషన్‌లు, కాల్ డేటాను సమగ్రంగా విశ్లేషించిన పోలీసులు నిందితుల కదలికలను సుమారు 300 కిలోమీటర్ల మేర ట్రాక్ చేశారు. చివరకు గోదావరి జిల్లా కు చెందిన రాజోలు ప్రాంతంలో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.వారి వద్ద నుంచి దోపిడీకి గురైన 10 తులాల బంగారు ఆభరణాలు, 8 తులాల వెండి ఆభరణాలుతో పాటు



నేరానికి ఉపయోగించిన సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరచేందుకు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసును వేగంగా, సమర్థవంతంగా ఛేదించిన పోలీసు అధికారులు, సిబ్బందిని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, అభినందించారు. మహిళల భద్రతకు నగర పోలీస్ శాఖ అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు.

# సమతుల్యత తో కూడిన అభివృద్ధి దేశానికి అవసరం

## గిరిజన యువత ముఖాముఖిలో విశాఖ ఎం పి శ్రీభరత్

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** దేశం, ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని ముఖ్యంగా పర్యాటకం, మైనింగ్ అవసరాలు, రహదారుల నిర్మాణంలో అటవి ప్రాంతాలను తొలగించే సందర్భంలో అడవుల పునరుద్ధరణకు ప్రాధాన్యతను ఇవ్వాల్సి ఉంటుందని విశాఖ పార్లమెంట్ సభ్యులు మరియు గీతం



అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గీతం విశ్వవిద్యాలయం ఆవరణలో జరుగుతున్న 17వ గిరిజన యువ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి హజరైన యువతీయువకులతో మంగళవారం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన యువత సందేహాలను నివృత్తి చేశారు. అభివృద్ధి పేరుతో చేపట్టే కార్యక్రమాలను ప్రజల సహకారంతో అమలు చేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతి రాజధానిని రైతుల సహకారంతో నిర్మిస్తోందని ఆయన తెలిపారు. అభివృద్ధి కోసం ఛత్తీస్‌ఘడ్ ప్రాంతంలో అడవుల నరికివేతను ఎలా చూడాలి అనే యువత ప్రశ్నకు ఆయన సమాధానంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో, దేశంలో ప్రభుత్వాలు సమతుల్యత పాటించక పోతే జరిగే నష్టాలను ఆయన వివరించారు. యువత రాజకీయాలలోకి ప్రవేశించాలంటే ముందుగా రాజకీయ వ్యవస్థలోని వివిధ




దశలను అర్థం చేసుకోవడంతో పాటు మంచి వ్యక్తులుగా, నాయకులుగా ఎదిగిన వారి మార్గదర్శకంలో కొంత కాలం పనిచేయాలని తద్వారా ఎదగాలని సూచించారు. వెనకబడిన తమ ప్రాంతాలలో యువత ఆంగ్ల బాషలో వెనకబడి ఉంటోందని దానిని అధిగమించడం ఎలా అన్న గిరిజన యువత ప్రశ్నకు సమాధానంగా ఆయన బాల్యంలో 10 సంవత్సరాల వరకు మాతృభాషను పూర్తిగా నేర్చుకోవాలని తర్వాత ఇతర భాషల గురించి ఆలోచించాలని అలాగే సరైన అధ్యాపకుల మార్గదర్శకం తీసుకోవాలన్నారు. జిఎస్‌టి ని ప్రభుత్వం ఎందుకు అమలు చేస్తోంది అనే ప్రశ్నకు సమాధానంగా వ్యాపారస్తులలో జవాబుదారి పెంచడానికి, ప్రాంతీయ పన్ను వసూళ్ళను పెంచడానికి, నల్లధనం ప్రభావాన్ని తగ్గించడానికి జిఎస్‌టి ఉపయోగపడగలదన్నారు. ఐపిఎస్, ఐఎఎస్ వంటి సర్వీసులలోకి ప్రవేశించాలంటే ఉన్నత లక్ష్యంతో చదువులు పూర్తిచేసి యుపిఎస్‌సి పరీక్షల ద్వారా ఎంపిక కావాలని సూచించారు. గిరిజన యువతలో ప్రతిభను ప్రోత్సహించి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఉచిత విద్యను అందిస్తున్నామని దీనికి గీతం ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న పలు కోర్సులలో సహితం గిరిజన విద్యార్థులు క్యూట్ పరీక్ష ద్వారా ప్రవేశాలు పొందవచ్చునని సూచించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పీఎంపాలెంలో స్పెషల్ డ్రైవ్

## 15వాహనాలు సీజ్ చేసిన ట్రాఫిక్ పోలీసులు

**మధురవాడ, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు పీఎంపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ లో 15 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. పీఎంపాలెం ట్రాఫిక్ సీఐ సాయి, ఎస్.ఐ అంపోలు మన్మధరావు ఆధ్వర్యంలో ఈ డ్రైవ్ నిర్వహించారు.?ముఖ్యంగా ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకపోవడం, అతివేగం, జిగ్-జాగ్ డ్రైవింగ్‌కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకున్నారు. సీజ్ చేసిన వాహనాల యజమానులకు, నిబంధనలు ఉల్లంఘించిన యువకులకు విశాఖ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ అంపోలు మన్మధరావు మాట్లాడుతూ యువత మితిమీరిన వేగంతో ప్రాణాల మీదకు




తెచ్చుకోవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని కోరారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో డిసెంబర్ 31రాత్రి పీఎంపాలెం పరిధిలో స్పెషల్ డ్రైవ్లు నిర్వహిస్తామన్నారు. ?బైక్ రేసింగ్‌లకు పాల్పడినా, అర్ధరాత్రి రోడ్లపై హల్చల్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# అడ్డురోడ్డు కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటుపై పాయకరావుపేటలో సంబరాలు

## - హోం మంత్రి అనిత నివాసం వద్ద ఎన్డీఏ నేతల హర్షాతిరేకాలు



**నక్కపల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట నియోజకవర్గంలోని అడ్డురోడ్డు కేంద్రంగా కొత్త రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. నక్కపల్లి హోం మంత్రి అనిత నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం మంత్రి అనిత చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా "అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం మంత్రి అనితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ, అడ్డురోడ్డు కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కావడం ఎంతో సంతోషకరమన్నారు. ఇప్పటికే అధికారులు స్థలాన్ని పరిశీలించారని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం హోం మంత్రి అనిత నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 2014 నుంచి 2019 వరకు ఆమె సారథ్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, 2019 నుంచి 2024 వరకు తెలుగుదేశం పార్టీ కోసం పోరాటాలు చేశారని చెప్పారు. స్టీల్ ప్లాంట్, బొమ్మల పరిశ్రమతో పాటు పలు పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకురావడంలో మంత్రి అనిత కీలక పాత్ర పోషిస్తున్నారని, దీని ద్వారా లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు కలగనున్నాయని తెలిపారు. వ్యాపార రంగం కూడా వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నేత ధర్మశ్రీ వ్యాఖ్యలపై స్పందిస్తూ, అడ్డురోడ్డు వ్యాపార రంగానికి కీలక కూడలి అని, ఎలమంచిలిలో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తాం అనుకున్నప్పుడు గత ఐదు సంవత్సరాలు మీ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. నేరం, ఘోరం, భారం అంటున్నారు, అసలు ప్రభుత్వానికి మీరే భారమన్నారు. మూడు సంవత్సరాల తర్వాత రెవెన్యూ డివిజన్ ఎలమంచిలి తెచ్చుకుంటాం అంటే,మీ ప్రభుత్వం వచ్చేది లేదు చచ్చేది లేదన్నారు. మరో 30 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మాటలు మాట్లాడే ముందు ఆలోచించాలని, పాయకరావుపేట నియోజకవర్గం కోసం కానీ, అనితమ్మ కోసం కానీ తప్పుడు మాటలు మాట్లాడితే నాలిక కోస్తామని హెచ్చరించారు. ఎలమంచిలి, పాయకరావుపేట పక్కపక్క నియోజకవర్గాలని, మేమంతా అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉంటామని కొప్పిశెట్టి వెంకటేష్ చెప్పారు. ఎస్. రాయవరం మండలం టీడీపీ అధ్యక్షులు అమలంకంటి అబద్ధం మాట్లాడుతూ, అడ్డురోడ్డు కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇవ్వని హామీలను కూడా మంత్రి అనిత నెరవేరుస్తున్నారని ప్రశంసించారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడంలో ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. "అ అంటే అనితమ్మ, అ అంటే అభివృద్ధి" అని వ్యాఖ్యానించారు. ఎస్. రాయవరం మండల ప్రజల తరపున హోం మంత్రి అనితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కోరుప్రోలు పిఏసియస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ మాట్లాడుతూ అడ్డరోడ్ గ్రామానికి రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన హోంమంత్రి అనిత గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అడ్డురోడ్ లో జన్మించినందుకు మేమంతా గర్వపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ నాలుగు మండలాల నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.